సంపుటి 6, సంచిక 11
డిసెంబరు 01 - 15, 2025
ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్

International Year of Cooperatives
2025
Cooperatives Build a Better World






## అంతర్జాతీయ సహకార సంఘాల సంవత్సరం

### వికసిత్ భారత్ బాటలో సహకార సంఘాలు

సహకార ఆధారిత ఆర్థిక నమూనా 'సహకార్ సే సమృద్ధి' మంత్రంతో భారత వృద్ధికి చోదకశక్తిగా మారింది. 2047 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మారే క్రమంలో ప్రస్తుతం భారత్ అడుగులేస్తోంది.

ఇ-కాపీ కోసం

### బిహార్ అసెంబ్లీ ఎన్నికలు - 2025

# ఫలితాలపై సమగ్ర సమీక్ష

**బిహార్ రాష్ట్రాన్ని ప్రజాస్వామ్య మాతృకగా పిలవవచ్చు. ప్రతీ ఒక్క కుటుంబాని సమానత్వం, గౌరవం, అవకాశాలకు భరోసా ఇచ్చే సామాజిక న్యాయానికి ప్రజలు ఓటు వేశారనేందుకు 2025 బిహార్ ఎన్నికలు సాక్షిగా నిలుస్తాయి. భారత పౌరులు కేవలం అభివృద్ధిని...ప్రత్యేకించి వికసిత్ భారత్‌కు దోహదపడే వేగవంతమైన అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నారన్న సందేశాన్ని ఈ ప్రజాస్వామ్య వేడుక ప్రపంచానికి అందించింది.**

**కొత్త రికార్డులు**

2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికలను భారత ఎన్నికల సంఘం విజయవంతంగా నిర్వహించింది. రికార్డు స్థాయిలో 67.13% ఓటింగ్ నమోదయింది. 1951 తర్వాత బిహార్‌లో నమోదైన అత్యధిక శాతం ఓటింగ్ ఇదే.

ఓటింగ్‌లో అత్యధిక సంఖ్యలో మహిళా ఓటర్లు పాల్గొన్నారు. పోలింగ్ శాతం 71.78% ఉంది. 1951 తర్వాత నమోదైన అత్యధిక ఓటింగ్ శాతం ఇదే.




*మూలం: భారత ఎన్నికల సంఘం

"

బిహార్ మిమ్మల్ని ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉన్నదని కూడా నేడు దేశ, విదేశీ ఇన్వెస్టర్లకు నేను విశ్వాసంతో చెప్పగలుగుతున్నాను. అలాగే దేశ విదేశాల్లో నివశిస్తున్న బిహార్‌కు చెందిన ఇన్వెస్టర్లకు కూడా రాష్ట్రంలో ఇన్వెస్ట్ చేసేందుకు ఇది అత్యంత అనుకూలమైన సమయం అని నేను భరోసా ఇస్తున్నాను. అలాగే మీరు పెట్టుకున్న నమ్మకమే నా ప్రతిజ్ఞ అని రాష్ట్రానికి చెందిన ప్రతీ ఒక్క తల్లికి, ప్రతీ ఒక్క రైతుకు, ప్రతీ ఒక్క పేదకుటుంబానికి చెప్పాలనుకుంటున్నాను. మీ ఆశలే నా సంకల్పం. నా యువ స్నేహితులారా, మీ ఆకాంక్షలే నాకు స్ఫూర్తి. మనందరం కలిసి సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన బిహార్‌ను నిర్మిద్దాం.

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

న్యూ ఇండియా
# సమాచార్

సంపుటి 6, సంచిక 11 | డిసెంబరు 1-15, 2025



సంపాదకులు
ధీరేంద్ర ఓఝా
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్
సంతోష్ కుమార్

కన్సల్టింగ్ ఎడిటర్
విభోర్ శర్మ

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
పవన్ కుమార్

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్
అఖిలేష్ కుమార్
చందన్ కుమార్ చౌదరి

లాంగ్వేజ్ ఎడిటర్లు
సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)
రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)
నదీమ్ అహ్మద్ (ఉర్దూ)

చీఫ్ డిజైనర్
శ్యామ్ తివారీ

సీనియర్ డిజైనర్
ఫూల్ చంద్ తివారీ

డిజైనర్స్
అభయ్ గుప్తా
సత్యమ్ సింగ్




13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి
https://newindiasamachar.pib.gov.in/news.aspx

'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:
https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

## లోపలి పేజీల్లో

**ముఖపత్ర కథనం** అంతర్జాతీయ సహకార సంఘాల సంవత్సరం

### సహకార సంఘాలు
సమాజ పురోగతికి తోడ్పాటు



చిన్న చిన్న అంశాలు, చిన్న చిన్న వనరులే ఒక్కటిగా కలిసినప్పుడు పెద్ద ఫలితాలు అందిస్తాయి. మన పురాతన గ్రంథాల్లోని ఈ శ్లోకం భారతదేశంలో అభివృద్ధి చెందిన ప్రాచీన వ్యవస్థ: సహకార వ్యవస్థ ప్రాధాన్యతను నొక్కి చెబుతుంది. గత కొద్ది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం సహకార వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు చేసి కొత్త శక్తిని నింపింది. దశాబ్దాలుగా భారత సంస్కృతితో సహకార వ్యవస్థ ప్రత్యేక సహజీవనం సాగించింది. ఫలితంగానే సహకార ఆధారిత ఆర్థిక నమూనా భారత వృద్ధికి, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధన సాకారానికి ప్రధాన చోదకశక్తిగా మారింది. | 12-31



వందేమాతరం 150 సంవత్సరాల స్మరణ
### వందే మాతరం...
స్వాతంత్ర్య యోధుల గేయం



వందే మాతరం 150 సంవత్సరాల వేడుక. ఏడాది పాటు జరిగే స్మారక కార్యక్రమాలు ప్రారంభం **10-11**

ఉగ్రవాదాన్ని సహించేది లేదు
కుట్రదారులను వదిలిపెట్టం...



ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పిఎం మోదీ గట్టి సందేశం |8-9


**సంక్షిప్త సమాచారం** |4-5

**వ్యక్తిత్వం: నందాలాల్ బోస్**
రాజ్యాంగ పుటలపై భారతీయత గుర్తింపు చిహ్నాలు |6-7

**కేంద్ర ప్రభుత్వానికి గిరిజన సంక్షేమం అత్యున్నత ప్రాధాన్యతాంశం**
భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా పిఎం ప్రసంగం |32-33

**అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం - డిసెంబరు 3**
మద్దతు నుంచి స్వయం-సమృద్ధికి |34-35

**నల్సా 20వ జాతీయ సదస్సు**
అందరికీ న్యాయమే సామాజిక న్యాయానికి పునాది |36-37

**4 కొత్త వందే భారత్ రైళ్లకు పచ్చజెండా ఊపిన పిఎం మోదీ**
దేశవ్యాప్తంగా నడిచేందుకు సిద్ధంగా ఉన్న 164+ వందే భారత్ రైళ్లు |38-39

**"దేవభూమి ఉత్తరాఖండ్": భారత ఆధ్యాత్మిక ప్రాణధార**
ఉత్తరాఖండ్ రజతోత్సవ వేడుకల సందర్భంగా పిఎం మోదీ ప్రసంగం |40-41

**ఎటువంటి విపత్తులైనా ఎదుర్కోగల అణు విద్యుత్ కేంద్రాలు**
అణు ఇంధనంపై ప్రత్యేక నివేదిక |42-43

**నవ భారత క్రీడా స్ఫూర్తికి ప్రతీక**
మహిళల ప్రపంచ కప్ చాంపియన్లతో పిఎం మోదీ ముఖాముఖి |44-45

**కేంద్ర కేబినెట్ నిర్ణయాలు**
స్వయం-సమృద్ధికి ఎగుమతి మిషన్‌కు ఆమోదం |48




### భారత్, భూటాన్
సరిహద్దుల వారధి, సంస్కృతీ భాగస్వామ్యం
భూటాన్‌లో పిఎం మోదీ రెండు రోజుల పర్యటన | 46-47


**Published & Printed By:** Kanchan Prasad, Director General, on behalf of Central Bureau Of Communication.
**Printed At:** Kaveri Print Process Pvt. Ltd. A-104, Sec-65, Noida-201301 U.P.
**Communication Address:** Room No–1077, Soochna Bhawan, CGO Complex, New Delhi-110003.
**e-mail:** response-nis@pib.gov.in, **RNI No.:** DELTEL/2020/78829

# సంపాదకీయం...

# భారతదేశ భవిష్యత్తును తీర్చి దిద్దుతున్న సహకార వ్యవస్థ

**నమస్కారం,**

సామాజిక, ఆర్థిక సుసంపన్నతను ప్రోత్సహించడంలో సహకార సంఘాల కీలక పాత్ర పోషించాయి.అవి భారతదేశ జనాభా ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్ఠం చేయడమే కాదు...సమాజంలోని బలహీన, నిరాదరణకు గురవుతున్న వర్గాలను సాధికారం చేయడంలో శక్తిమంతమైన సాధనాలుగా నిలిచాయి. వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు సామాజిక, ఆర్థిక సమ్మిళితత్వాన్ని అందించాయి.

దేశంలో సహకార సంఘాలకు సుదీర్ఘ, సమున్నత చరిత్ర ఉంది. దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ముందు జరిగిన ఆర్థిక ఉద్యమంలో కీలక పాత్ర పోషించాయి. 2021 సంవత్సరంలో ప్రత్యేకంగా సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం ఆ రంగాన్ని పునరుజ్జీవింపచేసింది. నేడు భారతదేశంలో 8,44,000 సహకార సంఘాలు; 30 కోట్ల మంది పైగా సభ్యులు ఉన్నారు. భారత్ సహకార వ్యవస్థకు ఉత్తేజం ఇవ్వడంతో పాటు 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్న లక్ష్యాన్ని చేరేందుకు, దేశాన్ని వేగవంతమైన అభివృద్ధి పథంలో నడిపించేందుకు అవసరమైన కొత్త ఆర్థిక నమూనాను అందించింది.

సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటైన ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో 100కి పైగా పాలనాపరమైన, విధానపరమైన చర్యలతో ఈ రంగం మరింత ఉత్తేజితం అయింది. అయిదు “పి”లు -పీపుల్ (ప్రజలు), ప్లాట్‌ఫారం (వేదిక), పిఏసిఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), పాలసీ (విధానం), ప్రాస్పరిటీ (సుసంపన్నత) పునాదిగా చేపట్టిన ఈ చొరవతో భారత సహకార ఉద్యమం మరింత ఉత్తేజం పొందింది. “సహకార్ సే సమృద్ధి” మంత్రంతో ముందుకు సాగుతున్న సహకార రంగం భారతదేశ భవితను తీర్చి దిద్దుతోంది. 2025 సంవత్సరాన్ని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ సహకార సంఘాల సంవత్సరంగా ప్రకటించింది. ఇటీవలే మన దేశానికి చెందిన రెండు సహకార వ్యవస్థలు అమూల్, ఇఫ్కో ప్రపంచంలోని 10 అగ్రగామి సహకార సంఘాల జాబితాలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందాయి. సహకార రంగంలో ప్రసిద్ధి పొందిన అమూల్ 1946 డిసెంబరు 14వ తేదీన నమోదయింది. ఈ నేపథ్యంలో ఈ సంచికలో “సహకార్ సే సమృద్ధి” ముఖపత్ర కథనంగా ప్రచురితమయింది.

వ్యక్తిత్వ విభాగంలో చిత్రకళా రంగ పితగా ప్రఖ్యాతి పొందిన నందలాల్ బోస్ గురించి చదవండి. ఐసిసి ప్రపంచ మహిళా చాంపియన్లతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖాముఖి, ఢిల్లీ పేలుళ్లపై ఆయన కఠిన వైఖరి ఈ సంచికలోని ఇతర ముఖ్యాంశాలు. వీటికి తోడు అంతర్జాతీయ దివ్యాంగుల సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కథనం, అణు ఇంధనంపై కథనం, కేంద్ర కేబినెట్ నిర్ణయాలు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత 15 రోజులుగా పాల్గొన్న కార్యక్రమాల వివరాలు కూడా ఈ సంచికలో చదవవచ్చు.

కవర్ పేజీ లోపలి భాగంలో 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ, వెనుక కవర్ పేజీపై డిసెంబర్ 6వ తేదీన డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ 70వ మహా పరినిర్వాణ్ సందర్భంగా ప్రత్యేక కథనం ఉన్నాయి.

***మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి.***

**(ధీరేంద్ర ఓఝా)**

**హిందీ, ఇంగ్లీష్‌తో పాటు 11 ఇతర భాషల్లో పత్రికను ఇక్కడ డౌన్ లోడ్ చేసుకోండి.**

*https://newindiasamachar.pib.gov.in/*

# మెయిల్ బాక్స్






### ప్రభుత్వ విధానాల గురించి తెలుసుకునేందుకు విలువైన వనరు

ఇటీవల న్యూ ఇండియా సమాచార్ పత్రిక చదివే అవకాశం వచ్చింది. ఈ పత్రిక ఎన్నో రకాలుగా ప్రత్యేకమైనది. ప్రభుత్వ విధానాల గురించి తెలుసుకునేందుకు అత్యంత విలువైన వనరు ఇది. నూతన విధానాలు, సామాజికాంశాలు, అభివృద్ధి, మరెన్నో ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ఉపయోగకరమైన, వాస్తవిక సమాచారం అందిస్తుంది.

**amit.tiwari9911@gmail.com**

### ప్రతీ సంచిక ఏదో ఒక కొత్త విషయం బోధిస్తుంది

న్యూ ఇండియా సమాచార్ పత్రిక ద్వారా దేశంలోను, విదేశాల్లోను జరుగుతున్న సంఘటనలకు సంబంధించిన సమాచారం నేను తెలుసుకోగలుగుతున్నాను. ప్రతీ సంచిక నుంచి నేను ఏదో ఒక కొత్త అంశం నేర్చుకుంటున్నాను. పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు న్యూ ఇండియా సమాచార్ పత్రికలోని వ్యాసాలు ఎంతో ఉపయోగకరం. సమకాలీన వ్యవహారాలకు సంబంధించి సమగ్ర అవగాహన ఏర్పరచుకోవడానికి నాకు ఈ పత్రికలోని దోషరహితమైన అంశాలు, కథనాలు నాకెంతో ఉపయోగపడుతున్నాయి.

**dinesh_dubey1977@rediffmail.com**

### దేశాభివృద్ధిపై విలువైన సమాచారం అందించే పత్రిక

న్యూ ఇండియా సమాచార్ పత్రిక చదవడం, దేశ పురోగతికి సంబంధించిన సమాచారం తెలుసుకోగలగడం నాకెంతో ఆనందదాయకం. ఇది చక్కని సమాచారం అందించే పత్రిక. భారతదేశ అభివృద్ధికి సంబంధించిన ఎంతో విలువైన సమాచారం ఈ పత్రిక అందిస్తోంది. ఇది చక్కని శైలితో, అద్భుతమైన డిజైన్‌తో ముస్తాబవుతోంది.

**purshottam.79fzd@gmail.com**

### విలువైన సమాచారం, మార్గదర్శకం అందించే పత్రిక

న్యూ ఇండియా సమాచార్ పక్ష పత్రిక కోసం నేనెప్పుడూ ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటాను. పత్రిక డిజైన్ ఎంతో ముచ్చటగా ఉంటుంది. ఇందులోని అంశాలు ఎంతో విలువైన సమాచారం అందించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ముఖ్యమైన పనుల గురించి తెలియచేస్తాయి. ఈ పత్రిక మనని దేశంతో అనుసంధానం చేయడంతో పాటు కొత్త శక్తిని, మంచి మార్గదర్శకాన్ని అందిస్తుంది.

**pandittaarun@gmail.com**

### అభివృద్ధి వేగాన్ని కచ్చితంగా మదింపు చేసేందుకు ఉపయోగకరం

న్యూ ఇండియా సమాచార్ అద్భుతమైన పత్రిక. ఈ పత్రిక తాజా సంచిక ఎంతో విలువైన సమాచారంతో నిండి ఉంది. ముఖపత్ర కథనం కూడా చాలా బాగుంది. ఇతర వ్యాసాలు కూడా అంతే విద్యావంతంగా ఉన్నాయి. ఈ పత్రికలోని గణాంకాలు, వాస్తవాలు అభివృద్ధి వేగాన్ని కచ్చితంగా మదింపు చేసేందుకు అవసరమైన నిక్కచ్చి సమాచారం అందిస్తాయి.

**anjuranip79@gmail.com**


**ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా: రూమ్ నెం-1077, సూచన భవన్, CGO కాంప్లెక్స్, న్యూఢిల్లీ -110003**
**e-Mail: response-nis@pib.gov.in**


*ప్రతి శనివారం-ఆదివారం మధ్యాహ్నం 3:00 నుండి 3:15 వరకు ఆల్ ఇండియా రేడియో FM గోల్డ్‌లో న్యూ ఇండియా సమాచార్ వినడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి.*

# సంక్షిప్త సమాచారం

## క్యుఎస్ ఆసియా విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్‌లో భారతదేశం వెలుగులు

క్యుఎస్ ఆసియా విశ్వవిద్యాలయ ర్యాంకింగ్స్‌లో భారతదేశ విశ్వవిద్యాలయాల సంఖ్య రికార్డు స్థాయిలో 1125% పెరిగింది. 2016 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 24 విశ్వవిద్యాలయాలు ఆ జాబితాలో చేరాయి. 2026 ర్యాంకింగ్స్‌లో వాటి సంఖ్య 294కి చేరింది. ఆ జాబితాలోని టాప్ 10 విశ్వవిద్యాలయాల్లో 5 ఆసియా విశ్వవిద్యాలయాలుండగా, టాప్ 50 విశ్వవిద్యాలయాల్లో 28 భారత విశ్వవిద్యాలయాలున్నాయి. భారతదేశం ఇప్పుడు ఆసియాకు చెందిన ''పరిశోధనా శక్తి కేంద్రం''గా మారుతోంది. జాతీయ విద్యా విధానం కింద ఆధునిక విద్య, పరిశోధన, ఇన్నోవేషన్‌లో భారత విశ్వవిద్యాలయాలు కొత్త గుర్తింపు సాధిస్తున్నాయి. గత దశాబ్ది కాలంలో ఈ జాబితాలోని భారత విశ్వవిద్యాలయాల సంఖ్య రికార్డు స్థాయిలో పెరగడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం ప్రకటించారు. పరిశోధన, ఇన్నోవేషన్‌పై దృష్టి సారించడం ద్వారా యువతకు నాణ్యమైన విద్య అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఆయన ప్రకటించారు. దేశవ్యాప్తంగా విద్యా సంస్థలను పటిష్ఠం చేయడం ద్వారా మనం ఈ రంగంలో సంస్థాగత సామర్థ్యాలను కూడా నిర్మిస్తున్నాం.





## స్వర్ణపతకం గెలిచి చరిత్ర సృష్టించిన సమ్రాట్ రాణా



కైరోలో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ వరల్డ్ చాంపియన్‌షిప్‌లో పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో స్వర్ణపతకం గెలిచి భారత్‌కు చెందిన సమ్రాట్ రాణా చరిత్ర సృష్టించాడు. ఈ గెలుపుతో ఎయిర్ పిస్టల్ ప్రపంచ టైటిల్‌లో వ్యక్తిగత విభాగంలో పతకం గెలిచిన తొలి భారతీయుడుగా రాణా నిలిచాడు. పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో రాణా 243.7 పాయింట్లు గెలుచుకుని స్వర్ణపతకం సాధించగా మరో భారత షూటర్ వరుణ్ తోమర్ దేశానికి కాంస్య పతకం సాధించి తెచ్చాడు.

## బిహార్‌లోని గోగాబీల్ సరస్సుకు రామ్‌సార్ సైట్ హోదా

పర్యావరణ పరిరక్షణలో భారతదేశం మరో మైలురాయిని సాధించింది. దేశంలోని చిత్తడి భూముల్లో ఒకటైన గోగాబీల్ సరస్సుకు రామ్‌సార్ సైట్ హోదా కల్పించారు. బిహార్‌లోని కతిహార్ జిల్లాలో 86.63 హెక్టార్ల విస్తీర్ణంలో ఈ సరస్సు విస్తరించి ఉంది. ఈ విజయంతో రామ్‌సార్ సైట్ల విషయంలో తమిళనాడు, ఉత్తర్ ప్రదేశ్ తర్వాత బిహార్ మూడో స్థానంలోను; భారత్ ఆసియాలో మొదటి స్థానంలోనూ, ప్రపంచ స్థాయిలో మూడో స్థానంలోనూ నిలిచింది. ప్రస్తుతం దేశంలో రామ్‌సార్ సైట్ల సంఖ్య 94కి పెరిగింది. గత 11 సంవత్సరాల కాలంలో 67 కొత్త సైట్లు ఈ జాబితాలో చేరాయి.



## తుక్కు అమ్మకాలతో రూ.4,100 కోట్ల ఆదాయం

ప్రత్యేక స్వచ్ఛతా ప్రచార కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో చేపట్టిన ప్రత్యేక స్వచ్ఛతా కార్యక్రమం 5.0 కింద వ్యర్థాలను విక్రయించడం ద్వారా రూ.4,085 కోట్ల ఆదాయం లభించింది. వ్యర్థాల ఏరివేత ద్వారా ప్రభుత్వ కార్యాలయాలను స్వచ్ఛంగా మార్చే కార్యక్రమం 2021 నుంచి అమలు జరుగుతోంది. వ్యర్థాల విక్రయం ద్వారా ఆర్జించిన ఈ ఆదాయం ఒక మెగా అంతరిక్ష కార్యక్రమం లేదా పలు చంద్రయాన్ అంతరిక్ష కార్యక్రమాల మొత్తం బడ్జెట్‌తో సమానమని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. ఈ ప్రత్యేక స్వచ్ఛతా కార్యక్రమం కారణంగా ప్రభుత్వ కార్యాలయాల్లో 23.175 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణం ఖాళీ అయింది. ఈ ప్రదేశం గతంలో వ్యర్థ పదార్థాలు, పాత ఫర్నిచర్, చెత్తతో నిండిపోయి ఉండేది. ఒక భారీ మాల్ లేదా విభిన్న ఆర్థిక కార్యకలాపాలు చేపట్టేందుకు ఒక భారీ నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన స్థలం ఈ స్వచ్ఛతా కార్యక్రమంతో అందుబాటులోకి వచ్చింది.



### యునెస్కో నుంచి ''క్రియేటివ్ సిటీ ఆఫ్ గ్యాస్ట్రానమీ''

## అవార్డు గెలుచుకున్న లక్నో

ప్రత్యేకమైన కళాఖండాలు, సంస్కృతులకు ఆలవాలంగా ప్రపంచ ప్రఖ్యాతి పొందిన నగరం లక్నోకు క్రియేటివ్ సిటీ ఆఫ్ గ్యాస్ట్రానమీ అవార్డును యునెస్కో ప్రదానం చేసింది. దీంతో భారతదేశానికి చెందిన కాలాతీతమైన సాంప్రదాయాలు, సంస్కృతులు, విలువలకు ప్రపంచ స్థాయిలో అసాధారణ గుర్తింపు లభించినట్టయింది. ఈ ఘనత నగరానికి చెందిన పాకశాస్త్ర సంబంధిత ప్రత్యేక వారసత్వం, సమున్నత సాంప్రదాయాలకు గుర్తింపును మరింత పెంచింది. ఈ గుర్తింపు లక్నోకు ప్రపంచ స్థాయి ప్రతిష్ఠను కూడా ఆర్జించి పెట్టింది. ఫలితంగా ఇప్పుడు ఈ నగరానికి చెందిన ప్రత్యేక రుచులు ప్రపంచానికి చేరుతాయి. లక్నో నగరాన్ని యునెస్కో క్రియేటివ్ సిటీ ఆఫ్ గ్యాస్ట్రానమీగా ప్రకటించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం ప్రకటిస్తూ "లక్నో ఉత్సాహభరితమైన సంస్కృతికి చిహ్నం. పాక శాస్త్ర సంస్కృతి అందులో మరింత ప్రత్యేకమైనది. లక్నోలోని ఈ ప్రత్యేకతను యునెస్కో గుర్తించడం నాకు ఆనందదాయకం. లక్నో నగరాన్ని సందర్శించి, దాని ప్రత్యేకతను అన్వేషించాలని ప్రపంచదేశాల ప్రజలను నేను ఆహ్వానిస్తున్నాను" అన్నారు.



### ''అమృత్ ఫార్మసీ''లు

## రెట్టింపు కానున్న

ప్రజలకు సరసమైన ధరల్లో, నాణ్యమైన ఔషధాలు అందించడం లక్ష్యంగా 2015 సంవత్సరంలో ప్రారంభించిన "అమృత్ ఫార్మసీ" గత 10 సంవత్సరాలుగా 50-90% తక్కువ ధరలకే కోట్లాది మందికి ఔషధాలు, కృత్రిమ అవయవాలు సరఫరా చేస్తోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 255 అమృత్ ఫార్మసీలున్నాయి. సమీప భవిష్యత్తులో వాటిని 500కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ అమృత్ ఫార్మసీల ద్వారా 6.85 కోట్ల మంది పైగా రోగులు లబ్ధి పొందారు. వారికి రూ.17,000 కోట్లకు పైబడిన విలువ గల ఔషధాలు సరఫరా చేశారు. తద్వారా సుమారు రూ.8,400 కోట్లు ఆదా అయింది. ఆరోగ్య సంరక్షణ రంగంలో ప్రతీ ఒక్క స్థాయిలోనూ పౌరులకు సరసమైన ధరల్లో ఔషధాలు అందుబాటులో ఉంచడం కోసం ప్రతీ ఒక్క వైద్య కళాశాలలోను, ప్రతీ జిల్లా ఆస్పత్రిలోను అమృత్ ఫార్మసీ ఉండాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి.నడ్డా అన్నారు.



# రాజ్యాంగ పుటలపై భారతీయతా గుర్తింపు ముద్ర



జననం: డిసెంబరు 3, 1882 | మరణం: ఏప్రిల్ 16, 1966

***జాతీయవాద చిత్రకారుడు నందాలాల్ బోస్ ఆధునిక చిత్రకళా పితగా ప్రశంసలందుకున్నారు. భారత చిత్రకళను సమున్నత శిఖరాలకు నడిపించారు. బ్రష్‌తో అద్భుతాలు సృష్టించగల మెజీషియన్ అయిన బోస్ భారత రాజ్యాంగ పుటలపై భారతదేశ సారాంశాన్ని ప్రతిబింబించే చిత్రాలు లిఖించారు. భారతదేశ అత్యున్నత పౌర పురస్కారాలు భారత రత్న, పద్మశ్రీలకు స్కెచ్‌లు డిజైన్ చేశారు. ఇటువంటి ప్రఖ్యాత చిత్రకారుని జయంతిని పురస్కరించుకుని జాతి ఆయనకు నివాళి అర్పిస్తోంది.***

ఆధునిక భారత చిత్రకళకు ఆద్యుడు, మార్గదర్శకుడుగా పేరొందిన నందాలాల్ బోస్ చేతితో లిఖించిన భారత రాజ్యాంగ ప్రతి పుటలపై భారతీయత గుర్తింపు చిరస్థాయిగా నిలిచేలా చిత్రాలు గీశారు. అయితే 221 పేజీల ఆ పవిత్ర పుస్తకంలో ప్రతీ పేజీని పెయింట్ చేయడం సాధ్యం కాదు గనుక ప్రతీ భాగం ప్రారంభంలో 8X13 అంగుళాల చిత్రాలు వేశారు. రాజ్యాంగంలో మొత్తం 22 భాగాలున్నాయి. అంటే భారత రాజ్యాంగం అసలు ప్రతిలో 22 పుటలను బోస్ తన చిత్రాలతో అలంకరించారన్న మాట. ఈ 22 చిత్రాలు తయారుచేయడానికి నాలుగు సంవత్సరాల కాలం పట్టింది. ఇది భారత రాజ్యాంగం చరిత్రను సజీవంగా నిలపడంతో పాటు భారతీయ సంస్కృతి, సమున్న చరిత్ర, మతం, సాంప్రదాయం, అత్యున్నత మానవతా విలువలు, ఐక్యతలను మనం గుర్తించేలా చేశాయి.

మన రాజ్యాంగ గ్రంథంలో శ్రీరాముడు, బుద్ధుడు, మహావీరుడు, గురు గోవింద్ సింగ్, గురుకుల్, భగవద్గీత సందేశం, శివాజీ, లక్ష్మీబాయి, నలందా విశ్వవిద్యాలయం, నటరాజ చిత్రాలున్నాయి. ఈ చిత్రాల ద్వారా ఆయన దేశ ప్రజలకు దేశభక్తి భావాన్ని బోధించారు. "దండి యాత్ర", "సంతాలీ కన్య", "సతీ సహగమనం" ఆయన చిత్రాల్లో ప్రముఖమైనవి. 1930 సంవత్సరంలో ఉప్పు సత్యాగ్రహం సమయంలో తెల్లని లైనోకట్ ప్రింట్‌పై నలుపు రంగుతో వేసిన మహాత్ముని చిత్రం ఎన్నో ప్రశంసలందుకుంది. బిహార్‌కు చెందిన ముంగేర్ జిల్లాలో ప్రఖ్యాత నిర్మాణ శిల్పి పూర్ణచంద్ర బోస్, క్షేమాని దంపతులకు నందాలాల్ బోస్ 1882 డిసెంబరు 3వ తేదీన జన్మించారు. అయితే ఆయన పూర్వీకుల గ్రామం బెంగాల్‌లోని హుగ్లీ.

చిన్నతనం నుంచి శిల్పకళ, చిత్రకళపై ఆయన చూపుతున్న ఆసక్తిని గుర్తించిన తల్లిదండ్రులు కోల్కతాలోని ఆర్ట్ స్కూల్‌లో బోస్‌ను చేర్పించారు. ఆధునిక చిత్రకళకు ఆద్యుడైన నందాలాల్ బోస్ తన చిత్రకళ, బోధనతో పాటుగా మూడు పుస్తకాలు రచించారు. అవి రూపావళి, శిల్పకళ, శిల్ప చర్చ. 1930 సంవత్సరంలో దండి యాత్ర సమయంలో మహాత్మా గాంధీ అరెస్టయినప్పుడు గాంధీజీ చేతికర్రతో నడుస్తున్న చిత్రాన్ని బోస్ వేశారు. స్వాతంత్ర్య పోరాటంలో నందాలాల్ బోస్ ప్రవేశానికి ఇదే నాంది. చిత్రకళకు చేసిన సేవలకు గుర్తింపుగా నందాలాల్ బోస్‌కు ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారం అందించింది. అబనింద్రనాథ్ ఠాగూర్ శిష్యుడైన నందాలాల్ బోస్ భారత స్వాతంత్ర్యోద్యమానికి విశేషమైన సేవలందించారు.

2019 ఆగస్టు 25వ తేదీన మన్ కీ బాత్ కార్యక్రమంలో నందాలాల్ బోస్ గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుర్తు చేసుకున్నారు. గుజరాత్‌లోని హరిపురాలో కాంగ్రెస్ సదస్సుకు ముందు (1937–38) అప్పటికి శాంతినికేతన్‌లోని కళా భావన ప్రిన్సిపాల్ అయిన నందాలాల్ బోస్‌ను మహాత్మా గాంధీ ఆహ్వానించారు. భారతదేశ ప్రజల జీవనశైలి ప్రతిబింబించే విధంగా చిత్రాలు గీసి, ఆ చిత్రాలను కాంగ్రెస్ సదస్సులో













THE CONSTITUTION OF INDIA

WE, THE PEOPLE OF INDIA, having solemnly resolved to constitute India into a SOVEREIGN DEMOCRATIC REPUBLIC and to secure to all its citizens:

JUSTICE, social, economic and political:

LIBERTY of thought, expression, belief, faith and worship:

EQUALITY of status and of opportunity: and to promote among them all

FRATERNITY assuring the dignity of the individual and the unity of the Nation:

IN OUR CONSTITUENT ASSEMBLY this twenty-sixth day of November, 1949, do HEREBY ADOPT, ENACT AND GIVE TO OURSELVES THIS CONSTITUTION.



> **నందాలాల్ బోస్ చిత్రాలు మన రాజ్యాంగ సౌందర్యాన్ని పెంచుతాయి. కొత్త గుర్తింపు ఇస్తాయి. ఆ కళాఖండాలు రాజ్యాంగంతో పాటుగా నందాలాల్ బోస్‌ను కూడా చిరస్థాయి చేశాయి.**
>
> **నరేంద్ర మోదీ,**
> **ప్రధానమంత్రి**



ప్రదర్శించాలని బోస్‌ను గాంధీజీ కోరారు. హరిపురా చుట్టుపక్కల గ్రామాలను బోస్ సందర్శించి ఎట్టకేలకు గ్రామీణ భారత జీవితాన్ని ప్రతిబింబించే చిత్రాలను కాన్‌వాస్‌పై చిత్రించారు. 2019 సంవత్సరంలో వెనిస్ బియెనేల్‌లో నిర్వహించిన ప్రఖ్యాత చిత్రకళా ప్రదర్శనలో ఈ అపురూపమైన చిత్రాలు పలువురి దృష్టిని ఆకర్షించాయి.

ఆ తర్వాత 2024 డిసెంబరు 17వ తేదీన భారత రాజ్యాంగం 75వ వార్షికోత్సవాలను పురస్కరించుకుని హోం మంత్రి అమిత్ షా రాజ్యసభలో నందాలాల్ బోస్‌ను గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగం చేతిరాత ప్రతిలోని స్ఫూర్తికి దీటుగా నందాలాల్ బోస్ భారత చరిత్ర, మతం, సంస్కృతి, సాంప్రదాయాలు, మానవతా విలువల ప్రాముఖ్యతను తెలిపే వివిధ సంఘటనలను నందాలాల్ బోస్ చిత్రించారని ఆయన చెప్పారు. ఆయన చిత్రకళ ద్వారా ఎవరైనా శ్రీరాముడు, బుద్ధుడు, మహావీరుడు వంటి మహామహులతో పాటు ప్రాచీన గురుకుల సంస్కృతిలో భారత ప్రాచీన విద్యావిధానాన్ని ప్రతిబింబించే దృశ్యాలు చిత్రీకరించారు. ఆ చిత్రాలు మన విద్యా విధానం ఎలా ఉండాలనే సందేశాన్ని అందిస్తాయి. భగవద్గీత చిత్రంతో పాటుగా ఆయన దేశభక్తిని ప్రబోధించే శివాజీ, లక్ష్మీబాయి చిత్రాలను కూడా లిఖించారు. వాటిలోని గురుకుల్ చిత్రం పురాతన బోధనా విధానం ప్రాధాన్యతను గుర్తు చేస్తే నటరాజ చిత్రం జీవితంలో సమతూకం ఎలా పాటించాలో బోధిస్తుంది.

వీటన్నింటికీ తోడు 2025 జనవరి 26వ తేదీన జరిగిన గణతంత్ర కవాతులో సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ 75 సంవత్సరాల అద్భుతమైన రాజ్యాంగ యానాన్ని తన వాహనంలో ప్రదర్శించింది. ఆ ప్రదర్శనలోని చిత్రకళా ప్యానెళ్లపై నందాలాల్ బోస్ చిత్రకళా ఖండాలను ప్రముఖంగా ప్రదర్శించారు. చిత్రకళకు ఎన్నో సేవలందించిన నందాలాల్ బోస్ 1966 ఏప్రిల్ 16వ తేదీన కన్ను మూశారు. ●

# ఉగ్రవాదాన్ని సహించేది లేదు
## కుట్రదారులను వదిలిపెట్టం...

***జాతీయ భద్రత పరిరక్షణ బాధ్యతను, పౌరుల్లో ప్రతీ ఒక్కరి భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్రప్రభుత్వం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా గట్టి సందేశం పంపింది. నవంబరు 10వ తేదీ సాయంత్రం ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన ఉగ్రవాద దాడికి వ్యతిరేకంగా జాతి యావత్తు ఐక్యం అయింది. ప్రపంచం సైతం భారత్‌కు తన మద్దతు ప్రకటించింది. ఇలాంటి తుచ్ఛమైన, పిరికి పంద చర్యలను ఏ మాత్రం సహించేది లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటిస్తూ "ఈ కుట్ర వెనుక ఉన్న వారిని న్యాయస్థానం ముందు నిలబెట్టి తీరుతాం" అన్నారు.***

ఉగ్రవాదాన్ని ఏ విధంగానూ సహించకూడదన్న భారతదేశ విధానం అందరికీ సుస్పష్టమే. భారతదేశం శాంతినే కోరుకుంటుంది తప్పితే యుద్ధం కోసం కాలు దువ్వదు. అయితే ఉగ్రవాద బెదిరింపు చర్యలను ఏ మాత్రం సాగనీయదు. గత 11 సంవత్సరాలుగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మూడు దాడులు నిర్వహించింది. అవి ఉరి సర్జికల్ దాడులు, ఆపరేషన్ బాలాకోట్, ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశ సంకల్పానికి, కట్టుబాటుకు ఇవి నిదర్శనం. భారతదేశ భద్రత, సార్వభౌమత్వాలను ఉగ్రవాదులు ఎప్పుడు సవాలు చేసినా 140 కోట్ల మంది భారతీయులు ముక్తకంఠంతో గట్టి సమాధానం ఇచ్చారు. ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పిరికిపంద దాడి విషయంలో కూడా భారత్ ఎంతో సంయమనంతో వ్యవహరించింది. ఆ దాడికి సంబంధించిన అన్ని కోణాలపై లోతైన విచారణ నిర్వహించిన అనంతరం మరింత సమగ్ర దర్యాప్తు కోసం కేసును జాతీయ దర్యాప్తు సంఘానికి (ఎన్ఐఏ) అప్పగించింది.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూటాన్ నుంచి తిరిగి వచ్చిన అనంతరం కేంద్ర కేబినెట్ సమావేశం నిర్వహించారు. నవంబరు 10వ తేదీ సాయంత్రం ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు ఉగ్రవాద సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి కేబినెట్ నివాళి అర్పించింది. మరణించిన వారి గౌరవార్థం కేబినెట్ 2 నిముషాలు మౌనం పాటించింది.

### ఈ సమావేశంలో ఆమోదించిన తీర్మానాలు:

- 2025 నవంబర్ 10వ తేదీ సాయంత్రం జాతి వ్యతిరేక శక్తులు ఎర్రకోట సమీపంలో నిర్వహించిన అత్యంత హేయమైన ఉగ్రవాద సంఘటనను జాతి యావత్తు వీక్షించింది. వారు నిర్వహించిన కారు బాంబు పేలుడు సంఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా ఎందరో ఇతరులు గాయపడ్డారు.
- ఈ దారుణ ఘటనలో మరణించిన వారికి కేబినెట్ నివాళి అర్పించడంతో పాటు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించింది.
- క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని కేబినెట్ ప్రార్థించింది. అలాగే ఆపత్సమయంలో నిజాయతీతో సేవలందించిన వైద్య సిబ్బందిని ప్రశంసించడంతో పాటు అత్యవసర స్థితిలో సత్వరం స్పందించి బాధితుల సంరక్షణకు కృషి చేసిన, బాధితులకు మద్దతు ఇచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలియచేసింది.
- అమాయక పౌరులను పొట్టన పెట్టుకున్న ఆ దారుణ, పిరికిపంద చర్యను కేబినెట్ నిర్ద్వంద్వంగా ఖండించింది.
- ఉగ్రవాదం అనేది ఏ రూపంలో, ఏ విధానంలో ఉన్నా దాన్ని సహించరాదన్నభారతదేశ చెక్కు చెదరని సంకల్పాన్ని కేబినెట్ పునరుద్ఘాటించింది.
- ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు ఈ ఉగ్రవాద చర్యకు వ్యతిరేకంగా సంఘీభావం, మద్దతు తెలియచేస్తూ ప్రకటనలు జారీ చేయడాన్ని ప్రశంసిస్తూ కేబినెట్ ఒక సందేశం రికార్డు చేసింది..
- ప్రతికూల సమయంలో సకాలంలో స్పందించి సమన్వయపూర్వకంగా సత్వర సహాయ చర్యలు చేపట్టినందుకు; సాహసం, సానుభూతితో వ్యవహరించినందుకు అధికారులు, భద్రతా సంస్థలు, పౌరులను కేబినెట్ ప్రశంసించింది. ఆ సమయంలో వారు విధి నిర్వహణ పట్ల ప్రదర్శించిన అంకిత భావం అత్యంత ప్రశంసనీయమని పేర్కొంది.
- ఉగ్రవాద చర్యను ప్రేరేపించిన వారు, సహకరించిన వారు, మద్దతుదారులు అందరినీ గుర్తించి, ఎలాంటి జాప్యం లేకుండా న్యాయస్థానం ముందు నిలబెట్టేందుకు వీలుగా ఆ సంఘటనపై అమిత వేగంగా, వృత్తిపరమైన ధోరణిలో దర్యాప్తు చేపట్టాలని కేబినెట్ ఆదేశించింది. ప్రభుత్వంలో అత్యున్నత స్థాయిలో పరిస్థితిని సన్నిహితంగా పరిశీలిస్తూ ఉండాలని అభిప్రాయపడింది.
- జాతీయ భద్రత, పౌరుల్లో ప్రతి ఒక్కరి భద్రతకు పాటు పడతామన్నశాశ్వత కట్టుబాటుకు దీటుగా భారతీయులందరి ప్రాణాలు కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కేబినెట్ పునరుద్ఘాటించింది.








**మన దర్యాప్తు సంస్థలు ఈ కుట్రలోని లోతులను అన్వేషిస్తాయి. దీన్ని ప్రేరేపించిన వారిని క్షమించేది లేదు.**

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

*(బిహార్‌లో ఒక కార్యక్రమం సందర్భంగా చేసిన వ్యాఖ్య)*

నవంబరు 10వ తేదీ సాయంత్రం ఢిల్లీలో ఉగ్రవాద దాడిపై సమాచారం అందగానే ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, క్రైమ్ బ్రాంచ్, ఎన్ఐఏ, ఎన్ఎస్‌జి, ఫోరెన్సిక్ సైన్స్ (ఎఫ్ఎస్ఎల్) బృందాలు సంఘటన స్థలానికి చేరాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా తక్షణం పరిస్థితిని తన అధీనంలోకి తీసుకుని, ఆ సంఘటన గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నివేదించారు. పరిస్థితి సునిశితత్వాన్ని పరిగణనలోకి తీసుకున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆ సంఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు జరుగుతుందని తెలియచేశారు. పేలుడులో గాయపడిన వారిని పరామర్శించేందుకు హోం మంత్రి ఆస్పత్రిని సందర్శించారు. అక్కడ నుంచి నేరుగా సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్లి పరిస్థితిని మదింపు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా భూటాన్ పర్యటన నుంచి తిరిగి రాగానే బాధితులను పరామర్శించేందుకు ఆస్పత్రికి వెళ్లారు. నేరస్థులను కఠినంగా శిక్షిస్తామని పునరుద్ఘాటించారు. ●

**వందే మాతరం 150 సంవత్సరాల స్మరణ**

# వందే మాతరం...

## స్వాతంత్ర్య యోధుల గేయం

***వందే మాతరం - అంటే ''అమ్మా, నీ ముందు మోకరిల్లుతున్నాను'' అని అర్థం. ఈ పదాలు ఒక మంత్రం, ఒక శక్తి, ఒక దృఢమైన సంకల్పం. ఇవి మన వర్తమానంలో ఆత్మ-విశ్వాసం నింపి భవిష్యత్తుపై సరికొత్త ధైర్యాన్ని అందచేస్తాయి. భారతీయులు నెరవేర్చుకోలేని సంకల్పం లేదా లక్ష్యం ఉండదన్న నమ్మకం పాదుగొల్పుతాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిఘటనకు, దేశభక్తికి చిహ్నం అయిన వందే మాతరం 150 సంవత్సరాల స్మరణను పురస్కరించుకుని ఏడాది పాటు నిర్వహించే వేడుకలను న్యూఢిల్లీలో నవంబరు 7వ తేదీన ప్రారంభించారు.***

ఐక్యత, ప్రతిఘటన, జాతీయ ఆత్మ విశ్వాసాలకు...చిరస్థాయి అయిన వారసత్వ సంపదకు ప్రతీక అయిన వందే మాతరం 150వ వార్షికోత్సవ వేడుకలు ఏడాది పాటు అంటే 2026 నవంబరు 7వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ ఏడాది నవంబరు 7వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఈ గేయం ప్రాధాన్యతను గుర్తు చేసే పలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రధాన కార్యక్రమంతో పాటు దేశవ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో ''వందే మాతరం'' పూర్తి గేయాన్ని సామూహికంగా పాడారు. నేటి భారతంలో వందే మాతరం స్ఫూర్తిని మేల్కొలపడంతో పాటు మహోజ్వలమైన జాతి చరిత్రను సమైక్య, స్వయం-సమృద్ధ, సాంస్కృతికంగా సమున్నతమైన భవిష్యత్తుతో అనుసంధానం చేయడం ఈ వేడుకల నిర్వహణ ప్రధాన లక్ష్యం. కేంద్రప్రభుత్వం నాలుగు దశలుగా ఈ వేడుకలు చేపడుతుంది.

జాతిని మాతగా పిలవాలన్న భారతదేశ వైఖరి జాతిని కేవలం ఒక భౌగోళిక ప్రాంతంగా పరిగణించే వారికి విస్మయం కలిగిస్తుందని ఏడాది పాటు సాగే ఈ వేడుకలు ప్రారంభిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. కాని భారత్ ఆ వైఖరికి పూర్తిగా భిన్నమని స్పష్టం చేశారు. భారతదేశంలో మా (మాతృమూర్తి) పిల్లలకు జన్మనిచ్చి వారిని పెంచడంతో పాటు సంతానానికి అవసరం అనిపించినప్పుడు అన్ని ప్రతికూలతలను అధిగమించి ముందు వరుసలో నిలుస్తుంది. అదే విధంగా మా భారతి శక్తి అపారం. భరతమాత ప్రతికూలతల్లో కూడా మనకి మార్గనిర్దేశం చేస్తూ మన శత్రువులను అంతం చేస్తుంది. జాతిని ఒక తల్లిగాను, తల్లిని పవిత్రమైన శక్తికి చిహ్నంగాను చూసే భావన పురుషులు, మహిళలు కూడా స్వాతంత్ర్యోద్యమంలో సమానంగా పాల్గొనాలన్న ఆకాంక్షకు స్ఫూర్తినిచ్చింది. జాతి నిర్మాణంలో నారీ శక్తిని మరోసారి ముందు







## వందేమాతరం జాతీయ గేయం ఎలా అయింది

అజరామరమైన జాతీయ గేయంగా స్వరపరిచిన ఈ పాట ఎన్నో తరాల స్వాతంత్ర్య యోధులు, జాతి నిర్మాతలను స్ఫూర్తిమంతం చేసింది. జాతీయ గుర్తింపు, సంఘటిత స్ఫూర్తికి ఇది శాశ్వత చిహ్నం. సాహితీ పత్రిక బంగదర్శన్‌లో 1875 నవంబరు 7వ తేదీన "వందేమాతరం" గీతం తొలుత ప్రచురితం అయింది. ఆ తర్వాత గేయ రచయిత బంకిం చంద్ర ఛటర్జీ తన నవల "ఆనందమఠ్"లో దీన్ని చేర్చారు. రబీంద్రనాథ్ ఠాగూర్ దాన్ని స్వరపరిచారు. 1950 జనవరి 24వ తేదీన డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రాజ్యాంగ సభలో జాతీయ గీతంపై ఒక ప్రకటన చేశారు. "జన గణ మన పదాలతో స్వరపరిచిన గీతం భారత జాతీయ గీతంగా ఉంటుంది. తదుపరి దశలో ఏవైనా పదాలు సవరించాలన్నా ప్రభుత్వం దానికి అనుమతి ఇవ్వవచ్చు. అలాగే భారత స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిన వందే మాతరం గీతానికి కూడా జన గణ మనతో సమాన గౌరవం, సమాన హోదా ఉంటుంది. సభ్యులందరూ దీనికి సంతృప్తి చెందారని నేను ఆశిస్తున్నాను" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. సభ ఆయన ప్రకటనను ఆమోదించింది. రబీంద్రనాథ్ ఠాగూర్ రచించిన జన గణ మనను స్వతంత్ర భారత జాతీయ గీతంగా ఆమోదించగా బంకిం చంద్ర రచించిన వందే మాతరం జాతీయ గేయం అయింది.

**వందే మాతరం. స్వాతంత్ర్యోద్యమంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టిన యోధులు పాడిన పాట కాదు. శాశ్వత ప్రేరణకు ఒక మూలాధారం. మనం ఏ విధంగా స్వాతంత్ర్యం సాధించామో ఆ గేయం గుర్తు చేయడమే కాదు..ఆ స్వాతంత్ర్యాన్ని ఎలా కాపాడుకోవాలో కూడా తెలియచేస్తుంది. జాతీయ పతాకను ఎప్పుడు ఆవిష్కరించినా మన హృదయాంతరాళాల నుంచి ఈ గేయం వెలుపలికి వస్తుంది.**

**భారత్ మాతా కీ జై! వందే మాతరం!**

**- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

వరుసలో నిలపాలన్న నేటి భారతదేశ కలకు ఈ దార్శనికతే మూలమని పిఎం మోదీ అన్నారు.

బంకిం చంద్ర ఛటోపాధ్యాయ రాసిన వందే మాతరం ఒరిజినల్ గేయంలోని

**త్వంహి దుర్గా దశ ప్రహరణ ధారిణీ**
**కమలా కమలదళ విహారిణీ**
**వాణీ విద్యాదాయినీ నమామి త్వాం**
**నమామి కమలాం అమలాం అతులాం**
**సుజలాం సుఫలాం మాతరం**

వాక్యాలను ఉటంకిస్తూ మా భారతి (భరత మాత) కూడా జ్ఞాన ప్రదాయిని అయిన సరస్వతి, సంపద ప్రదాయిని అయిన లక్ష్మి, ఆయుధాలు, పురాతన ప్రతులను ప్రదానం చేసే దుర్గమ్మ అన్నారు.

మనం జ్ఞాన, శాస్త్రీయ, సాంకేతిక సంపద సమృద్ధిగా ఉన్న...జ్ఞాన, శాస్త్రీయ సంపద ద్వారా సుసంపన్నతలో ఉన్నత శిఖరాలకు చేరగల, జాతీయ భద్రతలో స్వయం-సమృద్ధి గల జాతిని నిర్మించాలి. నవంబరు 7వ తేదీ సైనికోద్యోగులకు ఒకే ర్యాంకు, ఒకే పింఛను అమలులోకి తెచ్చిన 11వ వార్షికోత్సవంగా కూడా ప్రసిద్ధమైనది. శత్రువుల దుశ్చర్యలను మన భద్రతా దళాలు సమర్థవంతంగా తిప్పి కొట్టగలుగుతున్నాయన్నా; ఉగ్రవాదం, నక్సలిజం, మావోయిస్టు బీభత్స కాండను అణచివేయగలుగుతున్నాయన్నా ఏకైక మంత్రం వందే మాతరంతో అవి పొందిన స్ఫూర్తే కారణం.



ప్రధానమంత్రి కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యుఆర్ కోడ్ స్కాన్ చేయండి.

# సహకార సంఘాలు

## సమాజ పురోగతికి తోడ్పాటు




2025
International Year of Cooperatives
Cooperatives Build a Better World





## *अल्पानाम् अपि वस्तूनाम्, संहतिः कार्य साधिका।।*

*అంటే- "స్వల్ప అంశాలు.. స్వల్ప వనరులు.. సమీకృతమైతే అద్భుత ఫలితాలు సాధించగలవు" అని అర్థం. భారత సహకార సంఘాలలో ఆధునిక రూపం దాల్చిన ప్రాచీన వ్యవస్థ ప్రాధాన్యాన్ని మన ఇతిహాసాల్లోని ఈ శ్లోకం ప్రతిబింబిస్తుంది. ప్రపంచ సహకార సంఘాల్లో నాలుగో వంతు భారత్‌లోనే ఉండగా, గ్రామీణ జనాభాలో దాదాపు మూడింట ఒక వంతు తమ సామాజిక-ఆర్థిక అవసరాల కోసం వాటితో ప్రత్యక్షంగా ముడిపడి ఉన్నారు. భారతీయ సంస్కృతితో దశాబ్దాలుగా ప్రత్యేక అవినాభావ సంబంధంగల సహకార రంగంలో కేంద్ర ప్రభుత్వం కొన్నేళ్లుగా సమూల మార్పులు చేస్తూ దానికి నవ్యోత్తేజమిచ్చింది. ఫలితంగా, నేడు దేశ వృద్ధికి కీలక చోదకంగా మారిన సహకార ఆధారిత ఆర్థిక విధానం మనను 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యం వైపు నడిపిస్తుంది.*



**అంతర్జాతీయ సహకార సంవత్సరం (ఐవైసీ) 2025 ముగియనున్న తరుణంలో- రెండు భారతీయ సహకార సంస్థలు- 'అమూల్, ఇఫ్కో' ప్రపంచంలోని 10 అగ్రశ్రేణి సంస్థల జాబితాలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయనే వాస్తవానికన్నా మనం గర్వించదగిన సందర్భం మరేముంటుంది. త్రిభువన్ దాస్ పటేల్ నాయకత్వాన 1946 డిసెంబరు 14న 'అమూల్' సంస్థ ఊపిరి పోసుకుంది. ఈ అద్భుత విజయాల నేపథ్యంలో 2047 నాటికి వికసిత భారత్ స్వప్న సాకారం దిశగా విధానపరమైన సంస్కరణలు, కార్యక్రమాలతో సహకార ఉద్యమాన్ని కేంద్ర ప్రభుత్వం సంస్థాగతీకరించిన తీరును అవలోకిద్దాం.**



## *భారతదేశం గర్వించదగిన క్షణం!*

**"ప్రపంచంలోని పది అగ్రశ్రేణి సహకార సంస్థలలో తొలి రెండు స్థానాలను కైవసం చేసుకున్న 'అమూల్, ఇఫ్కో' సంస్థలకు హృదయపూర్వక అభినందనలు. ఇది అమూల్‌తో ముడిపడిన లక్షలాది మహిళలతోపాటు 'ఇఫ్కో' ప్రగతికి తోడ్పడే రైతుల నిరంతర అంకిత భావానికి దక్కిన గౌరవం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వాన సాధికారత, స్వావలంబనకు ప్రపంచ నమూనాగా రూపాంతరం చెందుతున్న సహకార సంస్థల అపార సామర్థ్యానికి ఇదే నిదర్శనం."**

**కేంద్ర సహకార శాఖ తొలి మంత్రిగా సహకార సంస్థలకు కొత్త ఊపిరులూదిన అమిత్ షా నవంబరు 4న పంపిన సందేశమిది. సహకార వ్యవస్థ భారతీయ సంస్కృతీ సారం... ఇది సహకారంపై ప్రాథమిక భారతీయ తత్త్వ విస్తృతిని చాటే దృక్కోణం... సమూహ శక్తికి అద్భుత ప్రతీక... ఆమూలాగ్రం భారతీయత నిండిన జీవనశైలీ సాక్షాత్కారం... 'సహకారంతో సౌభాగ్యం' సిద్ధించే తేజోమంత్రం. నేడు భారత్ సాధించిన ఈ రెండు విజయాలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్ప సాకారానికి సంకేతాలు. గత ఏడాది ఫిబ్రవరి 22న 'అమూల్' సంస్థ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ- "అమూల్ నేడు ప్రపంచంలో 8వ అతిపెద్ద పాడిపరిశ్రమ సంస్థ. వీలైనంత త్వరగా మీరు దీన్ని ప్రపంచ అగ్రశ్రేణి సంస్థగా రూపుదిద్దాలి" అని తన ఆకాంక్షను ప్రకటించారు. అలాగే, "ఈ కృషిలో అనుక్షణం మీకు అండగా నిలుస్తామని హామీ ఇస్తున్నాను" అంటూ ఆత్మవిశ్వాసం నింపారు. కేవలం కొన్నేళ్ల కిందట ఏర్పడిన సహకార మంత్రిత్వ శాఖ దేశ సహకార రంగానికి కొత్త దిశను నిర్దేశించిన నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ ఆకాంక్ష రెండేళ్ల వ్యవధిలోనే నెరవేరింది. రెండు భారతీయ సహకార సంఘాలు అంతర్జాతీయ స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలను అలంకరించాయి. ఈ విజయాన్ని ప్రశంసిస్తూ- "అమూల్, ఇఫ్కో సంస్థలకు అభినందనలు. భారత సహకార రంగం అత్యంత శక్తిమంతమైనదేగాక లక్షలాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపింది. ఈ రంగాన్ని మరింత ప్రోత్సహించే దిశగా మా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.**

### ఈ అద్భుత విజయాలను ఇప్పుడు సోదాహరణంగా అర్థం చేసుకుందాం...

దేశంలో శ్వేత విప్లవానికి అమూల్ నాంది పలికింది. ఈ సంస్థ నేడు 36 లక్షల మంది రైతులు, 18,000 గ్రామ కమిటీలు, 18 జిల్లా సంఘాల నెట్‌వర్క్ ద్వారా దేశవ్యాప్తంగా నిత్యం 3.5 కోట్ల లీటర్ల పాలను సేకరిస్తోంది. ఈ క్రమంలో 2024-25లో అమూల్ వార్షిక వ్యాపార పరిమాణం (టర్నోవర్) ₹90,000 కోట్లు దాటిందంటే- 65 శాతం మహిళల భాగస్వామ్యం సహా 36 లక్షల మంది రైతుల స్వల్ప వాటా ధనంతో అనేక ఏళ్లుగా ఇంత భారీ సహకార సంస్థను విజయవంతంగా నిర్వహిస్తున్నారని స్పష్టమవుతుంది.దేశంలోని

## సహకారంతో సౌభాగ్యం

### జాతీయ సహకార విధానం-2025

- సహకార రంగాన్ని వేగంగా, సమగ్రంగా, క్రమబద్ధంగా పురోగమనం వైపు నడిపించే ప్రణాళిక.
- లక్ష్యం: గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం సహా యువతరానికి భాగస్వామ్యం.

**50** **కోట్లమంది ప్రజలు గత పదేళ్ల వ్యవధిలో సహకార చట్రంలో భాగస్వాములై, తమవంతు ఆర్థిక సహకారాన్ని మూడు రెట్లు పెంచారు.**

- ప్రతి జిల్లాలో బహుళార్థసాధక 'పీఏసీఎస్' ప్రాతిపదికన ఒక ఆదర్శ సహకార గ్రామం.
- పాల సహకార సంఘాల ద్వారా 'శ్వేత విప్లవం 2.0'... మహిళా సాధికారత, ఉపాధికి ప్రోత్సాహం.
- పప్పుధాన్యాలు, నూనెగింజలు, మొక్కజొన్న, ముతక ధాన్యాల ఉత్పత్తి పెంపు ద్వారా ఆహార స్వయం సమృద్ధికి ప్రోత్సాహం.

**పదేళ్లలో లక్ష్యాలు**

| 6 | 16 | 82 |
|---|---|---|
| కార్యక్రమ మూలస్తంభాలు | సాధించాల్సిన లక్ష్యాలు | వ్యూహాలు |



## గ్రామీణుల.. పేద రైతుల జీవితాల్లో ప్రగతిశీల మార్పులు

- దేశంలోని పేద రైతులు, గ్రామీణుల జీవన రూపాంతరీకరణకు కేంద్ర సహకార మంత్రిత్వశాఖ కృషి చేస్తోంది.
- సేంద్రియ గోధుమ పండించే రైతులు ఎగుమతి సొసైటీ ద్వారా గణనీయ స్థాయిలో హెచ్చుధర పొందగలుగుతున్నారు.
- ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (పీఏసీఎస్)ను ఇప్పుడు సార్వత్రిక సేవా కేంద్రాలు, సూక్ష్మ ఏటీఎంలు, ఇంటింటికీ కొళాయి, బ్యాంకు మిత్ర సహా 25 ఇతర కార్యక్రమాలతో అనుసంధానించారు.
- 'పీఏసీఎస్'ల నియమనిబంధనల సవరణ అనంతరం దేశంలోని జిల్లా సహకార బ్యాంకుల ఇన్‌స్పెక్టర్లకు శిక్షణ పూర్తయింది.
- జనౌషధి కేంద్రం సేవలందించే 'పీఏసీఎస్'లు తక్కువ ధరతో మందుల లభ్యతపై అవగాహన

## సహకార సంఘాలకు కేంద్ర ప్రభుత్వ అగ్ర ప్రాధాన్యం

- సహకార సంఘాల కోసం దేశంలో తొలిసారి సమాచార నిధి ఏర్పాటైంది. ఈ భాండాగారంలో 30 విభిన్న రంగాల పరిధిలో 32 కోట్లమంది సభ్యులున్న 8.44 లక్షల సంఘాల సమాచారం లభిస్తుంది.
- దేశంలోని సహకార సంఘాలలో 27 శాతంతో మహారాష్ట్ర అగ్రస్థానంలో ఉండగా, 10 శాతంతో గుజరాత్ తర్వాతి స్థానంలో నిలిచింది.
- మొత్తం సహకార సంఘాల్లో గృహ నిర్మాణ రంగంలోనివి 23 శాతం కాగా, పాల సంఘాలు 18 శాతం, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు 13 శాతంగా ఉన్నాయి.

**157%**

**జమ్ముకశ్మీర్‌లో సహకార సంఘాల పెరుగుదల... 2021 నాటికి 4,098 కాగా, ప్రస్తుతం 10,535 సంఘాలున్నాయి.**

*భారత జనాభాలో 20 శాతానికిపైగా ఏదో ఒక రూపంలో సహకార ఉద్యమంలో భాగస్వాములు కాగా, ప్రపంచ సగటు 12 శాతం మాత్రమే కావడం గమనార్హం.*



సహకార సంఘాల అపార సామర్థ్యానికి ఇదొక నిదర్శనం. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'అమూల్' గురించి మాట్లాడుతూ– "దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక అనేక బ్రాండ్లు మార్కెట్ ప్రవేశం చేశాయి. కానీ, వాటిలో 'అమూల్' సంస్థకు దీటైనది ఒక్కటీ లేదు. మన పశుపోషకుల శక్తిసామర్థ్యాలకు ఈ సంస్థ ఓ ప్రతీకగా రూపొందింది. అమూల్ అంటే నమ్మకం... అమూల్ అంటే అభివృద్ధి... అమూల్ అంటే జన భాగస్వామ్యం... అమూల్ అంటే రైతుల సాధికారత... అమూల్ అంటే కాలంతో ఆధునికత సమ్మేళనం... అమూల్ అంటే స్వయంసమృద్ధ భారత్‌కు స్ఫూర్తి... అమూల్ అంటే భారీ స్వప్నాలు... సంకల్పాలు... అన్నిటినీ మించి ఘన విజయాలు" అని అభివర్ణించారు.

అదేవిధంగా 'ఇఫ్కో' ₹41,000 కోట్ల వార్షిక వ్యాపార పరిమాణంతో ₹3,000 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదొక బహుళ–రాష్ట్ర సహకార సంఘం. ఇందులో దేశంలోని 35,000 సహకార సంఘాలకు

# పారదర్శకతగల బహుళార్థసాధక.. బహుముఖ కార్యకలాపాల సంస్థలుగా 'పీఏసీఎస్'లకు కొత్త రూపు

**దేశంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలతో 13 కోట్ల మందికిపైగా రైతు సభ్యులు ముడిపడి ఉన్నారు. ఈ నేపథ్యంలో 'పీఏసీఎస్'లను పారదర్శకతగల బహుళార్థసాధక, బహుముఖ కార్యకలాపాల సంస్థలుగా మార్చడం కోసం నియమనిబంధనల ముసాయిదా రూపొందింది. మహిళలు, షెడ్యూల్డు కులాలు-తెగలకు ప్రాతినిధ్యం ద్వారా 'పీఏసీఎస్'లలో సభ్యత్వాన్ని సార్వజనీనం, విస్తృతం చేశారు. అలాగే 25 రకాల ఆర్థిక కార్యకలాపాల అనుసంధానంతో వీటిని బహుళ సేవా కేంద్రాలుగా మారుస్తున్నారు. వీటి ద్వారా 300కు పైగా ప్రభుత్వ పథకాలు-సేవలు ప్రజలకు అందుతాయి.**

**ఇప్పటిదాకా 32 రాష్ట్రాలు-కేంద్రపాలిత ప్రాంతాలు నిబంధనల ముసాయిదాను**

## కంప్యూటరీకరణతో 'పీఏసీఎస్'లకు సాధికారత

**₹2,925** కోట్ల విలువైన కంప్యూటరీకరణ ప్రాజెక్టుకు ఆమోదం

**73,493** 'పీఏసీఎస్' ప్రాజెక్టులకు ఆమోదముద్ర... వీటిలో 60,000 ఇప్పటికే పని ప్రారంభించగా, 30 రాష్ట్రాలు-కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలు హార్డ్‌వేర్ కొనుగోలు ప్రక్రియను పూర్తిచేశాయి.



## సహకారం పరిధిలోకి పంచాయతీలు... గ్రామాలు

దేశంలోని పంచాయతీలను, గ్రామాలను సహకార సంస్థల పరిధిలోకి తెచ్చే దిశగా కొత్త 'పీఏసీఎస్', పాడి, మత్స్య సహకార సంఘాల ఏర్పాటు ప్రణాళిక అమలు మొదలైంది. ఈ పథకాన్ని 2023 ఫిబ్రవరి 15న ప్రారంభించగా- దీనికింద 2025 ఆగస్టు 15 వరకూ 24,417 సంఘాలు నమోదయ్యాయి.

## సహకార రంగంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార నిల్వ పథకం

- ఆహార ధాన్యాల వృథా నివారణ, రవాణా వ్యయం తగ్గింపు లక్ష్యంగా వివిధ కార్యక్రమాలు-పథకాలను ఏకీకృతం చేస్తూ 'పీఏసీఎస్'ల స్థాయిలో ఆహార నిల్వ గిడ్డంగులు, పరికరాలను అద్దెకిచ్చే కేంద్రాలు, ప్రాథమిక శుద్ధి యూనిట్లు, ఇతర వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టును ప్రభుత్వం ఆమోదించింది.
- ఈ ప్రయోగాత్మక ప్రాజెక్టు కింద 11 రాష్ట్రాల్లోని 11 'పీఏసీఎస్'ల పరిధిలో గిడ్డంగుల నిర్మాణం పూర్తికాగా, దీన్ని మరింత విస్తరిస్తూ గిడ్డంగుల నిర్మాణం కోసం మరో 500కుపైగా 'పీఏసీఎస్'లను ఎంపిక చేశారు.
- దేశంలోని 225 'పీఏసీఎస్'ల పరిధిలో నిర్మించే గిడ్డంగులకు అద్దె చెల్లింపుపై రాష్ట్ర ప్రభుత్వాలు, 'ఎన్‌సీసీఎఫ్', నాఫెడ్ హామీ ఇచ్చాయి. మరో 129 'పీఏసీఎస్'ల పరిధిలో నిర్మాణం మొదలు కాగా, 65 పూర్తయ్యాయి.
- ఆర్థిక గిట్టుబాటు మెరుగుదల దిశగా నిర్మాణ వ్యయంతోపాటు సబ్సిడీల తగ్గింపు నిమిత్తం వ్యవసాయ మార్కెటింగ్ మౌలిక సదుపాయాల (ఏఎంఐ) కల్పన పథకానికి స్వల్ప సవరణలు చేశారు.

సభ్యత్వం ఉండగా, వీటిలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పీఏసీఎస్), మార్కెటింగ్ సంబంధిత సంఘాల సంఖ్యే ఎక్కువ. ఈ సంఘాల ద్వారా 5 కోట్ల మందికిపైగా రైతులు 'ఇఫ్కో' సభ్యత్వం స్వీకరించగా, దేశంలో హరిత విప్లవానికి ఈ సంస్థ మూలస్తంభంగా నిలిచింది. ఈ మేరకు 93 లక్షల టన్నుల యూరియా, 'డీఏపీ' ఎరువులను ఉత్పత్తి చేస్తోంది. ఇఫ్కోలో తయారయ్యే నానో యూరియా, నానో 'డీఏపీ' ఎరువులు ఇప్పుడు బ్రెజిల్, ఓమన్, అమెరికా, జోర్డాన్‌లతోపాటు 65 దేశాలకు ఎగుమతి అవుతున్నాయి.

'అమూల్, ఇఫ్కో' సంస్థలకు అంతర్జాతీయ సహకార కూటమి (ఐసీఏ) ప్రపంచ ప్రథమ, ద్వితీయ ర్యాంకులు ప్రకటించింది. సహకార భావన, సంస్కృతి భారత్‌లో నేటికీ సజీవంగా, శక్తిమంతంగా ఉన్నాయని ఈ ఘనత రుజువు చేస్తోంది. ఇక 'ఎంట్రప్రెన్యూరియల్ కో-ఆపరేటివ్ అవార్డు' విభాగం కింద కేరళ రాష్ట్రంలోని 'ఉరుళుంగళ్ లేబర్ కాంట్రాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్' 2023లో 'ఆసియా

## సార్వత్రిక సేవా కేంద్రాలుగా 'పీఏసీఎస్'లు

**గ్రామీణ స్థాయిలో 'పీఏసీఎస్'ల విస్తృతిని పరిగణనలోకి తీసుకుంటూ బ్యాంకింగ్, బీమా, ఆధార్ నమోదు, ఆరోగ్య సేవలు, పాన్ కార్డ్ సేవలు, రైలు-బస్సు-విమాన టికెట్ల బుకింగ్ వగైరా 300కుపైగా సేవలను వాటిద్వారా అందించే దిశగా బహుళ-మంత్రిత్వ, బహుళ-సంస్థల ఒప్పందం కుదిరింది. దీనికింద 2025 నవంబరు 10 నాటికి దేశంలోని 50,355 సంఘాలు గ్రామీణ జనాభాకు సార్వత్రిక సేవా కేంద్రం సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చాయి.**

- దేశవ్యాప్తంగా 1,863 రైతు ఉత్పత్తిదారు సంస్థలు (ఎఫ్‌పీఓ) 'పీఏసీఎస్'లలో నమోదు చేసుకున్నాయి. దీనివల్ల రైతులకు మార్కెట్ అనుసంధానంతోపాటు పంటలకు గిట్టుబాటు ధర లభిస్తుందన్న భరోసా ఉంటుంది.
- పెట్రోలు, డీజిల్ చిల్లర విక్రయ కేంద్రాల మంజూరులో 'పీఏసీఎస్'లను ప్రాధాన్య జాబితాలో చేర్చారు. దీంతో 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలో 393 సంఘాలు దరఖాస్తు చేశాయి. ఇప్పటికే టోకు విక్రయ పంపులుగల 'పీఏసీఎస్'లకు వాటిని చిల్లర విక్రయ కేంద్రాలుగా మార్చుకునే అవకాశం కల్పించారు.
- 'పీఏసీఎస్'లకు వంటగ్యాస్ పంపిణీదారు వ్యాపార దరఖాస్తుకూ ప్రభుత్వం అనుమతించింది.
- గ్రామీణ ప్రాంతాల్లో 'పీఏసీఎస్'లకు కొళాయి నీటి సరఫరా కార్యకలాపాలు, నిర్వహణ వెసులుబాటు కూడా కల్పించగా, ఇందుకోసం 539 సంఘాలను ఎంపిక చేశారు.
- 'పీఎం కుసుమ్ యోజన', 'పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' (పీఎం-ఎస్‌జీఎంబీవై) లను కూడా 'పీఏసీఎస్'లతో అనుసంధానించారు. 'పీఎం-ఎస్‌జీఎంబీవై' అమలు కోసం ప్రస్తుతం 100 నగరాలను ఎంపిక చేశారు.

**36,592**

**'పీఏసీఎస్'లు నేడు ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు (పీఎంకేఎస్‌కే)గానూ పనిచేస్తూ, రైతులకు ఎరువులు-ఇతర సేవల సౌలభ్యం కల్పిస్తున్నాయి.**



### వ్యవస్థీకృత సహకార సంఘ సభ్యత్వం కోసం 20 లక్షల మంది పాడి రైతులకు అవకాశం

**కేంద్ర హోం-సహకార శాఖల మంత్రి అమిత్ షా 2025 జూలైలో ₹200 కోట్ల ప్రారంభ మూలధనంతో 'సర్దార్ పటేల్ కో-ఆపరేటివ్ డైరీ ఫెడరేషన్ లిమిటెడ్' పేరిట బహుళ-రాష్ట్ర సహకార సంస్థను ప్రారంభించారు. ఇందులో 20 రాష్ట్రాల్లోని 20 వేల గ్రామాల నుంచి 20 లక్షల మందికిపైగా పాడి రైతులు సభ్యులుగా చేరే అవకాశం లభిస్తుంది. రైతుల నుంచి పాల సేకరణకు ఈ సమాఖ్య హామీ ఇస్తుంది. దీంతోపాటు మెరుగైన పశువైద్య సంరక్షణ, పశుపోషణ, ఆధునిక పాడి సాంకేతిక పరిజ్ఞానం వంటి ప్రయోజనాలను కూడా వారు పొందవచ్చు. మరోవైపు విస్తృత శీతల నిల్వ మౌలిక సదుపాయాలు, శీతల గిడ్డంగులు, సమర్థ శుద్ధి సంస్థలలో పెట్టుబడుల వల్ల నాణ్యత ప్రమాణాలు మరింత మెరుగవుతాయి. ఈ చర్యలతో సురక్షిత, పరిశుభ్ర పాల ఉత్పత్తుల డిమాండ్ తీరుతుంది.**




పసిఫిక్ కో–ఆపరేటివ్ ఎక్సలెన్స్' పురస్కారం అందుకోవడం విశేషం.

ఇలా ఏకరవు పెడుతూపోతే– శక్తిమంతమైన, స్ఫూర్తిదాయక సహకార సంస్థల విజయగాథలకు అంతమే ఉండదు.

జాతీయంగా, అంతర్జాతీయంగా ఈ సంఘాలకుగల ప్రాచుర్యాన్ని సంబంధిత గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా నేడు 30 రంగాల పరిధిలోని 8,00,000కు పైగా సహకార సంఘాల్లో 30 కోట్ల మందికిపైగా సభ్యులున్నారు. అంటే– దేశంలోని ప్రతి ఐదో వ్యక్తి ఏదో ఒక సహకార సంస్థతో ముడిపడి ఉన్నారు. ఆ మేరకు పేద, అణగారిన వర్గాల ముందంజకు సహకార సంస్థలు ఉపకరణంగా రూపొందాయి. ఒక విధంగా ఈ సంస్థలు దేశంలోని ప్రతి కుటుంబంతోనూ ఏదో ఒక రకంగా ముడిపడి ఉన్నాయి. దాదాపు 91 శాతం గ్రామాలు సహకార సంస్థల ద్వారా వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, స్వయం ఉపాధి కార్యకలాపాలు నిర్వహిస్తూ దేశ పురోగతికి దోహదం చేస్తున్నాయి. తద్వారా బలోపేతం అవుతున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ స్వయం

# సహకార సంస్థలు

## సహకారంతో సౌభాగ్యానికి ఉత్తేజం

**సహకార ఉద్యమ బలోపేతం లక్ష్యంగా మంత్రిత్వ శాఖ 100కుపైగా కార్యక్రమాలను ప్రారంభించింది. మరోవైపు ఈ ఏడాది జూలై 6న జాతీయ సహకార విధానం-2025ను అమలులోకి తెచ్చింది. 'సహకారంతో సౌభాగ్యం' మంత్రాన్ని మరింతగా ఆచరణలోకి తెస్తూ అనేక పథకాలు, కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆదాయపు పన్ను, వస్తుసేవల పన్ను సహా అనేక పన్ను రాయితీలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.**

*దేశంలో నేడు 8.44 లక్షలకుపైగా సహకార సంస్థలు చురుగ్గా పనిచేస్తున్నాయి. దేశవ్యాప్తంగా వీటిలో సుమారు 32 కోట్ల మంది ప్రత్యక్ష-పరోక్ష భాగస్వాములు కాగా, రైతులలో దాదాపు 94 శాతం ఏదో ఒక రూపంలో సహకార సంఘాలతో ముడిపడి ఉన్నారు.*

**₹1 కోటి నుంచి ₹10 కోట్ల మధ్య వార్షికాదాయంగల సహకార సంఘాలపై పన్ను 12 శాతం నుంచి 7 శాతానికి తగ్గిన ఫలితంగా పన్ను భారం నుంచి వాటికి ఉపశమనం లభించింది.**

- సహకార సంఘాలు ₹2 లక్షల వరకు నిర్వహించే నగదు లావాదేవీలను ఆదాయపు పన్ను జరిమానా నుంచి మినహాయించారు. అలాగే 'పీఏసీఎస్'లతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార-గ్రామీణాభివృద్ధి బ్యాంకుల ద్వారా నగదు డిపాజిట్లు, చెల్లింపుల పరిమితిని ₹20,000 నుంచి ₹2 లక్షలకు పెంచారు.




- తయారీ రంగంలోని కొత్త సహకార సంఘాలపై లోగడ 30 శాతం పన్ను విధిస్తుండగా, దాన్ని 15 శాతానికి తగ్గించారు.
- సహకార సంఘాలకు కనీస ప్రత్యామ్నాయ పన్నును కూడా 18.5 శాతం నుంచి 12 శాతానికి తగ్గించారు.
- చెరకు రైతులకు అధిక ధర లేదా 2016 ఏప్రిల్ నుంచి రాష్ట్ర సలహా ధర (ఎస్ఏపీ) చెల్లించే సహకార చక్కెర కర్మాగారాలు ఎలాంటి అదనపు పన్ను చెల్లించనక్కర్లేదు.
- మొలాసిస్ విక్రయంపై జీఎస్‌టీ 28 శాతం నుంచి 5 శాతానికి తగ్గింది. దీనివల్ల సహకార చక్కెర కర్మాగారాలు మొలాసిస్‌ను అధిక ధరకు విక్రయించి, సభ్యులకు ఎక్కువ లాభం పంచవచ్చు.
- చెరకు రైతులకు 2016-17 మదింపు సంవత్సరానికి ముందునాటి చెల్లింపులను వ్యయం కింద వాపసు కోరేందుకు సహకార చక్కెర కర్మాగారాలను అనుమతించారు. తద్వారా ₹46,000 కోట్లకు పైగా ఉపశమనం లభిస్తుందని అంచనా. అలాగే, కర్మాగారాల బలోపేతానికి ₹10,000 కోట్లతో రుణ పథకం ప్రారంభమైంది.
- ఇథనాల్ కొనుగోలులో సహకార చక్కెర కర్మాగారాలకు ప్రాధాన్యం ఇచ్చారు. దీంతోపాటు ఇథనాల్ మిశ్రణ కార్యక్రమం కింద కొనుగోళ్లలోనూ ప్రైవేట్ కంపెనీలతో సమాన స్థాయి కల్పించారు.
- సహకార రంగంలో పారదర్శకత, ఉపాధి, స్థిరత్వం పెంపు దిశగా 60కి పైగా విధాన సంస్కరణలను అమలు చేశారు.
- పాడి, మత్స్య సహకార సంస్థలను కూడా కేంద్ర, రాష్ట్ర సహకార

ఉపాధితోపాటు సూక్ష్మ స్థాయి వ్యవస్థాపనలో వృద్ధికి ఊతమిస్తోంది. సామాజిక సార్వజనీనత ఇనుమడిస్తూ ఆవిష్కరణ-పరిశోధన రంగాల్లోనూ కొత్త ప్రమాణాలు నెలకొంటున్నాయి. అంతేకాకుండా సహకార రంగం అంతర్జాతీయంగా 12 శాతానికిపైగా మానవాళిని 30 లక్షల సహకార సంఘాలతో అనుసంధానిస్తోంది. సహకార సంఘాల్లోని 300 అతిపెద్ద సంస్థలు 2,409.41 బిలియన్ డాలర్ల వార్షిక వ్యాపార పరిమాణాన్ని నమోదు చేస్తున్నాయి. ప్రపంచ

**"దేశంలోని సహకార సంస్థలు ఆలోచన నుంచి ఉద్యమం దాకా... ఉద్యమం నుంచి విప్లవం వరకూ... విప్లవం నుంచి సాధికారత దిశగా ప్రయాణించాయి. అంతర్జాతీయ సహకార విస్తృతికి సహకార సంస్థలు నవ్యోత్తేజం కల్పించగలవు."**

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

బ్యాంకుల పరిధిలో 'బ్యాంకు మిత్ర'లుగా నియమించారు. ఇళ్ల వద్దనే ఆర్థిక సేవల లభ్యత దిశగా వారికి సూక్ష్మ 'ఏటీఎం'లు అందజేయగా, ఒక్క గుజరాత్‌లోనే దాదాపు 10,000 దాకా పంపిణీ చేశారు.

- సహకార బ్యాంకుల పరిధిని విస్తరించి, పాడి సహకార సంఘాల సభ్యులకు రుణ పరపతి కోసం 'రూపే', కిసాన్ క్రెడిట్ కార్డులను జారీ చేస్తున్నారు.
- దేశంలోని 1,000 మత్స్య సహకార సంఘాలను 'మత్స్య రైతు ఉత్పత్తిదారు సంస్థలు (ఎఫ్ఎఫ్‌పీఓ)'గా మార్చే ప్రక్రియ ప్రారంభమైంది. ఇందుకోసం సముదాయాధారిత వ్యాపార సంస్థల ద్వారా వ్యాపార ప్రణాళికలు రూపొందుతున్నాయి. మత్స్యకారులకు మార్కెట్ సంధానం, శుద్ధి సదుపాయాల కల్పన లక్ష్యంగా 70 'ఎఫ్ఎఫ్‌పీఓ'లు నమోదయ్యాయి.
- దేశంలోని సహకార సంస్థల కోసం 2025-26 నుంచి 2028-29 వరకు ₹2,000 కోట్ల వ్యయంతో "జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ)కు ఆర్థిక సహాయం" కింద కేంద్ర ప్రభుత్వం ఒక పథకాన్ని ఆమోదించింది. తద్వారా 'ఎన్‌సీడీసీ' నాలుగేళ్లలో సుమారు ₹20,000 కోట్ల మేర బహిరంగ మార్కెట్ రుణ సమీకరణ చేసుకోగలదు. ఈ పథకం కింద పాడి, పశుసంవర్ధక, మత్స్య, చక్కెర, వస్త్ర, ఆహార తయారీ, గిడ్డంగి-శీతల నిల్వ సౌకర్యం, కార్మిక, మహిళా తదితర విభిన్న రంగాల్లోని 13,288 సహకార సంఘాల సభ్యులైన సుమారు 2.9 కోట్ల మందికి ప్రయోజనం లభిస్తుంది.
- సహకార సంస్థలు 'ప్రభుత్వ ఈ-మార్కెటింగ్ పోర్టల్' (జీఈఎం)లో 'కొనుగోలుదారులు'గా నమోదు చేసుకోవడానికి అనుమతి లభించింది. దీనివల్ల ఎంతో ఖర్చుతో కూడుకున్న వస్తుసేవలను మరింత పారదర్శక రీతిలో సుమారు 67 లక్షల మంది విక్రేతల నుంచి అవి కొనుగోలు చేయగలిగాయి. ఈ మేరకు 574కుపైగా సహకార సంఘాలు ఈ పోర్టల్‌లో నమోదు చేసుకున్నాయి.
- సహకార సంస్థల పనితీరు అంచనా, ర్యాంకుల ప్రదానం కోసం 2025 జనవరిలో సహకార ర్యాంకింగ్ చట్రం రూపొందింది. దీని ఆధారంగా జాతీయ సహకార సమాచార నిధి పోర్టల్ 7 కీలక రంగాలకు సంబంధించిన ర్యాంకులను ప్రకటించగలదు.
- బహుళ-రాష్ట్ర సహకార సంఘాలలో పాలన బలోపేతంతోపాటు పారదర్శకత, జవాబుదారీతనం పెంపు, ఎన్నికల ప్రక్రియ మెరుగుదలకు ప్రాధాన్యమిస్తూ బహుళ-రాష్ట్ర సహకార సంఘాల చట్టం-2002ను సవరిస్తూ బహుళ-రాష్ట్ర సహకార సంఘాల (సవరణ) చట్టం-2023 రూపొందించారు.
- సహారా గ్రూప్ పరిధిలో చెల్లుబాటయ్యే 22.56 లక్షల మంది సహకార సంఘాల డిపాజిటర్లకు రూ.4,548 కోట్లకుపైగా మొత్తాన్ని పోర్టల్ ద్వారా పారదర్శక పద్ధతిలో వాపసు చేశారు.

## స్వయం సమృద్ధి బాటలో రైతులు...

**దేశంలో పప్పుధాన్యాల (కంది, మినుము, పెసర) ఉత్పత్తి పెంపు, దిగుమతి పరాధీనత తగ్గింపు లక్ష్యంగా కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ స్వావలంబన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీంతోపాటు ఇథనాల్ మిశ్రమ కార్యక్రమం లక్ష్యాల సాధన కోసం మొక్కజొన్న ఉత్పత్తి పెంపును ప్రోత్సహించే బాధ్యతను 'ఎన్‌సీసీఎఫ్, నాఫెడ్'లకు అప్పగించింది. దీనికింద రైతుల నమోదు కోసం ఈ రెండు సంస్థలు 'ఈ-సంయుక్తి, ఈ-సమృద్ధి' పేరిట రెండు పోర్టళ్లను ప్రారంభించాయి. ఈ వేదికలలో నమోదైన రైతుల నుంచి ఆయా పంటల మొత్తం దిగుబడిని కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)తో ఈ సంస్థలు కొనుగోలు చేస్తాయి. అయితే, 'ఎంఎస్‌పీ'తో పోలిస్తే మార్కెట్ ధర అధికంగా ఉన్నపుడు వారు బహిరంగ మార్కెట్లోనూ విక్రయించి అధిక లాభం పొందే వెసులుబాటు ఉంటుంది. ఇప్పటిదాకా 41.41 లక్షల మందికి పైగా రైతులు 'ఈ-సంయుక్తి' పోర్టల్ కింద, 11.07 లక్షల మంది నాఫెడ్ పోర్టల్ 'ఈ-సమృద్ధి'లోనూ నమోదయ్యారు.**



ఉద్యోగులలో 10 శాతంగాగల 28 కోట్ల మందికి నాణ్యమైన ఉపాధి, పని అవకాశాల కల్పన ద్వారా సుస్థిర ఆర్థికాభివృద్ధికి ఈ సంఘాలు తోడ్పడుతున్నాయి.

సహకార సంస్థల ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం "మెరుగైన ప్రపంచ రూపకల్పన కోసం సహకార సంస్థలు" ఇతివృత్తంగా 2025ను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించింది.

సహకార సంస్థలు కొన్ని దశాబ్దాలుగా భారతీయ సంస్కృతిలో ముందు వరుసన నిలిచాయన్నది వాస్తవం. ఇది భారత సాలోచనాత్మక దృక్కోణం... సహకార సంస్థలు భారతీయ సంస్కృతీ సారం... సహకార సంస్థల దృక్కోణానికి భారత్ వెన్నుదన్నుగా నిలిచి, ప్రపంచవ్యాప్తంగా వాటిని ప్రోత్సహించింది. సహకార సంస్థలు నేడు ప్రపంచానికి ఓ ఆదర్శం... కానీ, భారత్ విషయంలో అవి సంస్కృతికి, జీవనశైలికి మూలస్తంభాలు. వ్యక్తిగత బలాన్ని సమష్టి సామాజిక సామర్థ్యంగా

# శ్వేత విప్లవం 2.0...

## భారత గ్రామీణ రూపాంతరీకరణలో కొత్త అధ్యాయం

**దేశంలో ఇప్పటికీ సహకార సంస్థల ఉనికి కానరాని ప్రాంతాలకు సహకారోద్యమ స్ఫూర్తిని విస్తరింపజేస్తూ పాడి సహకార సంస్థలను రైతులకు చేరు చేయాలన్నది శ్వేత విప్లవం 2.0 లక్ష్యం. ఈ సంఘాలలో సభ్యత్వం ద్వారా రైతులకు మెరుగైన పాడి మార్కెట్ సౌలభ్యం కలుగుతుంది. ఈ మేరకు సహకార సంఘాల పరిధి విస్తరణ సహా పాల సేకరణ 50 శాతం పెంపు, గ్రామీణ ప్రాంతాల్లో కొత్త ఉపాధి అవకాశాల సృష్టి, మహిళలకు ఆర్థిక సాధికారత కల్పన వంటి లక్ష్యాలు శ్వేత విప్లవం 2.0 ముందున్నాయి. ఈ దిశగా ప్రామాణిక నిర్వహణ ప్రక్రియ (ఎస్ఓపీ)ను కేంద్ర హోం-సహకార శాఖల మంత్రి అమిత్ షా ఆవిష్కరించారు.**

**16,322** సహకార పాల సంఘాలు ఇప్పటివరకూ నమోదయ్యాయి.



## 'వ్యర్థం నుంచి అర్థం' ద్వారా పాడి రంగం రూపాంతరీకరణ కార్యక్రమం

**పాడి రంగంలో... పర్యావరణ పరిరక్షణ, వనరుల పునర్వినియోగం, రైతు ఆదాయంలో సుస్థిర వృద్ధికి భరోసా ఇచ్చే ప్రగతి విధాన రూపకల్పన శ్వేత విప్లవం 2.0 కీలక లక్ష్యం. దీనికి అనుగుణంగా పాడి రంగంలో స్థిరత్వాన్ని, వర్తుల వ్యవస్థను ప్రోత్సహించే చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పాడి విలువ శ్రేణిలో వాతావరణ హిత పద్ధతుల అనుసరణ, వనరుల సమర్థ వినియోగానికి ప్రోత్సాహం, పునరుత్పాదక వనరులతో స్వల్ప ఉద్గార-ఆదాయ సృష్టి వ్యవస్థ రూపకల్పన వంటి చర్యలు చేపట్టింది. తదనుగుణంగా కింద పేర్కొన్న మూడు రకాల బహుళ-రాష్ట్ర సహకార సంఘాలు ఏర్పాటవుతాయి:**

- పశుదాణా ఉత్పత్తి, వ్యాధి నియంత్రణ, కృత్రిమ గర్భధారణ.
- ఆవులు, గేదెల విసర్జకాల నిర్వహణ.
- మృత పశువుల చర్మం, ఎముకలు, కొమ్ముల నిర్వహణ.

మార్చే శక్తి కారకాలుగా అవి రూపొందాయి. భారతీయ సమాజ మూలాల్లో సహకారం లోతుగా పాదుకున్న దృక్పథం. సామాజిక, ఆర్థిక లక్ష్యాల సమష్టి సాధన స్ఫూర్తిని ఇది నిస్సందేహంగా పెంచుతుంది. అయితే, చాలాకాలం నుంచీ ఈ రంగం చెల్లాచెదరై ఏకరూపత లోపించింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో సమాన ప్రగతికి భరోసా ఇస్తూ, సహకార ఉద్యమ బలోపేతంసహా దాని ప్రయోజనాలను ఇంటింటికీ చేర్చడం లక్ష్యంగా 2021లో సహకార మంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా

> "దేశంలోని సహకార సంస్థలు మన పాడి రంగానికే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నవ్యోత్తేజం ఇస్తున్నాయి.
>
> **నరేంద్ర మోదీ,** ప్రధాన మంత్రి




ఏర్పాటైంది. మొత్తం మీద గత 11 సంవత్సరాలుగా గ్రామీణ భారతంలో రోడ్లు, గృహాలు, టెలికమ్యూనికేషన్లు, విద్యుత్తు, మరుగుదొడ్లు, వంటగ్యాస్ వంటి కనీస భౌతిక మౌలిక సదుపాయాల రీత్యా అసాధారణ అభివృద్ధి నమోదైంది. గ్రామీణ భారతం ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఇది మరింత ముందుకు సాగుతోంది. మౌలిక సదుపాయాల కల్పనలో పెరిగిన వేగానికి తగినట్లుగా నేడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత శక్తిమంతం, వ్యవస్థీకృతం చేయడం సహా మార్కెట్‌తో అనుసంధానించాలి. ఆ మేరకు సహకార ఆధారిత ఆర్థిక విధానం భారత్ వృద్ధికి కీలక చోదకంగా మారి, 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనకు దోహదం చేస్తుంది.

## భారత్‌లో సహకారోద్యమం

దేశానికి స్వాతంత్ర్యం రాకముందు గుజరాత్‌లోని ఆనంద్-ఖేడా జిల్లా రైతులు కొందరు ముంబయిలోని 'పోల్సన్' డెయిరీకి పాలు విక్రయించేవారు. కొంతకాలం తర్వాత ధర పెంచాలని వారు డిమాండ్ చేయగా, ఆ సంస్థ పాలు కొనడమే ఆపివేసింది. నిస్సహాయులైన రైతులు త్రిభువన్ దాస్ కిషిభాయ్ పటేల్ నేతృత్వాన సర్దార్ పటేల్ వద్దకు వెళ్లారు. దీనిపై స్పందిస్తూ- "బానిసత్వాన్ని అంగీకరిస్తే, దోపిడీకి గురికాక తప్పదు. ఆ పరిస్థితి రాకూడదంటే, సొంత సహకార సంఘం ఏర్పాటు చేసుకుని, మీరే పాల వ్యాపారం చేసుకోవాలి" అని ఆయన సలహా ఇచ్చారు. దీంతో త్రిభువన్ దాస్ పటేల్ నాయకత్వంలో 1946

> **సహకార వ్యవస్థ ప్రపంచానికి ఒక ఆదర్శం... కానీ, భారత్ విషయంలో సంస్కృతికి, జీవన విధానానికి అదొక మూలస్తంభం. తదనుగుణంగా నేడు ప్రభుత్వాధికారానికి సహకారాన్ని జోడించి దేశ ప్రగతి సాధనకు మేం కృషి చేస్తున్నాం... 'సహకారంతో సౌభాగ్యం' తారకమంత్రంగా ముందడుగు వేస్తున్నాం.**
>
> **నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

డిసెంబరు 14న కొత్త చరిత్ర సృష్టికి పునాది పడింది. ఇప్పుడు 'అమూల్'గా ప్రసిద్ధి పొందిన 'ఖేడా జిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల సంఘం', బాంబే సహకార సంఘాల చట్టం-1925 కింద ఆ రోజున నమోదైంది. అప్పట్లో ఒక చిన్న గ్రామం నుంచి రోజుకు 250 లీటర్ల పాల సేకరణతో తొలి సహకార సంస్థగా ఇది మొలకెత్తింది. అటుపైన 'అమూల్'ను ప్రపంచంలోనే బలమైన సహకార బ్రాండ్‌గా నిలిపే కృషికి త్రిభువన్ దాస్ పటేల్ శ్రీకారం చుట్టారు. సర్దార్ పటేల్ వంటి దిగ్గజ నేత

# సహకార బ్యాంకులు

## ప్రభుత్వ కార్యక్రమాలతో సాధికారత

**కేంద్రంలో సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటైన నాటినుంచి సహకార బ్యాంకుల బలోపేతం దిశగా ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ఈ కృషిలో భాగంగా కొత్త శాఖల ప్రారంభం, ఖాతాదారులకు ఇంటి వద్దనే సేవల ప్రదానం, రిజర్వు బ్యాంకు (ఆర్‌బిఐ)లో నోడల్ అధికారి నియామకం, గృహ రుణ పరిమితి పెంపు వంటి అనేక చర్యలు చేపట్టారు.**

- పట్టణ సహకార బ్యాంకులు ఇకపై గత ఆర్థిక సంవత్సరం ప్రారంభించిన శాఖల సంఖ్యలో 10 శాతాన్ని 'ఆర్‌బిఐ' అనుమతితో లేదా 5 వరకూ కొత్త శాఖలను తెరవవచ్చు.
- వీటి ద్వారా ఖాతాదారులకు ఇంటి ముంగిటే సేవా ప్రదానానికి 'ఆర్‌బిఐ' అనుమతించింది. ఇకపై ఆ బ్యాంకుల ఖాతాదారుల ఇంటివద్దనే నగదు తీసుకోవచ్చు... జమ చేయవచ్చు. దీంతోపాటు 'కేవైసీ, డిమాండ్ డ్రాఫ్ట్, జీవన ప్రమాణ పత్రం (లైఫ్ సర్టిఫికెట్) వంటి బ్యాంకింగ్ సేవలను కూడా పొందవచ్చు.
- నిర్వహణలో నిబద్ధత, ఉత్తమ ఆర్థిక ప్రమాణల అనుసరణ సహా నిర్దేశిత కనీస డిపాజిట్ నిల్వ నిబంధనలను పాటించే పట్టణ సహకార బ్యాంకులకు 'ఆర్‌బిఐ' షెడ్యూల్-IIలో స్థానం ఇవ్వడం ద్వారా నోటిఫైడ్ హోదా లభిస్తుంది.




పట్టణ సహకార బ్యాంకులకు కార్యకలాపాల రీత్యా సౌలభ్యం కల్పిస్తూ, ప్రాధాన్యరంగ రుణ మంజూరు లక్ష్యాన్ని **75% to 60%** నికి తగ్గించారు.

అలాగే, గృహనిర్మాణ రుణ పరిమితిని (రూ.3 కోట్లదాకా) **10%** నుంచి **25%** నికి తగ్గించారు.

- అధిక రుణ డిమాండ్ తీర్చగలిగేలా ఈ బ్యాంకుల రుణ పరిమితిని రూ.1 కోటి నుంచి రూ.3 కోట్లకు పెంచారు. దీనివల్ల వ్యాపారాల వృద్ధికి ఊతమివ్వడంతోపాటు 'ఎస్‌ఎంఈ' రుణ రంగంలో వాటి పోటీతత్వం ఇనుమడిస్తుంది.



- పట్టణ సహకార బ్యాంకుల కోసం ఒక సాముదాయక సంస్థ ఏర్పాటుకు 'ఆర్‌బిఐ' ఆమోదం తెలిపింది. దీనిద్వారా సుమారు 1,500 బ్యాంకులు తమకు కావాల్సిన సమాచార సాంకేతిక మౌలిక సదుపాయాలు సమకూర్చుకుని, కార్యకలాపాలు నిర్వహించేందుకు మార్గం సుగమమవుతుంది.
- పేరుకుపోయిన రుణ బకాయిల వసూలు కోసం ఇతర బ్యాంకుల తరహాలోనే వాటిని ఏకమొత్తంగా పరిష్కరించుకునేందుకు పట్టణ సహకార బ్యాంకులను ఆర్‌బిఐ అనుమతించింది. దీనివల్ల బోర్డు ఆమోదిత పద్ధతుల్లో రుణగ్రహీతలకు సాంకేతిక రుణ రద్దు, ఇతర సేవలు సహకార బ్యాంకులలో లభిస్తాయి.
- గ్రామీణ సహకార బ్యాంకులలో వ్యక్తిగత గృహ రుణ

స్ఫూర్తితో సహకార సంస్థలకు పునాది వేసినవారిలో త్రిభువన్ దాస్ ఒకరు.ఆయన దార్శనికత ఫలితంగానే నేడు 'అమూల్'గా ప్రాచుర్యంలోకి వచ్చిన 'గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్' ఏర్పడింది.

అమూల్ వార్షిక వ్యాపార పరిమాణం (టర్నోవర్) 2003లో ₹2,882 కోట్లు కాగా, ఆ సంస్థ విక్రయాలు ₹90,000 కోట్లు దాటాయి. అనేక భారీ బహుళజాతి కంపెనీలతో పోలిస్తే ఇది ఎన్నో రెట్లు అధికం. ఇంత భారీ ఉద్యమంలోనూ వాటాదారుల మూలధనం ₹100 దాటలేదు! అంటే- పేద రైతు మహిళలు తలా ₹100 మాత్రమే సమీకరించి ఈ సంస్థను ఏర్పాటు చేశారు. ఇప్పుడు పాలు, పాడి సంబంధిత ఉత్పత్తుల వ్యాపారంలో అమూల్ గ్రూప్ టర్నోవర్ ₹90,000 కోట్లు దాటడం ప్రపంచాన్ని అబ్బురపరుస్తోంది. గుజరాత్ రాష్ట్రంలో ఈ ఒక్క గ్రూప్ ద్వారానే 36 లక్షల మంది మహిళలు స్వయం ఉపాధి పొందుతున్నారు.

దేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలోనే ప్రణాళిక




మంజూరు పరిమితిని రెండున్నర రెట్లు పెంచి ₹75 లక్షలుగా నిర్ణయించారు.

- పట్టణ సహకార బ్యాంకులతో నిరంతర సంధానం కోసం రిజర్వు బ్యాంకులో ఒక నోడల్ అధికారి నియమితులయ్యారు.
- ఆధార్-ఆధారిత చెల్లింపు వ్యవస్థలో సహకార బ్యాంకుల ఏకీకరణ దిశగా లావాదేవీల సంఖ్య ప్రాతిపదికన లైసెన్స్ రుసుమును తగ్గించారు. దీనివల్ల బయోమెట్రిక్స్ ద్వారా ఇంటివద్దనే సభ్యులకు బ్యాంకింగ్ సేవలు లభిస్తాయి..
- పట్టణ సహకార బ్యాంకులు, సహకార రుణపరపతి సంఘాల జాతీయ సమాఖ్య పరిధిలోని బ్యాంకులు, రుణ పరపతి సంఘాల్లో సంస్కరణల కోసం ప్రభుత్వం ఒక కార్యాచరణ బృందాన్ని నియమించగా, అది ఇప్పటికే రెండు నివేదికలు సమర్పించింది.

**వ్యవసాయ (పాడి) సహకార సంస్థలకు ప్రాధాన్య రుణ పరిమితిని పెంచిన రిజర్వు బ్యాంకు**




- ఈ వెసులుబాటు వల్ల సహకార సంఘాలకు మరింత రుణ మద్దతు లభిస్తుంది. తద్వారా వ్యవసాయ మౌలిక సదుపాయాల బలోపేతం సహా గ్రామీణ రుణలభ్యత మరింత పెరుగుతుంది.

సంఘం రూపొందించిన వివిధ పంచవర్ష ప్రణాళికలు సహకార సంఘాలకు పెద్దపీట వేయడంతో సహకారోద్యమం మరింత ఊపందుకుంది. అటుపైన 2002లో కేంద్ర ప్రభుత్వం జాతీయ సహకార విధానాన్ని ప్రకటించింది. సహకార సంఘాల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడటమే ఈ విధానం లక్ష్యం. దీన్ని పటిష్ఠంగా అమలు చేసే కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన కోసం మంత్రుల స్థాయి కార్యాచరణ బృందం ఏర్పాటైంది. రాష్ట్రాల్లో

> **భారత్‌లో ఆర్థిక పురోగమనం మదింపులో స్థూల దేశీయోత్పత్తి, ఉపాధి కల్పన కీలక ప్రామాణికాలు. ఈ రెండింటినీ బలోపేతం చేయడమే కాకుండా గ్రామీణ ఉపాధి అవకాశాల సృష్టి, 'పీఏసీఎస్'ల ఆదాయం పెంపు లక్ష్యంగా ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ధాన్యాల నిల్వ పథకం అమలవుతోంది.**
>
> **అమిత్ షా, కేంద్ర హోం-సహకార శాఖల మంత్రి**

సమాంతర చట్టాలకు బదులు ఈ విధానం కింద ఒకే చట్టం అమలుకు ఈ బృందం సిఫారసు చేసింది. మన జాతీయ సహకార వ్యవస్థను 'రుణ పరపతి, రుణేతర' సంస్థలుగా వర్గీకరించవచ్చు. రుణ పరపతి సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, వినియోగం, మార్కెటింగ్ అవసరాల నిమిత్తం తక్కువ వడ్డీతో రుణాలిస్తాయి. అలాగే వినియోగదారు సహకార సంస్థలు రాయితీ వడ్డీతో రైతుల వినియోగ డిమాండ్‌ను తీరుస్తాయి. మార్కెటింగ్ సంఘాలు వస్తు లావాదేవీలలో దళారులకు తావులేకుండా రైతుకు లాభదాయక ధర లభించేలా భరోసానిస్తాయి. వ్యవసాయ, చిన్న తరహా పరిశ్రమలకు మార్కెటింగ్, ప్రాసెసింగ్, పంపిణీ, సరఫరా సంబంధిత కార్యకలాపాల్లోనూ సహకార సంస్థలు తోడ్పడతాయి.

దేశంలో 8,00,000కుపైగా నమోదిత సహకార సంఘాలు, వాటిలోని 30 కోట్ల మందికిపైగా సభ్యులు వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాల్లో భాగస్వాములుగా ఉన్నారు. ఆ మేరకు ఆర్థికాభివృద్ధిలో సహకార రంగం సదా కీలక పాత్ర పోషిస్తోంది. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థిక ప్రగతితోపాటు సాధికారత కల్పన ద్వారా సౌభాగ్య విస్తృతికి ఈ విధానం దోహదం చేస్తోంది.

## సహకారంతో సౌభాగ్యం మంత్రం ప్రాతిపదికగా సహకార మంత్రిత్వశాఖ ఏర్పాటు

సహకారంతో సౌభాగ్యం మంత్రం ప్రాతిపదికగా 2021 జూలై 6న కేంద్రంలో సహకార మంత్రిత్వ శాఖ ఉనికిలోకి వచ్చింది. ఈ దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన కేంద్ర ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుంది. సహకార రంగం బలోపేతం కోసం పరిపాలన-చట్టబద్ధత-విధానాలతో కూడిన ప్రత్యేక చట్రం

రూపకల్పన దీని లక్ష్యం. దేశంలో సహకార ఆధారిత అభివృద్ధి విధానం అత్యంత సముచితమైనది.

ఇందులో ప్రతి సభ్యుడు తమ బాధ్యతలకు అనుగుణంగా విధులు నిర్వర్తిస్తారు. సహకార సంస్థలకు వ్యాపార సౌలభ్య కల్పన, ప్రక్రియల క్రమబద్ధీకరణ, బహుళ-రాష్ట్ర సహకార సంస్థల రూపకల్పన వగైరాల కోసం ఈ మంత్రిత్వ శాఖ కృషి చేస్తోంది. భారత్‌లో అనాదిగా సహకార ఆర్థిక విధానం విస్తృతంగా అమలవుతోంది. ఆ క్రమంలోనే ఇప్పుడు అమూల్ వంటి ప్రజా ఉద్యమాలు సహకార వ్యవస్థ ప్రయోజనాలను ప్రతి గ్రామానికి, కుటుంబానికి చేరువ చేశాయి. రైతుల ఆదాయం పెంపు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం, గ్రామాలకు స్వావలంబన తదితరాల్లో సహకారోద్యమానిదే కీలక పాత్ర. ఈ నేపథ్యంలో సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు ద్వారా సమాజాధారిత అభివృద్ధి భాగస్వామ్యాలపై తన నిబద్ధతను కేంద్ర ప్రభుత్వం చాటుకుంది. "సహకారంతో సౌభాగ్యం" విధానం ద్వారా సహకార సంస్థల బలోపేతం కోసం దీర్ఘకాలిక దృక్పథం, పరిపాలన సంస్కరణలు చేపట్టడంతో ఈ రంగంలో ప్రగతిశీల మార్పులు వచ్చాయి.

### సహకార రంగం: నాడు... నేడు

సహకార సంస్థల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ అవసరమని దేశంలోని రైతులు, గ్రామీణ ప్రజానీకం, సహకారోద్యమ నాయకులు ఏడు దశాబ్దాల నుంచీ డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఎట్టకేలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీన్ని నెరవేర్చారు. దాదాపు 70 ఏళ్లుగా ఈ రంగంపై తగిన శ్రద్ధ కరవైన పరిస్థితుల నడుమ మంత్రిత్వ శాఖ ఏర్పాటుతో సహకార సంస్థల ప్రగతిలో నూతనాధ్యాయం మొదలైంది. దీనికి అనుగుణంగా దేశం నలుమూలలా సహకారోద్యమం అనూహ్యంగా పురోగమిస్తోంది. ముఖ్యంగా పశ్చిమ, దక్షిణ భారత ప్రాంతాల్లో విస్తృతంగా ఉంది. అయితే, మధ్య భారతంలో ఒక మోస్తరుగా, ఉత్తరాన స్వల్పంగా, తూర్పున బలహీనంగా ఉంది. ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు వల్ల ఈ రంగంపై స్వరూపాత్మకంగా, సంస్థాగతంగా శ్రద్ధ పెరిగింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాలన్నిటి తోడ్పాటుతో ఒక సహకార సమాచార భాండాగారం రూపొందింది. ఈ సమాచారాన్ని ఇప్పుడు దేశంలోని ఏ ప్రాంతంలోనైనా పొందవచ్చు. ఇందులో పాడి పరిశ్రమ, 'పీఏసీఎస్', మార్కెటింగ్, మత్స్య, గృహ నిర్మాణ సహకార సంస్థల సమాచారం కూడా లభ్యమవుతుంది. ఇప్పుడిక దేశంలోని ప్రతి పంచాయతీ పరిధిలో ఒక 'పీఏసీఎస్' ఏర్పాటు లక్ష్యంగా 2,00,000 కొత్త సహకార సంస్థల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయం పూనింది.

ఈ కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'పీఏసీఎస్' విధివిధానాల ముసాయిదాను కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా..




"

**దేశంలో సహకార వ్యవస్థ సుస్థిర ప్రగతికి జాతీయ సహకార విధానం-2025 సమగ్ర ప్రణాళికను రూపొందించింది. క్షేత్రస్థాయిలో సహకారావరణ వ్యవస్థ బలోపేతం దిశగా వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల మధ్య సమన్వయానికి ఇది దోహదం చేస్తుంది. సహకార వ్యవస్థ నేతృత్వాన శ్వేత విప్లవం 2.0 కింద రాబోయే ఐదేళ్లలో పాల సేకరణను మరో 50 శాతం పెంచేందుకు చర్యలు చేపడుతున్నాం.**

అమిత్ షా, కేంద్ర హోం-సహకార శాఖల మంత్రి



# భారత్ టాక్సీ

## దేశంలో తొలి సహకార ఆధారిత ప్రజా రవాణా వేదిక

**'సహకార్ టాక్సీ కో-ఆపరేటివ్ లిమిటెడ్' దేశంలో ఏర్పాటైన తొలి సహకార ప్రజా రవాణా వేదిక. ఇది డ్రైవర్లకు సాధికారత కల్పించడమేగాక ప్రజలకు అందుబాటు ధరతో విశ్వసనీయ రవాణా వ్యవస్థను చేరువ చేస్తుంది. 'సహకార్ టాక్సీ' అనేది సహకారం, పారదర్శకత, భాగస్వామ్య యాజమాన్యం ప్రాతిపదికగా సంప్రదాయ రవాణా సదుపాయ వేదికలకు భిన్నమైన ప్రజా-కేంద్రక విధానం. దేశంలో రవాణా రంగం రూపురేఖలను మార్చివేయడమే "భారత్ టాక్సీ" పేరిట త్వరలో ప్రారంభమయ్యే ఈ వేదిక లక్ష్యం. సహకార చోదిత, పారదర్శక, పౌర ప్రాధాన్య రవాణా సదుపాయ వేదిక ద్వారా రవాణా రంగం రూపాంతరీకరణే ఈ కార్యక్రమ ధ్యేయం. దీన్ని 'ఇఫ్కో, నాఫెడ్, అమూల్, క్రిభ్‌కో, ఎన్‌డీడీబీ, ఎన్‌సీఈఎల్, నాబార్డ్'లతో సంయుక్తంగా 'నేషనల్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' ఏర్పాటు చేస్తోంది.**

*దేశవ్యాప్తంగా... చక్కెర ఉత్పత్తిలో మూడింట ఒక వంతు, ఎరువుల తయారీలో నాలుగో వంతు, వ్యవసాయ రుణాలలో ఐదో వంతు, వరి దిగుబడితోపాటు మత్స్య, పాడి ఉత్పత్తి-పంపిణీలో పదో వంతు చొప్పున సహకార రంగం తనవంతు తోడ్పాటునిస్తోంది.*

ఈశాన్య భారతం నుంచి ద్వారక వరకూ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఆమోదించాయి.ఈ మార్పుతో 25కుపైగా ఆర్థిక కార్యకలాపాలు 'పీఏసీఎస్'లలో ఏకీకృతమయ్యాయి. అలాగే సహకార ఎన్నికల వ్యవస్థ అనుసంధానం సహా అన్ని భాషలలో లభించే ఒక సార్వత్రిక అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ కూడా అందుబాటులోకి వచ్చింది. 'పీఏసీఎస్'లు ఇప్పటిదాకా స్వల్ప-మధ్య-దీర్ఘకాలిక వ్యవసాయ రుణాల మంజూరుకు పరిమితం. అయితే, ఇకమీదట మెరుగైన విత్తనాల పంపిణీ సహా పండ్లు-కూరగాయల సాగు, తేనెటీగల పెంపకంలోనూ అవి భాగస్వాములవుతాయి. మత్స్య, డెయిరీ రంగంలోనూ 'పీఏసీఎస్'లు ఏర్పాటు కానుండగా, పట్టుపురుగుల పెంపకం వంటి ఇతర కార్యకలాపాలను కూడా అవి చేపడతాయి. అంతేకాదు... సార్వత్రిక సేవా కేంద్రాలుగానూ ప్రజలకు అందుబాటులోకి వస్తాయి.

ఈ ప్రణాళిక ప్రకారం దేశంలోని 50,000కుపైగా 'పీఏసీఎస్'లకు సార్వత్రిక సేవా కేంద్రాలుగా స్థాయి పెంచారు. వీటిద్వారా 300కు పైగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సేవలు లభిస్తాయి. జనన-మరణ రిజిస్ట్రేషన్ సహా బస్సు-రైలు-విమాన టికెట్ల బుకింగ్, ఇతరత్రా ధ్రువీకరణ కూడా వీటిద్వారా చేపడతారు. ఇక దేశంలో 36,000 ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు (పీఎంకేవీకే) పనిచేస్తుండగా, వీటి పరిధిలో 4,000కుపైగా ప్రధానమంత్రి జనౌషధి కేంద్రాలు (పీఎంజేఏవై) కూడా ఏర్పాటవుతున్నాయి. మరోవైపు అనేక 'పీఏసీఎస్'లు స్వయంగా పెట్రోల్ పంపులను ప్రారంభిస్తుండగా, వంటగ్యాస్ పంపిణీ కోసం కూడా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. లోగడ ఆహార ధాన్యాల నిల్వ ప్రైవేట్ రంగం దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉండగా, ఇవాళ ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార నిల్వ పథకాన్ని ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. ఈ మేరకు ఎంపిక చేసిన 500 'పీఏసీఎస్'లలో 76 గిడ్డంగుల నిర్మాణం ప్రారంభించగా, 11 ఇప్పటికే పూర్తయ్యాయి. దీంతో 'పీఏసీఎస్'లు కొనుగోలు చేసే వరి, గోధుమలను ఆ గిడ్డంగులలోనే నిల్వచేసి, ఉచిత ఆహార పథకం కింద వాటిద్వారానే అర్హులందరికీ పంపిణీ చేస్తున్నారు.

ఈ కార్యకలాపాల కంప్యూటరీకరణ కోసం 'పీఏసీఎస్'లకు ప్రత్యేక




## మూడు జాతీయ బహుళ-రాష్ట్ర సహకార సంఘాల ద్వారా సౌభాగ్యం

**సహకార, వ్యవసాయ రంగాలతోపాటు రైతు శ్రేయస్సుకు ఊతం లక్ష్యంగా మూడు జాతీయ స్థాయి సహకార సంస్థలు ఏర్పాటయ్యాయి.**

### 1. నేషనల్ కో-ఆపరేటివ్ ఆర్గానిక్స్ లిమిటెడ్

ఇది సేంద్రియ ఉత్పత్తుల సేకరణ, ధ్రువీకరణ, పరీక్ష, కొనుగోలు, ప్రాసెసింగ్, నిల్వ, బ్రాండింగ్, లేబులింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ కార్యకలాపాలకు తోడ్పడుతూ, రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చూస్తుంది.

**7,031**

'పీఏసీఎస్'లు, ఇతర సహకార సంఘాలు ఇందులో సభ్యత్వం స్వీకరించాయి.

దీనికింద "భారత్ ఆర్గానిక్స్" బ్రాండ్‌తో ఉత్పత్తులు మార్కెట్‌లోకి వచ్చాయి. ఈ మేరకు ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతంలో 25 సేంద్రియ ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి.

'భారత్ ఆర్గానిక్స్' ఉత్పత్తులకు సంబంధించి 245కుపైగా పురుగుమందుల జాడను పసిగట్టేందుకు గుర్తింపు పొందిన ప్రయోగశాలలలో పరీక్షించారు.

### 2. నేషనల్ కో-ఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ (ఎన్‌సీఈఎల్)

**రైతుల పండించే ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్‌కు ఎగుమతి చేసే సౌకర్యాలన్నిటినీ ఇది సమకూరుస్తుంది. తద్వారా వచ్చే లాభం మొత్తంగా రైతులకే లభిస్తుంది.**

- 'ఎన్‌సీఈఎల్'లో **9,425** 'పీఏసీఎస్'లు, ఇతర సహకార సంఘాలు సభ్యత్వం స్వీకరించాయి.
- బియ్యం, గోధుమ, మొక్కజొన్న, చక్కెర, ఉల్లి, జీలకర్ర తదితర ₹5,397 కోట్ల విలువైన **13.09** లక్షల టన్నుల వ్యవసాయ ఉత్పత్తులను దీనిద్వారా ఎగుమతి చేశారు.₹5,397

### 3. భారతీయ బీజ్ సహకారి సమితి లిమిటెడ్ (బీబీఎస్ఎస్ఎల్)

**ఇదొక సాముదాయక సంస్థ... 'పీఏసీఎస్'ల ద్వారా ప్రాథమిక, ధ్రువీకృత విత్తనాల ఉత్పత్తి, పరీక్ష, ధ్రువీకరణ, కొనుగోలు, శుద్ధి, నిల్వ, బ్రాండింగ్, లేబులింగ్, ప్యాకేజీ తదితరాల కోసం వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల పరిధిలోని పథకాలు, విధానాలను ఇది వినియోగించుకుంటుంది.**

**అంతేకాకుండా సంప్రదాయక విత్తనాల కోసం చిన్న రైతులతో ఒప్పందాలు కూడా కుదుర్చుకుంటుంది. వీటిద్వారా ఆ రైతులకూ ప్రయోజనం ఉంటుంది.**

**22,995**

**'బీబీఎస్ఎస్ఎల్'లో సభ్యత్వం స్వీకరించిన 'పీఏసీఎస్'లు, ఇతర సహకార సంఘాల సంఖ్య.**

సాఫ్ట్‌వేర్ కూడా సమకూరడంతో లావాదేవీలన్నీ ఆన్‌లైన్ మాధ్యమంలోనే సాగుతున్నాయి. సహకార రంగంలో ఈ విధంగా నవ్య, ఆధునిక విప్లవం వచ్చింది. దేశంలో ఏర్పాటయ్యే 2 లక్షల కొత్త బహుళార్థసాధక 'పీఏసీఎస్'లు దేశ సహకారోద్యమాన్ని సమతూకంతో పునరుజ్జీవింపజేస్తాయి.

ఇక నేడు 550కిపైగా సహకార సంఘాలు 'జీఈఎం'లో నమోదయ్యాయి. సహకార సంఘాలపై ఆదాయపు పన్ను అదనపు రుసుమును 12 నుంచి 7 శాతానికి, 'కనీస ప్రత్యామ్నాయ పన్ను' (ఎంఏటీ)ను 18.5 నుంచి 15 శాతానికి తగ్గించారు. దీంతోపాటు రూ.2 లక్షలకన్నా తక్కువ మొత్తంతో లావాదేవీలను సెక్షన్ '269ఎస్‌టీ' కింద ఆదాయపు పన్ను జరిమానా నుంచి మినహాయించారు. నిర్మాణ కార్యకలాపాల్లోగల సంఘాలపై పన్నును 30 నుంచి 15 శాతానికి తగ్గించారు. 'పీఏసీఎస్'లు, ఇతర సహకార సంఘాల్లో నగదు జమ పరిమితిని రూ.20,000 నుంచి రూ.2 లక్షలకు పెంచారు. అలాగే

మూలంలో పన్ను కోత (టీడీఎస్) మినహాయింపు పరిమితిని రూ.1 కోటి నుంచి రూ.3 కోట్లకు పెంచారు. సహకార రంగ బలోపేతం ఫలితంగా సహారా గ్రూపులో మదుపుదారులు కంపెనీ నుంచి తమ డబ్బును తిరిగి పొందగలుగుతున్నారు. దేశాన్ని సంక్షోభం చుట్టుముట్టినప్పుడల్లా సహకార ఉద్యమం గట్టున పడేసింది. భారతీయ సంస్కృతిలో అనాదిగా పాతుకుపోయిన సహకార స్ఫూర్తి ఫలితంగా సహకార బ్యాంకులు లాభాపేక్ష లేకుండా ప్రజలకు సేవలందిస్తాయి.

సహకార్ టాక్సీ పేరిట దేశవ్యాప్తంగా ఓలా, ఊబర్ సహా సహకార రంగంలో టాక్సీ సేవలు అందుబాటులోకి వస్తాయి. దీనికింద కార్లు, మోటారుసైకిళ్లు, ఆటోరిక్షాలు కూడా నమోదు కావచ్చు. ఈ వేదిక ద్వారా వచ్చే లాభం నేరుగా డ్రైవర్లకే వెళ్తుంది. అన్ని సహకార సంస్థలకూ బీమా రక్షణ కోసం ఏర్పాటు చేసే సంస్థ ప్రైవేట్ రంగంలో అతిపెద్ద బీమా సంస్థగా రూపొందుతుంది.

### సహకార రంగ త్రయం

సహకార సంస్థలను శక్తియుత, విజయవంతమైన వ్యాపార సంస్థలుగా మార్చడానికి సహకార మంత్రిత్వ శాఖ నిబద్ధతతో కృషి చేస్తోంది. ఇందులో భాగంగా సహకార, వ్యవసాయ రంగాలతోపాటు రైతు శ్రేయస్సు లక్ష్యంగా 3 జాతీయ స్థాయి సహకార సంస్థలను ఏర్పాటు చేసింది. వీటిలో 'నేషనల్ కో-ఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్' (ఎన్ఈసీఎల్)తో ఇప్పుడు 8,000కుపైగా 'పీఏసీఎస్'లు అనుసంధానం అయ్యాయి. దీనిద్వారా రైతుల ఉత్పత్తులు ఎగుమతి కావడం ద్వారా వచ్చే లాభం మొత్తం రైతులకే అందుతుంది. అలాగే, 'నేషనల్ కో-ఆపరేటివ్ ఆర్గానిక్ లిమిటెడ్' (ఎన్‌సీఓఎల్) ద్వారా రైతుల నుంచి సేంద్రియ ఉత్పత్తులను కొనుగోలు చేసి, పరీక్షల అనంతరం ప్యాకింగ్ పూర్తిచేసి 'భారత్ బ్రాండ్' కింద మార్కెట్లలో విక్రయిస్తారు. ఈ సంస్థ తోడ్పాటుతో నేడు 5,000 'పీఏసీఎస్'ల ద్వారా జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో రైతులు సేంద్రియ ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. వీటిలో బియ్యం, పిండి, ధాన్యాలు, చిరుధాన్యాలు, చక్కెర, బెల్లం, టీ, కాఫీ, తృణధాన్యాలు, నూనె, తేనె, సుగంధ ద్రవ్యాల పొడులు, డ్రై ఫ్రూట్స్, శనగ పిండి, శనగ పప్పు, మినపప్పు, కిడ్నీ బీన్స్, కంది పప్పు వగైరాలున్నాయి. ఈ సేంద్రియ వస్తువులలో 100 శాతం 'భారత్ బ్రాండ్' కింద వినియోగదారులకు లభిస్తున్నాయి. లోగడ పెద్ద రైతులకు మాత్రమే 'భారతీయ బీజ్ సహకారి సమితి లిమిటెడ్' (బీబీఎస్ఎస్ఎల్)తో సంధానం పరిమితం కాగా, ఇప్పుడు 2.5 ఎకరాల చిన్న కమతాలుగల రైతులు కూడా విత్తనోత్పత్తిలో పాలుపంచుకుంటున్నారు. మొత్తంమీద 20 వేలకుపైగా 'పీఏసీఎస్'ల ద్వారా రైతులు విత్తనోత్పత్తిలో భాగస్వాములయ్యారు.
ఇతర పంటలు పండించడంకన్నా విత్తన సాగుతో లాభాలు రెండున్నర



"

**భారత సహకార రంగం ఎంతో చైతన్యవంతమైనదే కాకుండా అనేక మంది జీవితాల్లో ప్రగతిశీల మార్పులు తెస్తోంది. ప్రపంచంలోని ప్రతి నాలుగో సహకార సంస్థ భారత్‌లోనే ఉండటం గమనార్హం. మన దేశం నేడు మహిళల సారథ్యంలోగల ప్రగతి శకాన్ని చవిచూస్తోంది... ఈ నేపథ్యంలో మేం దీనిపై నిశితంగా దృష్టి సారిస్తున్నాం. సహకార రంగంలో మహిళలు కూడా కీలక పాత్ర పోషిస్తారు.**

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

*అంతర్జాతీయ సహకార సమాఖ్య నిర్వచనం ప్రకారం... "సహకార సంస్థ అంటే- సార్వత్రిక యాజమాన్యం, ప్రజాస్వామ్యబద్ధ నియంత్రణ ద్వారా ఆర్థిక-సామాజిక-సాంస్కృతిక ప్రయోజనాలు పొందడం కోసం స్వచ్ఛందంగా ముందుకొచ్చే వ్యక్తుల సమూహంతో ఏర్పడిన స్వయంపాలిత సంఘం."*

రెట్లు అధికంగా ఉంటాయి. ఇప్పుడు విత్తన సాగులో చిన్న రైతులకూ అవకాశం లభిస్తోంది.

### సహకార రంగం: పెట్టుబడి లేనివారికి వ్యవస్థాపన అవకాశం చూపే మార్గం

పెట్టుబడి లేని వ్యక్తులను వ్యవస్థాపనతో అనుసంధానించేది సహకార రంగం ఒక్కటే. ఆర్థికవేత్తలు చెప్పినట్లుగా- స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఆర్థిక వ్యవస్థకు కీలక సూచీ... 140 కోట్ల జనాభాగల దేశంలో ఉపాధితోపాటు జీడీపీ కూడా ఒక ప్రధాన చోదక శక్తి. కాబట్టి, దేశవ్యాప్తంగా 35,395 కొత్త సహకార సంస్థలు ఏర్పాటు కావడమన్నది మరో ఐదేళ్లలో 2,00,000 బహుళార్థసాధక సహకార సంఘాల స్థాపన లక్ష్యం వైపు సముచిత మార్గమే. భూమి, పెట్టుబడి లేనివారి సౌభాగ్యానికి సహకార రంగం బాటలు వేస్తుందిగనుక భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తిదారుగా అవతరించింది. ఈ మేరకు 2014-15 నాటికి పాల ఉత్పత్తి రోజుకు 140 మిలియన్ టన్నులు కాగా, ఇప్పుడు 240 మిలియన్ టన్నులు దాటింది. మరోవైపు వర్తుల ఆర్థిక వ్యవస్థ వేగంగా రూపుదిద్దుకుంటోంది. ప్రైవేట్ పాల విక్రేతల పశుగణానికి కూడా దాణా సహా టీకాలను సహకార డెయిరీలు సరఫరా చేస్తాయి. అలాగే, పేడతో పశుపోషకులు గ్యాస్ ఉత్పత్తి చేస్తారు. ఒక జంతువు మరణిస్తే దాని చర్మం, ఎముకల విక్రయం ద్వారా రైతుకు అధిక ధర లభించేలా డెయిరీలు, సంఘాలు తోడ్పడతాయి. ఇందుకోసం ₹10,000 కోట్లతో ఇప్పటికే ఒక ప్రాజెక్టు ప్రారంభమైంది. ఇక సహకార రంగం నేతృత్వాన 2024 డిసెంబరు 25న ప్రారంభించిన శ్వేత విప్లవం 2.0 కింద రాబోయే ఐదేళ్లలో పాల సేకరణను మరో 50 శాతం పెంచేందుకు కృషి సాగుతోంది. గడచిన నాలుగేళ్లలో 'పీఏసీఎస్'లు, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, సహకార బ్యాంకులు, చక్కెర సహకార సంస్థలు, పాలన వ్యవస్థల బలోపేతం కోసం సహకార మంత్రిత్వశాఖ అనేక చర్యలు తీసుకుంది. తదనుగుణంగా డిజిటల్ సంస్కరణలు, విధాన మార్పులు, ఆర్థిక సహాయం, సంస్థాగత సామర్థ్య వికాసం సహా 100కుపైగా కార్యక్రమాలను అమలు చేసింది.

ప్రధానమంత్రి మోదీ మార్గనిర్దేశంలో రాష్ట్రాలతో సంయుక్తంగా సహకారోద్యమ బలోపేతం దిశగా కేంద్రం అనేక సార్వజనీన సహకార

#### జాతీయ సహకార అభివృద్ధి సంస్థ

## కార్యకలాపాల విస్తరణ

**జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) తన తన భౌగోళిక పరిధి విస్తరణకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ప్రాంతీయ కార్యాలయం సహా జమ్ముకశ్మీర్, లదాఖ్, సిక్కిం, మణిపూర్, మిజోరం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్‌ల రాష్ట్రాల్లో ఉప కార్యాలయాలను ప్రారంభించింది. 'ఎన్‌సీడీసీ' ద్వారా 2020-21లో పంపిణీ అయిన రుణాలు ₹24,733 కోట్లు కాగా, 2024-25లో ₹95,183 కోట్లకు పెరిగాయి. అయితే, 2014-15లో రుణ పరిమాణం కేవలం ₹5,735.51 కోట్లు మాత్రమే.**



## దేశంలో 30 రకాలకు పైగా సహకార సంఘాలు

దేశవ్యాప్తంగా కొన్నేళ్ల నుంచి సహకార సంఘాల సంఖ్య వేగంగా పెరగడంతో ఇప్పుడు 30 రకాలకు పైగా సంఘాలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. వీటిలో ముఖ్యమైన కొన్ని సంఘాలు... వాటి సంఖ్యను కింది పట్టికలో చూడవచ్చు...

| సంఘం పేరు | సంఖ్య |
|---|---|
| పశుగణం, పౌల్ట్రీ సహకార సంస్థలు | 16,735 |
| మార్కెటింగ్ సహకార సంస్థలు | 9,219 |
| ఇతరత్రా రుణేతర సంఘాలు | 30,623 |
| బహుళార్థసాధక సహకార సంస్థలు | 20,368 |
| ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు | 99,359 |
| రవాణా సహకార సంస్థలు | 4,174 |
| గిరిజన, షెడ్యూల్డు కులాలు/తెగల సహకార సంస్థలు | 1,516 |
| మహిళా సంక్షేమ సహకార సంస్థలు | 25,067 |
| వ్యవసాయ, అనుబంధ రంగాల సహకార సంస్థలు | 27,143 |
| వ్యవసాయ ప్రాసెసింగ్ సహకార సంఘాలు | 22,925 |
| వినియోగదారుల సహకార సంస్థలు | 21,772 |
| రుణ పరపతి-పొదుపు సంఘాలు | 80,331 |
| పాడి సహకార సంస్థలు | 1,43,500 |
| మత్స్య సహకార సంస్థలు | 25,894 |
| చేనేత, జౌళి, నేత కార్మిక సహకార సంస్థలు | 19,613 |
| గృహనిర్మాణ సహకార సంస్థలు | 1,92,147 |
| కార్మిక సహకార సంస్థలు | 44,859 |



**అమూల్ టర్నోవర్ నేడు ₹90,000 కోట్లకు చేరింది. ఈ సంస్థ నుంచి**




**వినియోగదారు ధర నేరుగా 36 లక్షల మంది పాడి రైతులకు చేరుతుంది.**

కార్యక్రమాలను ప్రారంభించింది.

దశాబ్దాల నిర్లక్ష్యం, పాలనాపరంగా లోపభూయిష్ఠ పద్ధతులు పెద్ద సంఖ్యలో 'పీఏసీఎస్'లను ఆర్థికంగా బలహీనపరచి, నిర్వీర్యం చేశాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం వాటి పరిధిని విస్తరించి, ఆర్థికంగా లాభదాయకం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటోంది. సమాజంలో ఆర్థికంగా ఎదగాలనే ఆకాంక్షగల వ్యక్తులను సహకార వ్యవస్థ స్థితిమంతులను చేయడంతోపాటు విస్తృత ప్రధాన స్రవంతి ఆర్థిక వ్యవస్థలో వారిని అంతర్భాగం చేస్తుంది. స్వల్ప లేదా మూలధనం ఏ మాత్రం లేనివారు ఆ స్థితి నుంచి బయటపడటంలో సహకార సంస్థలు శక్తిమంతమైన ఉపకరణాలు కాగలవు. దేశంలో సుసంపన్న సహకార సంప్రదాయం ఉన్నప్పటికీ, స్వాతంత్ర్యానికి ముందు మొదలైన అట్టడుగు పౌరుల ఆర్థిక దుస్థితిని మెరుగుపరిచే కార్యక్రమం ప్రారంభమైంది మాత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలోనే!

### కొత్త జాతీయ సహకార విధానం

దేశంలో 2025 జూలై 24న కొత్త జాతీయ సహకార విధానం-2025 అమలులోకి వచ్చింది. సహకార రంగం క్రమపద్ధతిలో సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు కావాల్సిన ప్రణాళికతోపాటు

## సహకార సంస్థలతో నవతరం పటిష్ఠ అనుసంధానానికి కృషి

**దేశంలో జనాభాలో 32 కోట్లమంది ఏదో ఒక రూపంలో సహకార సంస్థలతో ముడిపడి ఉన్నప్పటికీ, భావితరంతో అనుసంధానం ద్వారా సహకార పునాదిని మరింత పటిష్ఠం చేయాలని కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ దిశగా సహకార మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వం, 'ఎన్‌సీఈఆర్‌టీ'తో సంప్రదింపుల ద్వారా జాతీయ సహకార శిక్షణ మండలి (ఎన్‌సీసీటీ) సహకార సంస్థలపై ప్రత్యేక పాఠ్యాంశాలను రూపొందించింది. దేశ పురోగమనంలో సహకార సంస్థల పాత్రపై పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, సహకార రంగంలో వారు తమ భవిష్యత్తును కొనసాగించేలా స్ఫూర్తినివ్వడం దీని లక్ష్యం. మాధ్యమిక స్థాయి నుంచి విద్యార్థులకు ఈ ప్రత్యేక పాఠ్యాంశాల బోధన మొదలవుతుంది.**

- సహకార మంత్రిత్వ శాఖ దిశానిర్దేశం, 'ఎన్‌సీసీటీ' కృషి మేరకు సహకారోద్యమంపై విద్యార్థులకు ప్రాథమిక అవగాహన కల్పన దిశగా 6వ తరగతి పాఠ్యాంశాల్లో ఒక అధ్యాయాన్ని 'ఎన్‌సీఈఆర్‌టీ' జోడించింది.
- పుణెలోని 'వైభవ్ శంకర్ మిట్టల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్' సంస్థ 'ఏఐసీటీఈ' అనుబంధ 'పీజీడీఎం-కోఆపరేషన్' కోర్సును ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభించి, 30 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించింది.

### సహకార పాలన.. విద్య.. పరిశోధనలకు టీఎస్‌యూ మార్గనిర్దేశం

*త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయం (టీఎస్‌యూ) గ్రామీణ భారత సాధికారతకు కృషి చేయడమేగాక పారదర్శక, వృత్తిపరమైన, సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తుంది. ఈ మేరకు దేశంలో సహకార విద్య-పరిశోధన, పాలన విధానాలకు కొత్త దిశను నిర్దేశిస్తూ ఉన్నత స్థాయి సహకార విద్యను ప్రోత్సహించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఇందుకోసం మూడంచెల పాఠ్యాంశ ప్రణాళికను రూపొందించింది. దీనికింద తొలి అంచెలో 10వ తరగతి విద్యార్హత గలవారికి కార్యాచరణ స్థాయిలో కీలక ప్రాథమిక అవగాహన, సాంకేతిక నైపుణ్యం కల్పిస్తుంది. రెండో అంచె కింద... సహకార సంస్థలలో మధ్యస్థ నిర్వాహక బాధ్యతలకు సంబంధించి పర్యవేక్షక స్థాయిలో డిప్లొమా కోర్సును నిర్వహిస్తుంది. మూడో అంచె కింద... నిర్వాహక స్థాయిలో డిగ్రీ, పీహెచ్‌డీ కోర్సులు నిర్వహిస్తుంది. మారుమూల ప్రాంతాల సహకార కార్యకర్తలకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం ద్వారా నాణ్యమైన విద్యనందించేలా 'ఈ-లెర్నింగ్' వేదికను విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయనుంది.*

- వివిధ రాష్ట్రాల్లో రంగాలవారీ విద్య, శిక్షణ కేంద్రాలను 'టీఎస్‌యూ' ఏర్పాటు చేస్తుంది. ఈ మేరకు గుజరాత్‌లో పాడి పరిశ్రమ సహకార సంస్థలు, కేరళలో మత్స్య సహకార సంస్థలు, మహారాష్ట్రలో ఆర్థిక సహకార సంస్థలతోపాటు ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో మహిళా సహకార సంబంధిత సంస్థలను స్థాపిస్తుంది.
- జాతీయ విద్యా విధానం-2020 అనుగుణ పాఠ్యాంశాల ద్వారా ఈ సంస్థలు బహుళ విభాగ అధ్యయనానికి ప్రాధాన్యమిస్తాయి. డిజిటల్ వేదికల ద్వారా ఏటా 8,00,000 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలన్నది 2026 నాటికి పూర్తిస్థాయిలో పనిచేయనున్న ఈ విశ్వవిద్యాలయ లక్ష్యం.



సమగ్ర చట్రాన్ని ఈ విధానం సమకూరుస్తుంది.

రాబోయే దశాబ్ద కాలంలో 6 వ్యూహాత్మక కార్యక్రమాల కింద నిర్దేశించిన 16 సామూహిక లక్ష్యాల సాధనే ఈ విధానం లక్ష్యం. మొత్తం మీద 2047 నాటికి "సహకారంతో సౌభాగ్యం" ద్వారా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే జాతీయ సహకార విధానం-2025 ఏకైక లక్ష్యం.

### సహకార సంఘాలతో యువతరం అనుసంధానానికి సహకార విశ్వవిద్యాలయం కృషి

తరతరాల అభివృద్ధి మంత్రం ప్రాతిపదికగా 2025 మార్చిలో పార్లమెంటు ఆమోదిత ప్రత్యేక చట్టం కింద గుజరాత్‌లో త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయం ఏర్పాటైంది. దేశవ్యాప్త అధికార పరిధిగల ఈ ఉన్నత విద్యా సంస్థ సహకార రంగానికి సుశిక్షిత వనరులను సమకూరుస్తుంది.






## "సహకారంతో సౌభాగ్యం"... హృదయానుగత మంత్రం: అమిత్ షా

*కేంద్ర హోం-సహకార శాఖ మంత్రి అమిత్ షా గుజరాత్ రాజకీయాల్లో చురుగ్గా ఉన్న కాలంలోనే సహకారోద్యమంపై ఆసక్తి ఆయనలో అంకురించింది. వాస్తవానికి 18 ఏళ్ల చిరుప్రాయం నుంచే సహకార సంస్థలతో సంబంధం ఉండటంతో ఆ రంగం బలాబలాలపై ఆయనకు సంపూర్ణ అవగాహన ఉంది. ఈ నేపథ్యంలో ఓ రాజకీయ సంస్థలోని సహకార విభాగానికి 2001లో జాతీయ కన్వీనర్‌గా పనిచేసినప్పుడు సహకారోద్యమంపై ఆయనకుగల లోతైన అనుభవానికి జాతీయ గుర్తింపు లభించింది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో మూసివేత అంచున గల 'అహ్మదాబాద్ జిల్లా సహకార బ్యాంకు', మాధవపుర బ్యాంకు'ల పునరుద్ధరణ ఘనత ఆయనదే. దేశ సహకార రంగంలో గణనీయ మార్పులు అవసరమైన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి, దాని బాధ్యతను అమిత్ షా చేతిలో పెట్టారు. అటుపైన తొలి సహకార శాఖ మంత్రిగా అతి తక్కువ వ్యవధిలోనే అనేక కొత్త పథకాలు, విధాన కార్యక్రమాలు, సంస్కరణలతో సహకార రంగ పరిపాలన, విధాన స్థాయులలో ఆయన గణనీయ మార్పులు తెచ్చారు. పార్లమెంటులో ఒక బిల్లుకు ఆమోదం పొందడం ద్వారా ఈ రంగాన్ని జాతీయ ప్రధాన చర్చనీయాంశాల్లో చేర్చారు. ఆ విధంగా ప్రధానమంత్రి మోదీ దార్శనికత, అమిత్ షా కృషి ఫలితంగానే దేశ ఆర్థిక ప్రణాళిక, పురోగమనంలో "సహకారంతో సౌభాగ్యం' ఒక ప్రసిద్ధ నినాదమై ప్రజానీకం మదిలో మారుమోగింది. సహకార రంగం అమిత్ షా హృదయానుగతం కావడం వల్ల దేశంతోపాటు సమాజ పురోగమనంలో దాని ప్రాధాన్యం ఆయన ప్రకటనలో ప్రస్ఫుటమవుతుంది. ఈ మేరకు... "సర్దార్ పటేల్ కేంద్రంలో హోం మంత్రిగా ఉన్నారు కాబట్టి, అదే శాఖను నిర్వహించడం నాకొక గొప్ప విజయం. అయితే, సహకార శాఖ మంత్రిగా నన్ను నియమించిన రోజున, హోం శాఖను మించిన పెద్ద శాఖ లభించిందని విశ్వసించాను. ఇది దేశంలోని పేదలు, రైతులు, గ్రామాల సంక్షేమంతోపాటు పశుగణాభివృద్ధి కోసం కృషి చేసే మంత్రిత్వ శాఖ" అని ఆయన వ్యాఖ్యానించారు.*

దాదాపు నాలుగున్నరేళ్లలో సహకార రంగ ప్రగతి దిశగా కేంద్ర ప్రభుత్వ అనుభవం ఆధారంగా సహకార విశ్వవిద్యాలయం ఏర్పాటైంది. సహకార రంగ ఉద్యోగాలలో బంధుప్రీతిని ఇది రూపుమాపుతుంది. ఈ రంగంలో ఉద్యోగాలకు ఇకపై డిగ్రీ కీలక అర్హతగా ఉంటుంది. కాబట్టి, డిగ్రీ లేదా డిప్లొమాతోపాటు ప్రతిభావంతులకు మాత్రమే ఉద్యోగం లభిస్తుంది. తద్వారా సరికొత్త సహకార సంస్కృతికి ఈ విశ్వవిద్యాలయం నాంది పలుకుతుంది. ఇందులో ఏటా 8,00,000 మంది విద్యనభ్యసిస్తారు. అంతేగాక, దీనికి అనుబంధంగా దేశమంతటా కళాశాలలు, పాఠశాలలు ఏర్పాటవుతాయి. విశ్వవిద్యాలయ పరిధిలో 10, 12 తరగతులతోపాటు ఇంజినీరింగ్, చార్టర్డ్ అకౌంటెన్సీ కోర్సులు కూడా ఉంటాయి.

ప్రతి ఒక్కరికీ ఉపాధి, జీవన ప్రమాణాల పెంపు, చక్కని జీవితానికి భరోసా ఇవ్వాలన్న లక్ష్యం సహకార సంఘాలతో నిమిత్తం లేకుండా నెరవేరదు. ఈ రంగం ప్రాధాన్యాన్ని గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సహకారోద్యమంలో నవ శకానికి సంయుక్తంగా నాంది పలికాయి. ఈ ఉద్యమం గ్రామీణ సమాజ ప్రగతికి భరోసా ఇస్తూ, సామాజిక మూలధనంపై నవ భావనను ప్రోదిచేస్తోంది. సహకార సంఘాల విజయం ప్రధానంగా... 'సంకల్పం, కృతనిశ్చయం, కృషి, ఐక్యతా స్ఫూర్తి' అనే నాలుగు అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఈ స్ఫూర్తితోనే సామాన్య ప్రజానీకం కలలను సాకారం చేయడంలో సహకార సంఘాలు ఒక ఉపకరణంగా రూపొందుతున్నాయి. ●



‘ధర్తీ ఆబా’ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి

# గిరిజన సంక్షేమం అత్యంత ప్రధానం

*దేశం నేడు ‘సబ్ కా సాథ్... సబ్ కా వికాస్’ మంత్రాన్ని జపిస్తోంది. కొన్నేళ్లుగా లక్షలాది జీవితాల్లో మార్పులు తెచ్చింది ఇదే. అదే సమయంలో దేశ ఐక్యతను బలోపేతం చేస్తూ, దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన గిరిజనాన్ని ప్రధాన జీవన స్రవంతిలో అంతర్భాగం చేసింది. ఈ నేపథ్యంలో నవంబరు 15న భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ప్రగతి పథంలో ఏ ఒక్కరూ వెనుకబడరాదన్న ధ్యేయంతో “సబ్ కా సాథ్... సబ్ కా వికాస్”ను మరింత పటిష్ఠం చేస్తామని ప్రతినబూనాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు...*

> ఏ సమాజ పురోగమనానికైనా ప్రజాస్వామ్యంలో దానికి వాస్తవ భాగస్వామ్యం అవశ్యం. కాబట్టి, గిరిజన సమాజంలోని మన సోదరీసోదరులు ఉన్నత స్థానాలను అలంకరించి దేశానికి సారథ్యం వహించేలా చూడాలన్నదే మా లక్ష్యం. ఒక గిరిజన మహిళ మన రాష్ట్రపతి కావడం ఇందుకు నిదర్శనం.
>
> నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

దేశం నేడు ‘సబ్ కా సాథ్... సబ్ కా వికాస్’ మంత్రాన్ని జపిస్తోంది. కొన్నేళ్లుగా లక్షలాది జీవితాల్లో మార్పులు తెచ్చింది ఇదే. అదే సమయంలో దేశ ఐక్యతను బలోపేతం చేస్తూ, దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన గిరిజనాన్ని ప్రధాన జీవన స్రవంతిలో అంతర్భాగం చేసింది. ఈ నేపథ్యంలో నవంబరు 15న భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ప్రగతి పథంలో ఏ ఒక్కరూ వెనుకబడరాదన్న ధ్యేయంతో “సబ్ కా సాథ్... సబ్ కా వికాస్”ను మరింత పటిష్ఠం చేస్తామని ప్రతినబూనాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు...

దేశ గౌరవం, ఆత్మాభిమానం, సార్వభౌమాదికారాలకు ముప్పు ఏర్పడిన ప్రతి సందర్భంలో జాతి పరిరక్షణకు మన గిరిజన సమాజం ముందు వరుసలో నిలిచింది. స్వాతంత్ర్య పోరాటమే దీనికి తిరుగులేని నిదర్శనం. తిల్కా మాంఝీ, రాణి గైడిన్లియు, సిధో–కన్హు, భైరవ్ ముర్ము, బుధు భగత్ వంటి అనేకమంది యోధులు, ధీరవనితలు సహా అల్లూరి సీతారామ రాజు వంటి స్ఫూర్తి ప్రదాతలు స్వేచ్ఛా జ్యోతి మలిగిపోకుండా ప్రాణాలొడ్డి పోరాడారు. అదేవిధంగా మధ్యప్రదేశ్ వాస్తవ్యుడు తాంత్య భిల్, ఛత్తీస్‌గఢ్ నివాసి వీర నారాయణ్ సింగ్, జార్ఖండ్‌లో తెలంగా ఖరియా, అస్సాంలో రూప్‌చంద్ కన్వర్ ఒడిశాలో లక్ష్మణ్ నాయక్ వంటి ఎందరో సాహసులు స్వేచ్ఛ కోసం సాగించిన అవిశ్రాంత పోరాటం, చేసిన త్యాగాలు అనితరసాధ్యం. వారి శౌర్యపరాక్రమాలు బ్రిటిష్ పాలకులకు కంటిమీద కునుకులేకుండా చేశాయి. అనేకానేక విప్లవాలను నడిపించిన గిరిజన సమాజం దేశ స్వాతంత్ర్యం కోసం రక్తతర్పణం చేసింది. గుజరాత్‌లోని దేడియాపడలో గిరిజన ఆత్మగౌరవ దినోత్సవం సందర్భంగా దేశం కోసం గిరిజన సమాజం అవిరళ కృషిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుర్తుచేశారు. ముఖ్యంగా స్వాతంత్ర్య




## సజావుగా ముంబై-అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ కారిడార్ ప్రాజెక్టు పనులు

గుజరాత్‌లోని సూరత్‌లో బుల్లెట్ రైలు స్టేషన్ నిర్మాణ పనులను ప్రధానమంత్రి మోదీ పరిశీలించారు. ఈ సందర్భంగా ముంబై-అహ్మదాబాద్ హై స్పీడ్ రైల్ కారిడార్ పనుల ప్రగతిని ఆయన సమీక్షించారు. భారత తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టు నిర్మాణంలో భాగమైన కీలక బృందంతో ఆయన కొద్దిసేపు మాట్లాడారు. నిర్దేశిత లక్ష్యాలపై దృష్టి సారించడం సహా ప్రాజెక్టు పనుల వేగం, ప్రగతిపై వాకబు చేశారు. ఆయన కోరిన వివరాలు తెలపడంతోపాటు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ప్రాజెక్ట్ పనులు సజావుగా సాగుతున్నాయని వారు నివేదించారు.

## శరవేగ ప్రగతి లక్ష్యంతో ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు

- గుజరాత్‌లోని దేడియాపడలో గిరిజన సముద్ధరణ సహా ఈ ప్రాంత గ్రామీణ, మారుమూల ప్రదేశాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఉద్దేశించిన అభివృద్ధి పనులలో కొన్నిటికి ప్రారంభోత్సవం, మరికొన్నిటికి శంకుస్థాపన చేశారు.
- లక్ష కుటుంబాల గృహ ప్రవేశం: ప్రధానమంత్రి జన్‌జాతీయ ఆదివాసీ న్యాయ్ మహా అభియాన్ (పీఎం-జన్మాన్), 'ధర్తీ ఆబా' జన్‌జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ (డీఏ-జేఏజీయూఏ) కింద ఈ గృహాలను నిర్మించారు.
- గిరిజన విద్యార్థుల కోసం దాదాపు ₹1,900 కోట్లతో నిర్మించిన 42 ఏకలవ్య ఆదర్శ ఆశ్రమ పాఠశాల (ఈఎంఆర్ఎస్)లను ప్రారంభించారు.
- సామాజిక నేతృత్వ కార్యకలాపాల కూడలిగా ఉపయోగపడే 228 బహుళార్థ సాధక కేంద్రాలను, అస్సాంలోని దిబ్రూగఢ్‌లోగల వైద్య కళాశాలలోని 'సెంటర్ ఆఫ్ కాంపిటెన్స్', మణిపూర్‌లోని ఇంఫాల్‌లో గిరిజన సంస్కృతి-వారసత్వ పరిరక్షణకు ఉద్దేశించిన 'ట్రైబల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్' (టీఆర్ఐ) భవనం తదితరాలను కూడా ప్రారంభించారు.
- గుజరాత్‌లోని గిరిజన ప్రాంతాల్లో అనుసంధానం మెరుగుదల లక్ష్యంగా 14 గిరిజన జిల్లాల కోసం 250 బస్సులను ప్రారంభించారు.
- అదేవిధంగా 748 కిలోమీటర్ల కొత్త రహదారులు సహా 'డీఏ-జేఏజీయూఏ' కింద సామాజిక కూడళ్లుగా పనిచేసే 14 ట్రైబల్ మల్టీ-మార్కెటింగ్ సెంటర్ల (టీఎంఎంసీ) నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

**2,320+** **కోట్లకుపైగా నిధులతో ఏకలవ్య ఆదర్శ ఆశ్రమ పాఠశాలల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.**

ఉద్యమంలో వారి త్యాగాలు చిరస్మరణీయమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో 2021 నుంచి భగవాన్ బిర్సా ముండా జయంతిని గిరిజన ఆత్మగౌరవ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. భారతీయ చైతన్యంలో వేల ఏళ్లుగా గిరిజన స్వాభిమానం అంతర్భాగమని ఆయన పేర్కొన్నారు.

గిరిజన యువతరం ఏ రంగంలోనైనా రాణించగలదు... వారికి కావాల్సిందల్లా తగినన్ని అవకాశాలు మాత్రమే. తమ సంస్కృతి–సంప్రదాయాల నుంచి సాహసం, కృషి, ప్రతిభ వారసత్వంగా వారికి లభిస్తాయి. క్రీడా ప్రపంచంలో భారత కీర్తిపతాకను గిరిజన పుత్రులు, పుత్రికలు అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించడమే ఇందుకు తిరుగులేని నిదర్శనం. గిరిజన బాలల ఉజ్వల భవితకు భరోసానిస్తూ కేంద్ర ప్రభుత్వం అహర్నిశలూ కృషి చేస్తోంది. గడచిన ఐదారేళ్లలోనే దేశవ్యాప్తంగా ఏకలవ్య ఆదర్శ ఆశ్రమ పాఠశాలల కోసం రూ.18,000 కోట్లకుపైగా వెచ్చించిందని ప్రధానమంత్రి మోదీ తెలిపారు. ముఖ్యంగా బాలికలకు అవసరమైన సదుపాయాలన్నీ కల్పించడంతో ఈ పాఠశాలల్లో చేరే గిరిజన బాలల సంఖ్య 60 శాతం పెరిగింది.

### దేవమోగ్ర మాతకు ప్రధానమంత్రి పూజలు

గిరిజన ఆత్మగౌరవ దినోత్సవం సందర్భంగా నవంబరు 15న దేవమోగ్ర మాత ఆలయానికి వెళ్లిన ప్రధానమంత్రి మోదీ– నగరవాసులంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, జీవితంలో సదా ముందంజ వేసేలా అందర్నీ ఆశీర్వదించాలని మాతను ప్రార్థించారు. మాతను దర్శించుకోవడం తనకెంతో ప్రత్యేక అనుభూతినిచ్చిందని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. దేశ ప్రజలంతా ఈ ఆలయాన్ని సందర్శించి, ఆమె ఆశీస్సులు పొందాల్సిందిగా ఆయన సూచించారు.

### జార్ఖండ్ రాష్ట్రావతరణ దినోత్సవ శుభాకాంక్షలు

జార్ఖండ్ ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ ఆ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సుసంపన్న గిరిజన సంస్కృతికి నెలవైన అద్భుత రాష్ట్రంగా జార్ఖండ్‌ను అభివర్ణించారు. భగవాన్ బిర్సా ముండా వారసత్వాన్ని స్మరిస్తూ– సాహసం, సమరం, ఆత్మగౌరవం సంబంధిత స్ఫూర్తిదాయక గాథలెన్నో ఈ పవిత్ర భూమి చరిత్రలో అంతర్భాగమని ఆయన వ్యాఖ్యానించారు.

*ప్రధానమంత్రి కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*



# దివ్యాంగుల సాధికారత దిశగా

## ఆత్మనిర్భర భారత ప్రయాణం

***దివ్యాంగులకు ఉండే పరిమితులను అవకాశాలుగా మార్చే అచంచలమైన సంకల్పం మొక్కవోని ధైర్యాన్ని వేడుకగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని మనం జరుపుకుంటున్నాం. గత దశాబ్ద కాలంలో, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రగతిశీల విధానాలు వీరికి ఉండే అవకాశాలను బలోపేతం చేశాయి. గత 10 సంవత్సరాలుగా, వికలాంగుల జీవితాలను గౌరవప్రదంగా, స్వావలంబన దిశగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను పరిశీలిద్దాం...***

మనుషులందరికీ సాధారణంగా లభించే అవకాశాలు, విశ్వాసాలు వారి వారి పూర్తి శక్తి, సామర్థ్యాలను ప్రదర్శించేందుకు ఉపయోగపడతాయి. జమ్మూ కశ్మీర్‌కు చెందిన 16 ఏళ్ల విలువిద్య క్రీడాకారిణి శీతల్ దేవి చేసిన సాధననే ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. ఆమెకు రెండు చేతులు లేకపోయినప్పటికీ, ఆమె తన పళ్లను, కాళ్లను ఉపయోగించి విల్లు ప్రయోగిస్తుంది. ఫోకోమెలియా అనే అరుదైన స్థితితో జన్మించిన ఆమెకు జీవితంలో ఎదురైన సవాళ్లను అచంచల ధైర్యంతో ఎదుర్కొన్నారు. తన జీవితంలోని ప్రతి దశలో ప్రభుత్వం సహాయ సహకారాలు అందించింది. శీతల్ భారత సైన్యం నిర్వహించిన ఓ యువజన కార్యక్రమంలో పాలుపంచుకున్న సమయంలో, ఏర్పడ్డ ఆలోచనతో ఆమె క్రీడా ప్రయాణానికి బీజం పడింది. ఆమె హాంగ్‌జౌ ఆసియన్ పారా గేమ్స్‌లో విలువిద్య పోటీల్లో పాల్గొని మహిళల వ్యక్తిగత కాంపౌండ్ ఓపెన్ పోటీల్లో స్వర్ణ పతకం అందుకుంది. దేశంలో దివ్యాంగులు సాధించిన విజయగాథలు ఎన్నో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి, ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలు, వారిని శక్తివంతం చేయడానికి తీసుకున్న చొరవల ద్వారా సాధ్యమయ్యాయి. దేశంలో ఉన్న అనేక మంది దివ్యాంగుల విజయాలకు తాను ప్రేరణగా నిలిచింది. వారిని శక్తివంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న విధానాలు, నిర్ణయాలు, కార్యక్రమాల ఫలితమే ఇవి అని చెప్పవచ్చు.



## దివ్యాంగులను శక్తివంతం చేయడానికి ఉద్దేశించిన కార్యక్రమాలు

సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వ శాఖకు చెందిన దివ్యాంగుల సాధికారత శాఖ దేశవ్యాప్తంగా ఉన్న వికలాంగులను శక్తివంతం చేయడానికి ప్రభుత్వం 16 రకాల కార్యక్రమాలను ప్రారంభించింది. వీటిలో ఒకటి సుగమ్య భారత్ అభియాన్. ఇది 2015 డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రారంభించారు. దివ్యాంగుల కోసం అంతర్జాతీయ అవకాశాలను ఏర్పరచాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ జాతీయ కార్యక్రమం 10 సంవత్సరాలు పూర్తి చేసుకొని, దేశంలో వారికి అందుబాటులో ఉండే విధంగా వివిధ మార్పు చేర్పులు చేపట్టారు.

1.సుగమ్య భారత్ అభియాన్ 2. సుగమ్య భారత్ యాత్ర 3. పాత్‌వేస్ టు యాక్సెస్ 4. హై–పవర్ స్పెక్టకిల్స్ 5. దివ్యాషా ఇ–కాఫీ టేబుల్ బుక్ 6. కదమ్ నీ జాయింట్ 7. అవగాహనకల్పన, ప్రచార పథకం 8. యాక్సెసిబుల్ స్టోరీబుక్స్ 9. స్టాండర్డ్ భారతీ బ్రైలీ కోడ్ 10. బ్రైలీ బుక్స్ పోర్టల్ 11. ఇన్ఫోసిస్ బీపీఎంతో అవగాహన ఒప్పందం 12. ఉపాధి నైపుణ్యాల పుస్తకం 13. ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ స్కిల్ ప్రోగ్రామ్ 14. వినికిడి లోపం ఉన్నవారికి గూగుల్ ఎక్స్‌టెన్షన్ 15. ఈ–సాన్నిధ్య పోర్టల్ 16. ఎన్ఐఈపీఐడీ, సికింద్రాబాద్ ఆధ్వర్యంలో కంప్యూటర్ ఆధారిత ఇండియన్ ఇంటెలిజెన్స్ టెస్ట్

### తి స్థాయిలో సౌలభ్యాన్ని అభివృద్ధిపర్చిన సుగమ్య భారత్ అభియాన్



**153** **అంతర్జాతీయ, దేశీయ విమానాశ్రయాల్లో ఇప్పుడు దివ్యాంగుల కోసం చక్రాల కుర్చీలు, రాంపులు, అనుకూలమైన శౌచాలయాలు, టాక్టైల్ పేవింగ్, ఎలివేటర్లు, ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.**

**42,000** **పైచిలుకు బస్సులు పాక్షికంగా అందుబాటులో ఉండగా, 8,695 పూర్తిగా అందుబాటులో ఉన్నాయి.**



**709** రైల్వే స్టేషన్లలో ఇప్పుడు రాంపులు, శౌచాలయాలు, ఎలివేటర్లు, హెల్ప్‌డెస్కులు, పార్కింగ్, తాగునీటి సౌకర్యాలను నెలకొల్పారు.

**3,120** **బస్ టెర్మినళ్లను దివ్యాంగులకు స్నేహపూర్వకంగా తీర్చిదిద్దారు.**

### దివ్యాంగ బాలలకు మెరుగైన విద్య...

- 1 నుండి 6 తరగతుల వరకు ఎన్‌సీఆర్‌ఈటీ పాఠ్యపుస్తకాలు భారతీయ సంకేత భాషలోకి మార్చబడ్డాయి. 1 నుండి 3 తరగతుల వరకు పాఠ్యపుస్తకాలు కూడా ఐఎస్ఎల్ లోకి మార్చబడ్డాయి.
- భారతీయ సంకేత భాషా పరిశోధన, శిక్షణా కేంద్రం, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ సహకారంతో, సెకండరీ స్థాయిలో ఐఎస్ఎల్ కోసం ఒక భాషా విషయంగా ఒక పాఠ్యాంశాన్ని అభివృద్ధి చేసింది.
- 10,000 కంటే ఎక్కువ పదాలతో కూడిన ఐఎస్ఎల్ నిఘంటువును అభివృద్ధి చేశారు.

దాదాపు **1.26** **కోట్ల ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు జారీ చేయబడ్డాయి.**



### సులభతరం అయిన దివ్యాంగుల జీవితం

- నిరామయ ఆరోగ్య బీమా పథకం కొన్ని రకాల వైకల్యాలకు దివ్యాంగులకు రూ.లక్ష వరకు ఆరోగ్య కవరేజీని అందిస్తుంది.
- జాతీయ అరుదైన వ్యాధుల విధానం, 2021 ప్రకారం 14 ప్రత్యేక సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో 63 అరుదైన వ్యాధుల చికిత్సకు రూ.50 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తారు.

**2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో మొత్తం**

**2.68**

**కోట్ల దివ్యాంగులు ఉన్నారు. వీరు మొత్తం జనాభాలో 2.21 శాతం ప్రాతినిధ్యాన్ని వహిస్తున్నారు.**

### దివ్యాంగులకు సాధికారత కల్పించే నిర్ణయాలు, చర్యలు

- గత 11 సంవత్సరాలలో, 31.16 లక్షల మంది దివ్యాంగులకు 2,415 కోట్లకు పైగా విలువైన సహాయక పరికరాలు, ఉపకరణాలను అందించారు.
- దివ్యాంగుల సాధికారత శాఖ వికలాంగుల కోసం ఒక శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరం ఏర్పాటు చేయడం ద్వారా 10 గిన్నిస్ ప్రపంచ రికార్డులు నెలకొల్పింది.
- n 2014 కి ముందు, కేవలం 7 లక్షల మందికి మాత్రమే కృత్రిమ అవయవాలు, పరికరాలు అందించబడ్డాయి. 2014 నుండి, 30.1 కోట్లకు పైగా వికలాంగులకు కృత్రిమ అవయవాలను అందించారు.

### వికలాంగుల హక్కుల చట్టం, 2016

- గుర్తించబడిన వికలాంగుల వర్గాల సంఖ్యను 7 నుండి 21కి పెంచారు. తద్వారా ఎక్కువ మంది వికలాంగులు ప్రయోజనం పొందవచ్చు.
- ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లను 3 నుండి 4 శాతానికి పెంచారు.
- ఉన్నత విద్యా సంస్థలలో రిజర్వేషన్లను 3 నుండి 5 శాతానికి పెంచారు.




# న్యాయ సౌలభ్యం

## జీవన సౌకర్యం, వ్యాపార అనుకూలతకు దోహదం

***సామాజిక లేదా ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా అందరికీ న్యాయం అందుబాటులోకి వచ్చినప్పుడు, ప్రతి వ్యక్తికి అది చేరినప్పుడు, అది సామాజిక న్యాయానికి పునాది అవుతుంది. ఈ ప్రాథమిక న్యాయ హక్కును బలోపేతం చేయడానికి, సరళీకృతం చేయడానికి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 8న " న్యాయసేవలు అందించే యంత్రాంగాల బలోపేతం " అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును ప్రారంభించారు.***

భారతదేశ న్యాయ వ్యవస్థ ఇకపై శిక్షించడమే ప్రధానంగా పనిచేయదు, న్యాయంపై దృష్టి సారిస్తుంది. న్యాయం అనేది ప్రతి వ్యక్తి యొక్క ప్రాథమిక హక్కు. ప్రతి ఒక్కరూ దానిని సులభంగా పొందాలి. న్యాయం, న్యాయ సహాయం సులభతరంగా పొందేలా చేయడంలో జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ (నల్సా) కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సంవత్సరం నల్సా 30వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. ఈ మూడు దశాబ్దాలుగా, న్యాయవ్యవస్థను దేశంలోని అత్యంత పేద పౌరుల వరకు చేరవేసేందుకు నల్సా గణనీయమైన ప్రయత్నాలు చేసింది. జాతీయ స్థాయి నుండి తాలూకా స్థాయి వరకు, న్యాయ సేవల ప్రాధికార సంస్థలు న్యాయవ్యవస్థకు, పౌరులకు మధ్య వారధిగా వ్యవహరిస్తున్నారు. నేడు, లోక్ అదాలత్‌లు, వ్యాజ్యాలకు ముందు పరిష్కారాల ద్వారా, లక్షలాది వివాదాలు వేగంగా, స్నేహపూర్వకంగా, తక్కువ ఖర్చుతో పరిష్కరించబడుతున్నాయి. భారత ప్రభుత్వం ప్రారంభించిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టమ్ కేవలం మూడు సంవత్సరాలలో దాదాపు 8 లక్షల నేర కేసులను పరిష్కరించింది. ప్రభుత్వం యొక్క ఈ ప్రయత్నాలు దేశవ్యాప్తంగా పేదలు, అణగారిన వర్గాలు, వంచితులు అట్టడుగు వర్గాలకు న్యాయం సులభతరం అయ్యేలా చేశాయి.

గత 11 సంవత్సరాలుగా, ప్రభుత్వం సులభతర వాణిజ్యం, జీవన సౌలభ్యాన్ని పెంచేందుకు నిరంతరం కృషి చేస్తోంది. వ్యాపారాలు ప్రారంభించేందుకు అవసరమైన 40,000 పైచిలుకు అనవసరమైన నిబంధనలను తొలగించారు. జన్ విశ్వాస్ చట్టం ద్వారా, 3,400 కంటే ఎక్కువ చట్టపరమైన నిబంధనలు నేరరహితం చేశారు.1,500 కంటే ఎక్కువ వాడుకలో లేని చట్టాలు రద్దు చేయడం జరిగింది.

"సులభమైన న్యాయాన్ని అందించినప్పుడే, సులభతర వాణిజ్యం, జీవన సౌలభ్యం వాస్తవరూపం దాలుస్తాయి" అని

## సామాజిక మధ్యవర్తిత్వ పథకం ప్రారంభం

### న్యాయం కోసం ప్రజా ఉద్యమం

న్యాయ సేవ దినోత్సవాన్ని పురస్కరించుకుని, న్యాయ సహాయ యంత్రాంగాలను బలోపేతం చేయడంపై జరిగిన 20వ జాతీయ సదస్సు సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక మధ్యవర్తిత్వ పథకం (కమ్యూనిటీ మీడియేషన్ స్కీమ్) యొక్క 'సామాజిక మధ్యవర్తిత్వ శిక్షణ మాడ్యూల్'ను ప్రారంభించారు. ఇది పరస్పర అంగీకారం, శాంతియుత వివాద పరిష్కారాన్ని సులభతరం చేస్తుంది. ఇది ప్రజలకు న్యాయాన్ని, సామాజిక పరిష్కారాలను అందిస్తుంది. ఈ కొత్త విధానం చర్చలు, ఏకాభిప్రాయం ద్వారా వివాదాలను పరిష్కరించే ప్రాచీన భారతీయ సంప్రదాయాన్ని పునరుద్ధరిస్తోందని ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గ్రామ పంచాయతీల నుండి గ్రామ పెద్దల వరకు, మధ్యవర్తిత్వం ఎల్లప్పుడూ భారతదేశ నాగరికతలో ఒక భాగంగా ఉంది. కొత్త మధ్యవర్తిత్వ చట్టం ఈ సంప్రదాయాన్ని ముందుకు తీసుకువెళుతూ, దానిని ఆధునికీకరిస్తోంది. సామాజిక మధ్యవర్తిత్వం వివాదాలను పరిష్కరించడానికి, సామరస్యాన్ని కాపాడటానికి అదేవిధంగా వ్యాజ్యాలను తగ్గించడానికి సహాయపడే వనరులను సృష్టిస్తుంది.

### 18 భారతీయ భాషలలో తీర్పుల అనువాదాలు ప్రారంభం

న్యాయం స్వీకర్తకు అర్థమయ్యే భాషలో అందించబడాలి. చట్టాలను రూపొందించే సమయంలో ఈ సూత్రాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. ప్రజలు తమ సొంత భాషలో చట్టాన్ని అర్థం చేసుకున్నప్పుడు, అది మెరుగైన సమ్మతికి దారితీస్తుంది, అదేవిధంగా వ్యాజ్యాలను కూడా తగ్గిస్తుంది. స్థానిక భాషలలో తీర్పులు, చట్టపరమైన పత్రాలను అందుబాటులో ఉంచాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రధానంగా ప్రస్తావించారు. 80 వేల పైచిలుకు తీర్పులను 18 భారతీయ భాషలలోకి అనువదించడానికి సుప్రీంకోర్టు తీసుకున్న చొరవను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. హైకోర్టులు, జిల్లా కోర్టులలో కూడా ఈ ప్రయత్నం కొనసాగుతుందని ఆయన పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## 8,00,000 కు పైగా కేసుల పరిష్కృతం

### సామరస్యపూర్వక ఒప్పందం ద్వారా

- మధ్యవర్తిత్వం ద్వారా 8,61,000 కు పైగా కేసులు సామరస్యపూర్వక ఒప్పందాల ద్వారా పరిష్కరించబడ్డాయి. 1.6 కోట్ల మంది పౌరులకు ఉచిత న్యాయ సహాయం అందించబడింది.
- గత దశాబ్దంలో, జాతీయ న్యాయ సేవా ప్రాధికార సంస్థ (నల్సా) తమ వ్యవస్థను 37 రాష్ట్రాలు, 707 జిల్లాలు 2,440 న్యాయ సంఘాలకు విస్తరించింది.
- మానవ-వన్యప్రాణి సంఘర్షణ బాధితులకు 'యాక్సెస్ టు జస్టిస్ స్కీమ్ 2025' 'వీర్ పరివార్ సహాయత యోజన' ద్వారా న్యాయాన్ని సులభతరం చేయడానికి కృషి చేసింది.
- న్యాయ సేవలను సులభతరం చేయడానికి, అందుబాటులోకి తీసుకురావడానికి నల్సా ఆవిష్కరణ, డిజిటలైజేషన్‌ను స్వీకరించింది.
- దేశవ్యాప్తంగా మహిళలు, పిల్లలు, షెడ్యూల్డ్ కులాలు, గిరిజన తెగలకు సంబంధించిన 13.11 లక్షలకు పైగా కేసులు శాశ్వత లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కరించబడ్డాయి, బాధితులకు 2,354 కోట్లకు పైగా పరిహారం అందించబడింది.



> **ఒక పేద వ్యక్తి తన హక్కుల గురించి తెలుసుకోకపోతే, చట్టాన్ని అర్థం చేసుకోలేకపోతే వ్యవస్థ సంక్లిష్టత పట్ల భయాన్ని అధిగమించకపోతే న్యాయాన్ని పొందలేరు. అందువల్ల, బలహీన వర్గాలు, మహిళలు, వృద్ధులలో చట్టపరమైన అవగాహన పెంచడం ప్రాధాన్యతగా ఉండాలి. మన యువత, ముఖ్యంగా న్యాయ విద్యార్థులు, మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తారు.**
>
> నరేంద్ర మోదీ, **ప్రధాన మంత్రి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. ఇటీవలి కాలంలో, న్యాయ సౌలభ్యాన్ని పెంచడానికి అనేక చర్యలు తీసుకున్నారు. సాంకేతికత ఇప్పుడు సమ్మిళితత్వం, సాధికారత కోసం ఒక మాధ్యమంగా పనిచేస్తోంది. న్యాయం అందించడంలో న్యాయ ప్రక్రియను సాంకేతికత ఎలా ఆధునీకరించగలదు, మానవీకరించగలదో ఈ-కోర్టుల ప్రాజెక్ట్ ప్రదర్శించింది. ఈ-ఫైలింగ్ నుండి ఎలక్ట్రానిక్ సమన్ల సేవ వరకు, వర్చువల్ విచారణల నుండి వీడియో కాన్ఫరెన్సింగ్ వరకు, సాంకేతికత ప్రతిదానినీ సులభతరం చేసింది. ఈ ప్రాజెక్ట్ మూడవ దశ బడ్జెట్‌ను ₹7,000 కోట్లకు పెంచారు.

*ప్రధానమంత్రి కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

# ప్రగతి పథం...
## వందే భారత్‌తో వేగవంతమైన ప్రయాణం

***అభివృద్ధి చెందిన దేశాలలో మనం చూస్తున్న ఆర్థిక వృద్ధికి మౌలిక సదుపాయాలే కీలకంగా ఉన్నాయి. భారతదేశం కూడా ఈ దిశలో వేగంగా అభివృద్ధి చెందుతోంది. భారతదేశ ఆధునిక రైల్వే మౌలిక సదుపాయాలను విస్తరించడానికి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 8న వారణాసి నుండి నాలుగు కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు...***



రైలు సేవలు లేని, రైలు మార్గాలు లేని, స్టేషన్ లేని ప్రాంతాన్ని ఊహించండి. రైలు మార్గాలు వేసి, స్టేషన్ నిర్మించిన వెంటనే ఆ పట్టణం తనంతట తానే అభివృద్ధి చెందడం ప్రారంభిస్తుంది. అదేవిధంగా, ఒక గ్రామంలో చాలా సంవత్సరాలుగా తారు రోడ్డు లేదు. మంచి రోడ్డు వేయగానే, రైతుల ఉత్పత్తులు మార్కెట్‌కు చేరుకోవడం ప్రారంభమవుతాయి. మౌలిక సదుపాయాలు పెద్ద వంతెనలు, రహదారులు నిర్మించడానికి మాత్రమే పరిమితం కాదు. ఇటువంటి సౌకర్యాలను అభివృద్ధి చేసినప్పుడు, అవి మొత్తం ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తాయి. గత 11 సంవత్సరాలలో, దేశంలో అనేక కొత్త విమానాశ్రయాలు నిర్మించబడ్డాయి. అలాగే అనేక వందే భారత్ రైళ్లు ప్రారంభించడం జరిగింది. ఇది అభివృద్ధికి కొత్త ప్రేరణ ఇచ్చింది. వారణాసి నుండి నాలుగు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించిన సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, ఈ ప్రయత్నాలన్నీ అభివృద్ధికి సంబంధించినవి అన్నారు. నేడు, భారతదేశం కూడా ఈ అభివృద్ధి పథంలో చాలా వేగంగా ముందుకు సాగుతోంది. ఈ నాలుగు కొత్త వందే భారత్ రైళ్ల ప్రారంభంతో, దేశంలో ఇప్పుడు 164 పైచిలుకు కొత్త వందే భారత్ రైళ్లు ప్రయాణికులకు అందుబాటులో ఉన్నాయని ప్రధాని అన్నారు.

శతాబ్దాలుగా, భారతదేశంలో తీర్థయాత్రలు ఒక చైతన్యానికి మూలంగా పరిగణించబడుతున్నాయి. ఈ ప్రయాణాలు కేవలం ఆధ్యాత్మిక అనుభవానికి మార్గం మాత్రమే కాదు. ఇది భారతదేశ ఆత్మను అనుసంధానించే ఒక పవిత్ర సంప్రదాయం. ప్రయాగ్‌రాజ్, అయోధ్య, హరిద్వార్, చిత్రకూట్, కురుక్షేత్ర, అలాంటి ఎన్నో పుణ్యక్షేత్రాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఉన్నాయి. నేడు, ఈ పుణ్యక్షేత్రాలు వందే భారత్ నెట్‌వర్క్‌కు అనుసంధానించబడుతున్నందున, ఇది భారతదేశ సంస్కృతి, విశ్వాసం, అభివృద్ధి ప్రయాణాన్ని కూడా అనుసంధానించే పనిని పూర్తి చేస్తోంది. ఇది భారతదేశ వారసత్వ నగరాలను దేశ అభివృద్ధికి చిహ్నాలుగా మార్చడంలో ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ తీర్థయాత్రలకు ఒక ఆర్థిక కోణం కూడా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## అనేక ఫీచర్లు కలిగిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్

- 140 సెకన్లలో గంటకు 160 కి.మీ వేగాన్ని చేరుకుంటుంది.
- అహ్లాదకరమైన, సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణం.
- ప్రతి కోచ్‌లో ఇన్ఫోటైన్‌మెంట్ వ్యవస్థ
- మెరుగైన వెలుతురు, వేడి పంపిణీ కోసం ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలు.
- టచ్-ఫ్రీ అంశాలతో కూడిన బయో-వాక్యూమ్ శౌచాలయాలు.
- అన్ని కోచ్‌లలో మెరుగైన అగ్ని భద్రతా చర్యలు.
- అన్నింటిలో కవచ్ (రైళ్లు ఢీకొనకుండా ఏర్పాటు చేసిన సాంకేతిక వ్యవస్థ) అమర్చారు.
- దివ్యాంగుల కోసం ప్రత్యేక టాయిలెట్లు, బ్రెయిలీలో సమాచారం.
- అన్ని కోచ్‌లలో అత్యవసర లైటింగ్, అత్యవసర కిటికీలు, టాక్ బ్యాంక్ యూనిట్లు.

### అనుకూలమైన ప్రయాణం

**పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి ప్రయాణీకులకు**

- ప్రాంతీయ అనుసంధానతకు ప్రోత్సాహం.
- తగ్గిన ప్రయాణ సమయం.
- ప్రయాణికులకు ఆధునిక, సౌకర్యవంతమైన, సమర్థవంతమైన ప్రయాణ అనుభవాలు.
- ప్రాంతీయ అభివృద్ధి, పర్యాటకం, ఆర్థిక శ్రేయస్సుకు ప్రోత్సాహం.

> **"నేడు, వందే భారత్, నమో భారత్, అమృత్ భారత్ వంటి రైళ్లు తదుపరి తరం భారతీయ రైల్వేలకు పునాది వేస్తున్నాయి. ఇది భారతీయ రైల్వేలను పరివర్తించడానికి ఒక సంపూర్ణ ప్రచారం. వందే భారత్ అనేది భారతీయుల కోసం, భారతీయులచేత, భారతీయులే నిర్మించిన రైలు. ప్రతి భారతీయుడు దీని గురించి గర్విస్తున్నాడు."**
>
> నరేంద్ర మోదీ, **ప్రధానమంత్రి**

## వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌తో సులభతర, వేగవంతమైన ప్రయాణం..

- బనారస్-ఖజురహో వందే భారత్: ఈ మార్గంలో ప్రత్యక్ష అనుసంధానత ఏర్పడుతుంది. ప్రస్తుతం నడుస్తున్న రైళ్లతో పోలిస్తే సుమారు 2 గంటల 40 నిమిషాలు ఆదా అవుతుంది..
- లక్నో-సహరాన్‌పూర్ వందే భారత్: ప్రయాణ సమయం సుమారు 7 గంటల 45 నిమిషాలు పడుతుంది. ఇది దాదాపు గంట ప్రయాణ సమయాన్ని ఆదా చేస్తుంది.
- ఫిరోజ్‌పూర్-ఢిల్లీ వందే భారత్: ఈ మార్గంలో ఇది అత్యంత వేగవంతమైన రైలు. ఇది కేవలం 6 గంటల 40 నిమిషాల్లో ప్రయాణాన్ని పూర్తి చేస్తుంది.
- ఎర్నాకులం-బెంగళూరు వందే భారత్: ప్రయాణ సమయం 2 గంటలకు పైగా తగ్గుతుంది. దీనికి 8 గంటల 40 నిమిషాలు పడుతుంది.

## 4 కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు కొత్త గమ్యస్థానాలకు చేరుతాయి




గత 11 సంవత్సరాలుగా, ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు తీర్థయాత్ర అనుభవాన్ని పూర్తిగా మార్చివేశాయి.

గత సంవత్సరం, బాబా విశ్వనాథుడిని సందర్శించడానికి 11 కోట్ల మంది భక్తులు కాశీ నగరాన్ని సందర్శించారు. అయోధ్యలో రామాలయం నిర్మించినప్పటి నుండి, 6 కోట్లకు పైగా ప్రజలు రామ్ లల్లాను దర్శించుకున్నారు. ఈ యాత్రికులు ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు వేల కోట్ల రూపాయల ప్రయోజనాన్ని చేకూర్చింది. వారు హోటళ్ళు, వ్యాపారాలు, రవాణా సంస్థలు, స్థానిక కళాకారులు, పడవ నడిపేవారికి స్థిరమైన ఆదాయ వనరుగా ఉన్నారు. ఫలితంగా, బనారస్‌లోని వందలాది మంది యువకులు ఇప్పుడు రవాణా నుండి బనారసి చీరల వరకు ప్రతి రంగంలోనూ కొత్త వ్యాపారాలను ప్రారంభిస్తున్నారు. ఇవన్నీ కాశీతో పాటు ఉత్తరప్రదేశ్‌కు కూడా అభివృద్ధికి ద్వారాలు తెరుస్తున్నాయి. ●

*ప్రధానమంత్రి కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*




# దేవభూమి ఉత్తరాఖండ్

## భారత ఆధ్యాత్మిక ప్రాణధార

***ఉత్తరాఖండ్ రాష్ట్రం ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, అది తన పర్వత ప్రాంతాల సరిహద్దులను దాటి, తన గొప్ప ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని మౌలిక సదుపాయాలు, విద్య, పర్యాటకం, వ్యవసాయం, నైపుణ్యాభివృద్ధి, వ్యాపారం వరకు విస్తరించింది. అందుకే, ఉత్తరాఖండ్ రజతోత్సవ వేడుకల సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, రాష్ట్రం నిర్ణయించుకుంటే, రాబోయే సంవత్సరాల్లో దానిని "ప్రపంచ ఆధ్యాత్మిక రాజధానిగా " స్థాపించవచ్చని అన్నారు...***

ఉత్తరాఖండ్‌లో సుదీర్ఘమైన, అంకితభావంతో కూడిన పోరాటం తర్వాత, 25 సంవత్సరాల క్రితం నవంబర్ 9 న, నాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర డిమాండ్‌ను నెరవేర్చింది. ఈ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన వారు, ఈ రోజు ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర రజతోత్సవ వేడుకల (నవంబర్ 9) సందర్భంగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన నిబద్ధతపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర అభివృద్ధి కోసం రూ. 8,140 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర అభివృద్ధి పయనాన్ని వేగవంతం చేసే విద్య, ఆరోగ్యం, పర్యాటకం, క్రీడలకు సంబంధించిన అనేక ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన వేశారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో నూతన ఉపాధి అవకాశాలను సృష్టించనున్నాయి. జమరాని, సాంగ్ డ్యామ్ ప్రాజెక్టులు డెహ్రాడూన్, హల్ద్వానిలో తాగునీటి సమస్యను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. రాష్ట్రంలో ₹2 లక్షల కోట్లకు పైబడిన ప్రాజెక్టుల పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. రుషికేశ్–కర్ణప్రయాగ్ రైల్వే ప్రాజెక్ట్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఢిల్లీ–డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్‌వే పనులు దాదాపు పూర్తయ్యాయి. గౌరికుండ్–కేదార్‌నాథ్, గోవింద్‌ఘాట్–హేమ్‌కుండ్ సాహిబ్ రోప్‌వేలకు శంకుస్థాపన చేసిన విషయాన్ని ప్రధాని పంచుకున్నారు. ఈ ప్రాజెక్టులు ఉత్తరాఖండ్‌లో అభివృద్ధిని వేగవంతం చేయనున్నాయి.

గత 25 ఏళ్లలో మరింత వేగవంతమైన అభివృద్ధి...

ఉత్తరాఖండ్ రాష్ట్రంతో, ఆ రాష్ట్ర ప్రజలతో తనకు ఉన్న లోతైన అనుబంధాన్ని పంచుకుంటూ, ఈ ప్రాంతంలో చేసిన తన ఆధ్యాత్మిక యాత్రలను స్మరించుకుంటూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించారు. పర్వతాల్లో నివసించే తన అన్నదమ్ములు, అక్కచెల్లెల్ల పోరాటాలు, కష్టపడి పనిచేయడం, సంకల్పం ఎల్లప్పుడూ తనకు ప్రేరణగా నిలిచాయని పేర్కొన్నారు. 25 సంవత్సరాల క్రితం ఉత్తరాఖండ్ కొత్తగా ఏర్పడినప్పుడు అనేక సవాళ్లు, సమస్యలు ఉండేవని ఆయన గుర్తు చేసుకున్నారు. పరిమిత వనరులు, చిన్న రాష్ట్ర బడ్జెట్, కొరవడిన ఆదాయ మార్గాలతో సమతమవుతున్న సమయంలో రాష్ట్ర అవసరాలు ఎక్కువగా కేంద్ర ప్రభుత్వ సాయంతోనే నెరవేరేవని పేర్కొన్నారు. 25 సంవత్సరాల క్రితం ఉత్తరాఖండ్ బడ్జెట్ కేవలం ₹4,000

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి...

- ఉత్తరాఖండ్‌లోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యోగా కేంద్రాలు, ఆయుర్వేద కేంద్రాలు, నేచురోపతి సంస్థలు కలిగిన పూర్తి ప్యాకేజీ ఉండాలి. ఇవి విదేశీ పర్యాటకులను ఆకర్షిస్తాయి.
- ఉత్తరాఖండ్‌లోని ప్రతి చైతన్యవంతమైన గ్రామాన్ని హోమ్‌స్టేలు, స్థానిక వంటలు, సంస్కృతిని ప్రోత్సహిస్తూ చిన్న పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి.
- నందాదేవి, జౌల్జీవీ, బాగేశ్వర్ ఉత్తరాయణీ, దేవిధూరా, శ్రావణి, బట్టర్ ఫెస్టివల్ వంటి స్థానిక ఉత్సవాలు, సంప్రదాయాలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకువచ్చేందుకు ఒక జిల్లా ఒక ఉత్సవం" వంటి ప్రచారాలు ప్రారంభించాలి.
- పండ్ల సాగుకు ఉన్న అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, ఉత్తరాఖండ్‌లోని అన్ని పర్వత జిల్లాలను ఉద్యానవన కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి.
- "వెడ్ ఇన్ ఇండియా కార్యక్రమం" కోసం ఉత్తరాఖండ్ విస్తృత స్థాయిలో సదుపాయాలను అభివృద్ధి చేసి, 5 నుండి 7 కీలక ప్రదేశాలను గుర్తించి అభివృద్ధి చేయాలి.



## రాష్ట్ర అభివృద్ధిని మరింత వేగవంతం చేయనున్న ప్రాజెక్టులు...

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తాగునీరు, సాగు నీరు, సాంకేతిక విద్య, శక్తి, పట్టణాభివృద్ధి, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి విభాగాల్లో ₹7,210 కోట్ల పైచిలుకు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ₹930 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు.

**ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద**

**28,000**

**పైచిలుకు రైతులకు ₹62 కోట్ల ఆర్థిక సహాయం నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమైంది.**

## ప్రారంభోత్సవాలు

అమృత్ పథకం పరిధిలోని

**23**

ప్రాంతాల్లో.. డెహ్రాడూన్‌లో నీటి సరఫరా కవరేజీ, పిథోరాగఢ్ జిల్లాల్లో ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్, ప్రభుత్వ భవనాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు, అలాగే నైనిటాల్‌లోని హల్ద్వానీ స్టేడియంలో ఆస్ట్రోటర్ఫ్ హాకీ మైదానం ఉన్నాయి.

## శంకుస్థాపన కార్యక్రమాలు

డెహ్రాడూన్ 150 ఎంఎల్‌డీ తాగునీటిని అందించే సాంగ్ డ్యామ్ తాగునీటి ప్రాజెక్ట్, నైనిటాల్‌లో నిర్మించబడనున్న జమరాని డ్యామ్ బహుళ ప్రయోజన ప్రాజెక్ట్, చంపావత్‌లో మహిళల క్రీడా కళాశాల, నైనిటాల్‌లో అత్యాధునిక డెయిరీ ప్లాంట్‌లకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు.

కోట్లే, కానీ ఇప్పుడు అది ₹1 లక్ష కోట్లు దాటిందని తెలిపారు. ఈ కాలంలో రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తి నాలుగు రెట్లు పెరిగింది. రహదారుల పొడవు రెండింతలు అయింది. గతంలో ఆరు నెలల్లో కేవలం 4,000 మంది విమాన ప్రయాణికులు ఇక్కడకు చేరుకునేవారు. కానీ ఇప్పుడు ఒక్క రోజులోనే 4,000 మందికిపైగా విమాన ప్రయాణికులు వస్తున్నారని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

మౌలిక సదుపాయాలు, విద్య, పరిశ్రమ, పర్యాటకం, ఆరోగ్యం, విద్యుత్, గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో రాష్ట్రం అనేక ప్రేరణాత్మక విజయ గాథలను లిఖించింది. గత 25 ఏళ్లలో ఉత్తరాఖండ్‌లో ఇంజినీరింగ్ కళాశాలల సంఖ్య పది రెట్లకు పైగా పెరిగింది. గతంలో ఒక్క మెడికల్ కాలేజ్ మాత్రమే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య పదికి చేరుకున్నాయి. టీకా కవరేజ్ 25 శాతానికి తక్కువగా ఉండేది. కానీ ఇప్పుడు ఉత్తరాఖండ్‌లోని ప్రతి గ్రామం టీకా కవరేజీ పరిధిలోకి వచ్చింది. ●

*ప్రధానమంత్రి కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*



# ఎటువంటి విపత్తులైనా ఎదుర్కొగల అణు విద్యుత్ కేంద్రాలు

***అణు ఇంధనం, అణు విద్యుత్ కేంద్రాల విషయంలో ప్రధానంగా ప్రస్తావించబడే ఆందోళన వాటి భద్రత. భారతదేశంలో ఈ కేంద్రాలు, వాటి పరిసరాలు అత్యున్నత ప్రమాణాలు, నియమాలను అనుసరించి రక్షణ చర్యలు తీసుకుంటూ, భద్రపరుస్తున్నారు. రిక్టర్ స్కేల్‌పై 8.6 నుండి 9.0 తీవ్రత గల భారీ భూకంపాలు వచ్చినా కూడా దేశంలోని అణు విద్యుత్ కేంద్రాలకు హాని కలగదు. శాంతియుత వినియోగం కోసం అణుశక్తిని వినియోగిస్తున్నప్పుడు, ఈ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజల భద్రత కోసం ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకోబడ్డాయి.***

ప్రస్తుతం భారతదేశం 24 రియాక్టర్ల ద్వారా 8,780 మెగావాట్ల అణు ఇంధన సామర్థ్యాన్ని కలిగి ఉంది. దీనిని 13,600 మెగావాట్లకు పెంచే ప్రయత్నాలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఇందులో 2,000 మెగావాట్లు రష్యా సహకారంతో, 320 మెగావాట్లు అమెరికా సహకారంతో ఏర్పాటు చేయబడ్డాయి. దేశంలో మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో అణు ఇంధన వాటా 3 శాతంగా ఉంది. భారత ప్రభుత్వం అణుశక్తి ఉత్పత్తిని పెంచడానికి, కఠినమైన భద్రత, భద్రతా ప్రోటోకాల్‌లను క్రమం తప్పకుండా అంచనా వేయడానికి, నిర్వహించడానికి ఒక అణు ఇంధన మిషన్‌ను ఏర్పాటు చేసింది. ఇటీవల, అణుశక్తి శాఖ సహాయ మంత్రి పార్లమెంటులో ఇచ్చిన సమాధానంలో, ప్రపంచంలో ఎక్కడైనా అణు భద్రతకు సంబంధించిన ప్రధాన సంఘటన జరిగినప్పుడు, భద్రతాపరమైన పునర్మూల్యాంకనం దేశంలో చేపట్టబడుతుందని పేర్కొన్నారు.రష్యా, జపాన్‌లో సంభవించిన విధ్వంసక భూకంపాలు, ముఖ్యంగా 2011 ఫుకుషిమా దైచీ అణు ప్రమాదం తరువాత, భారతీయ అణు విద్యుత్ కేంద్రాలు భూకంపాలు, వరదలు, ఇతర ప్రధాన ప్రకృతి వైపరీత్యాలను

**2024-25 ఆర్థిక సంవత్సరంలో అణు విద్యుత్ కేంద్రాలు సుమారు 56,581 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశాయి.**

తట్టుకునే సామర్థ్యాన్ని, సంసిద్ధతను అంచనా వేయడానికి అణుశక్తి నియంత్రణ బోర్డు సమగ్ర పరిశీలన చేపట్టింది. ఈ పరిశీలనలో, రిక్టర్ స్కేల్‌పై 9.0 తీవ్రత గల భూకంపం వచ్చినా కూడా భారతదేశ అణు విద్యుత్ కేంద్రాల్లో అమలులో ఉన్న భద్రతా వ్యవస్థలు ప్రభావితం కాకుండా నిలబడగల శక్తివంతమైనవని తేలింది. అయితే మార్గదర్శకాల ప్రకారం భద్రతా అంచనాలు క్రమం తప్పకుండా నిర్వహించబడతాయి. అదేకాలంలో, తీర ప్రాంతాల్లో ఉన్న ప్రతి అణు విద్యుత్ కేంద్రం భూకంపాలు, సునామీలు, తుఫాన్ అలలు, వరదలను తట్టుకునే విధంగా ప్రమాణిత సాంకేతిక పారామీటర్లతో రూపకల్పన చేయబడ్డాయని

## అణు అత్యవసర పరిస్థితుల నిర్వహణకు ధృడమైన వ్యవస్థ

భారతదేశంలో అణు విద్యుత్ కేంద్రాల రూపకల్పనలో సమగ్ర భద్రతా సూత్రాలు, లక్షణాలు, వ్యవస్థలు సమన్వయం చేశారు. అలాగే స్థాపిత ఆపరేషన్ విధానాలను కట్టుదిట్టంగా అనుసరించడం వల్ల తీవ్రమైన ప్రమాదాలు సంభవించే అవకాశం గణనీయంగా తగ్గుతుంది. అణు అత్యవసర పరిస్థితులను నిర్వహించడానికి బలమైన వ్యవస్థ ఏర్పాటు చేశారు. అణు విద్యుత్ కేంద్రాల సమీపంలో నివసించే సముదాయాల భద్రతను నిర్ధారించడానికి సమగ్ర చర్యలు అమలు చేస్తున్నారు. వీటిని ఈ కింద పేర్కొన్న స్పష్టమైన అత్యవసర ప్రతిస్పందనా వ్యవస్థలు మద్దతు ఇస్తాయి:

- అణు విద్యుత్ కేంద్ర స్థలాల ఎంపిక, నిర్మాణం, నిర్వహణ అన్నీ.. అణుశక్తి నియంత్రణ బోర్డు నిర్దేశించిన కఠినమైన నియంత్రణ, భద్రతా నిబంధనల ప్రకారం జరుగుతాయి.
- అత్యవసర పరిస్థితిలో రేడియోధార్మిక ఉత్సర్గాల కారణంగా ప్రజా ప్రాంతాలపై ప్రభావాన్ని తగ్గించేందుకు, అణు విద్యుత్ కేంద్రం చుట్టూ ఒక నియంత్రిత పరిధిని గుర్తిస్తారు. ఇది తక్షణ జాగ్రత్తలు, త్వరిత రక్షణ చర్యలు తీసుకోవడానికి ఉపకరిస్తుంది.
- అణు విద్యుత్ కేంద్రాలను కలిగి ఉన్న జిల్లాలు లేదా రాష్ట్రాలు, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థతో కలిసి రాష్ట్ర, జిల్లా స్థాయి విపత్తు నిర్వహణ ప్రణాళికలను రూపొందిస్తాయి.
- ప్రతి అణు కేంద్రం చుట్టూ ఈ విధమైన భద్రతా మండలాలు ఏర్పాటు చేయబడ్డాయి. అవి 1.5 కిలోమీటర్ల నో-గో జోన్, 5 కిలోమీటర్ల డీయాక్టివేషన్ జోన్, 16 కిలోమీటర్ల అత్యవసర ప్రణాళికా జోన్.



**"2047 నాటికి దేశ అణుశక్తి సామర్థ్యాన్ని 10 రెట్లకు పైగా పెంచాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. 2030 లక్ష్యానికి ఐదేళ్లు ముందే, 2025 సంవత్సరంలోనే 50 శాతం స్వచ్ఛ శక్తి లక్ష్యాన్ని సాధించాం.**

\- **నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి**

కూడా ధృవీకరించబడింది. వీటితో పాటు, ఇటువంటి పరిస్థితులకు స్పందించేందుకు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుంది.గత రెండు సంవత్సరాల్లో అణుశక్తి నియంత్రణ బోర్డు సంబంధిత అణుశక్తి కేంద్రాలపై 86 తనిఖీ చర్యలు చేపట్టింది. ఈ తనిఖీల్లో రేడియోధార్మిక వ్యర్థాల నిర్వహణ లేదా అత్యవసర సిద్ధత ప్రణాళికల్లో ఎలాంటి లోపాలు లేవని తేలింది.

### అణు విద్యుత్ ఉత్పత్తిలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యం

అణుశక్తి మిషన్ 2047 నాటికి 100 గిగావాట్ల అణుశక్తిని ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ రంగంలో ప్రైవేట్ రంగం పాల్గొనడానికి కూడా అనుమతి ఇచ్చారు. అలాగే, అణు ఇంధన శాఖ అణు విద్యుత్ కేంద్రాల నిర్మాణం, యాజమాన్యం, నిర్వహణ, అణు భద్రత, రక్షణ, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించేందుకు ఒక వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేసింది. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రస్తుత విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానానికి అనుగుణంగా, అణుశక్తి రంగంలో విదేశీ భాగస్వాములను కొనసాగించేందుకు ఏర్పాట్లు చేయబడ్డాయి.

### నెట్ జీరో లక్ష్యాన్ని సాధించడంలో అణు విద్యుత్ కేంద్రాల సహాయం

గత ఐదేళ్లలో 2,100 మెగావాట్ల అణుశక్తి సామర్థ్యాన్ని గ్రిడ్‌కి అనుసంధానం చేశారు. ఈ కాలంలో అణు విద్యుత్ కేంద్రాల నుండి సుమారు 241 బిలియన్ యూనిట్ల స్వచ్ఛమైన విద్యుత్ ఉత్పత్తి అయ్యింది. దీని వల్ల పర్యావరణంలోకి విడుదలయ్యే కార్బన్ డైఆక్సైడ్ ఉద్గారాలు 20.7 కోట్ల టన్నులకు పైగా తగ్గాయి. దీర్ఘకాలంలో, అణుశక్తి స్వచ్ఛమైన విద్యుత్ లభ్యతను పెంచుతుంది. ఇది దేశానికి ఇంధన భద్రతను అందించడమే కాకుండా, 2070 నాటికి నెట్ జీరో లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

**ఐసీసీ మహిళల ప్రపంచకప్ విజేతలతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ**

# నవ భారత
## క్రీడాస్ఫూర్తికి ప్రతీక

***అంతర్జాతీయ వేదికల నుండి క్రీడా ప్రాంగణాల వరకు ఎక్కడ చూసినా మువ్వన్నెల జెండా సగర్వంగా ఎగురుతోంది. ఈ గౌరవానికి మరో బంగారు అధ్యాయాన్ని జోడిస్తూ, ఈ దేశ బిడ్డలు ఐసీసీ మహిళల ప్రపంచకప్ 2025ను గెలుచుకొని భారత ఘనతను మరింత ఎత్తుకు తీసుకెళ్లారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ ప్రపంచకప్ విజేత మహిళా క్రికెటర్లను కలుసుకుని వారు కనబర్చిన ఉత్సాహాన్ని, కష్టాన్ని, ధైర్యాన్ని ప్రశంసించారు..***

భారత ఆటగాళ్లు మైదానంలో ఆడుతున్నప్పుడు, దేశం మొత్తం వారికి అండగా నిలుస్తుంది. భారతదేశ ఉత్సాహం యొక్క గర్జన స్టేడియం అంతటా ప్రతిధ్వనిస్తుంది. ప్రతి విజయం ప్రతి పౌరుడి గర్వాన్ని మోస్తుంది. అందుకే, 2014లో దేశ పగ్గాలు చేపట్టినప్పటి నుండి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు, నిరంతర ప్రేరణ ఉండేలా ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారు. ఆయన దార్శనికతతో ప్రేరణ పొంది, క్రీడలు ఇకపై మైదానానికి మాత్రమే పరిమితం కాలేదు.. అవి నవ భారత ఉద్యమంగా రూపాంతరం చెందాయి.

ఈ ప్రోత్సాహ స్ఫూర్తిని కొనసాగిస్తూ, నవంబర్ 6న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయన నివాసంలో ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025 విజేతలతో సమావేశమయ్యారు. "నిజంగా, మీరందరూ గొప్ప విజయాన్ని సాధించారు. భారతదేశంలో క్రికెట్ కేవలం ఒక క్రీడ కాదు.. ఇది ప్రజల జీవితంలో భాగమైపోయిన ఒక ఆట. క్రికెట్ వర్ధిల్లినప్పుడు, దేశం సంతోషంగా ఉంటుంది. క్రికెట్‌లో చిన్నపాటి ఎదురుదెబ్బ కూడా దేశం మొత్తాన్ని కదిలిస్తుంది. మీ అందరికీ నా శుభాకాంక్షలు." అని ప్రధానమంత్రి అన్నారు.

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రేరణ – విజయయాత్రలో నిర్ణయాత్మక మలుపు

2017లో ఫైనల్ మ్యాచ్ ఓటమి అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసిన సందర్భాన్ని మహిళా క్రికెటర్లు స్మరించుకున్నారు. ఆ సమయంలో ఆయన ఇచ్చిన ప్రోత్సాహమే ఇప్పటికీ తమను ప్రేరేపిస్తూనే ఉందని వారు చెప్పారు.

ప్రధానమంత్రితో జరిగిన సంభాషణలో, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ, "మరో అవకాశం వచ్చినప్పుడు శక్తిమేరకు ప్రదర్శించాలని





**రాష్ట్రపతిని కలిసిన భారత మహిళా క్రికెట్ జట్టు సభ్యులు**

ఐసీసీ మహిళా క్రికెట్ ప్రపంచ కప్ 2025 గెలుచుకున్న మహిళా క్రికెట్ జట్టు సభ్యులు నవంబర్ 6, 2025న రాష్ట్రపతి భవన్‌లో గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. రాష్ట్రపతి భారత మహిళా క్రికెట్ జట్టులోని ప్రతి సభ్యురాలిని అభినందించారు. ప్రపంచ కప్‌ను గెలుచుకోవడం ద్వారా వారు చరిత్ర సృష్టించారని అన్నారు. దేశంలోని ప్రతి ప్రాంతంలో, విదేశాలలో ఉన్న లక్షలాది మంది భారతీయులు ఈ విజయాన్ని వేడుకగా జరుపుకుంటున్నారు. వారు ఆదర్శప్రాయంగా మారారని రాష్ట్రపతి అన్నారు. యువ తరానికి, ముఖ్యంగా బాలికలకు, జీవితంలో ముందుకు సాగడానికి ఈ విజయం స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.




క్రికెటర్ హర్లీన్ కౌర్ డియోల్ ప్రధానితో సంభాషిస్తూ, "సార్, నేను మీ చర్మ సంరక్షణ గురించి అడగాలనుకుంటున్నాను. మీరు చాలా కాంతివంతంగా కనిపిస్తారు, సార్" అని అన్నారు. దీనికి ప్రధానమంత్రి వినయంగా సమాధానమిస్తూ, తాను ఆ విషయంపై అంతగా దృష్టి పెట్టలేదని చెప్పారు. కోట్లాది మంది భారతీయుల ప్రేమే ఆయనను కాంతివంతంగా చేస్తుంది అని ఒక క్రీడాకారిణి వ్యాఖ్యానించారు. సమాజం నుండి లభించే ఈ ఆప్యాయత నిజంగా గొప్ప బలం అని ప్రధానమంత్రి అంగీకరించారు. తాను ప్రభుత్వంలో, ముఖ్యంగా ప్రభుత్వ అధిపతిగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నానని, ఇంత సుదీర్ఘ పదవీకాలం తర్వాత కూడా అలాంటి ఆశీస్సులు పొందడం గొప్ప ప్రభావాన్ని చూపుతుందని ఆయన పేర్కొన్నారు.

> "భారత జట్టు ప్రపంచ కప్ గెలుపొందడం పట్ల ప్రతి భారతీయుడు ఎంతో గర్వపడుతున్నాడు. మహిళా క్రికెట్ జట్టుతో సంభాషించడం నిజంగా అద్భుతంగా అనిపించింది."
>
> -నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

ప్రధానమంత్రి చెప్పిన విషయాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. దాని ఫలితంగానే నేడు ఫైనల్ లో గెలిచి తిరిగి వచ్చామని తెలిపారు. మిమ్మల్ని కలవడం చాలా ఆనందంగా ఉంది" అని ఆమె ప్రధానితో అన్నారు. వైస్ కెప్టెన్ స్మృతి మంధాన కూడా 2017 లో ప్రధానితో జరిగిన సమావేశాన్ని ప్రస్తావిస్తూ, ఆ సందర్భంలో ప్రధాని మాటలు తమకు ప్రేరణగా నిలిచాయని, తర్వాత ఎంతో ఉపయోగపడిందని తెలిపారు.

## ఫిట్ ఇండియాను ప్రోత్సహించండి

సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తమ విజయంతో మహిళా క్రికెటర్లకు అపారమైన ప్రేరణాత్మక శక్తి ఉందని పేర్కొన్నారు. ఇంటికి తిరిగి వెళ్లిన తర్వాత, వారు చదివిన పాఠశాలలకు వెళ్లి అక్కడి విద్యార్థులతో ఒకరోజు గడపాలని సూచించారు. పిల్లలు అనేక ప్రశ్నలు అడిగి, జీవితాంతం వారిని గుర్తుంచుకుంటారని, అదే సమయంలో ఆ అనుభవం ఆటగాళ్లను కూడా ప్రేరేపిస్తుందని ఆయన అన్నారు. తరువాత మూడు పాఠశాలలను ఎంపిక చేసుకుని, ప్రతి సంవత్సరం ఒక్కో పాఠశాలని సందర్శించాలని ప్రధానమంత్రి వారికి సూచించారు. ఇది క్రీడాకారులకూ, విద్యార్థులకూ ప్రేరణనిస్తుందని చెప్పారు. ఫిట్ ఇండియా ఉద్యమంలో తమ వంతు పాత్ర చాలా ముఖ్యం అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా ఊబకాయాన్ని తగ్గించే దిశగా పనిచేయాలని ఉద్ఘాటించారు. రోజూ ఆహారంలో వాడే నూనెలో 10 శాతం మేర తగ్గించాలని సూచిస్తూ, ఆటగాళ్ల నుంచి ఈ సందేశం వస్తే అధిక ప్రభావం ఉంటుందని చెప్పారు. ఫిట్ ఇండియా గురించి, ముఖ్యంగా కుమార్తెల కోసం, ప్రచారం చేయాలని, క్రియాశీలకంగా సహకరించాలని ఆయన ప్రోత్సహించారు.

## జట్టు స్ఫూర్తి ఎంతో ముఖ్యం

క్రీడాకారులతో జరిగిన ఈ సమావేశంలో, జట్టు స్ఫూర్తి ప్రాముఖ్యతను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వివరించారు. క్రీడల్లో టీమ్ స్పిరిట్ (జట్టు స్ఫూర్తి) చాలా ముఖ్యం. ఇది కేవలం మైదానంలోనే ఉండాల్సిన విషయం కాదు. 24 గంటలు కలిసి గడిపితే ఒక రకమైన అనుబంధం ఏర్పడుతుంది. అప్పుడు ప్రతి ఒక్కరి బలాలు, బలహీనతలు ఒకరికొకరు తెలిసి వస్తాయి. అప్పుడు ఆ బలహీనతలను తగ్గించుకుంటూ, బలాలను మరింత మెరుగుపరచేందుకు ప్రయత్నాలు జరుగుతాయని ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారితో అన్నారు.



# భారత్ - భూటాన్

## సరిహద్దులను కలుపుతూ, సంస్కృతిని పంచుకుంటూ..

***హిమాలయాల ఒడిలో ఉన్న భారత్, భూటాన్ దేశాల మధ్య సంబంధాలు కేవలం సరిహద్దుల ద్వారా మాత్రమే కాదు, వాటి మధ్య ఉన్న సంస్కృతి, భావోద్వేగాల కలయిక కూడా. దశాబ్దాలుగా, ఈ ఇరు దేశాల మైత్రి నమ్మకం, సహకారం, పరస్పర శ్రేయస్సు మార్గంలో పెరుగుతూనే ఉంది. ఈ సంబంధాలను మరింత పెంపొందించడానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 11, 12 తేదీల్లో భూటాన్‌లో పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా, ఇరు దేశాల మధ్య అనేక కీలకమైన నిర్ణయాలు, ఒప్పందాలు జరిగాయి.***

భారత్, భూటాన్ దేశాలు పరస్పర విశ్వాసం, అవగాహన, సుహృద్భావంపై ఆధారపడిన శాశ్వతమైన స్నేహాన్ని, సహకార బంధాన్ని పంచుకుంటున్నాయి. ఈ భాగస్వామ్యం భారతదేశం యొక్క 'నేబర్‌హుడ్ ఫస్ట్ (పొరుగుదేశాలు ప్రథమం)' విధానంలో ఒక మూలస్తంభం, పొరుగు దేశంతో స్నేహపూర్వక సంబంధాలకు ఒక ఆదర్శం. అందువల్ల, రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గ్యేల్ వాంగ్‌చుక్ ఆహ్వానం మేరకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం భూటాన్‌లో పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ థింపులో జరిగిన నాల్గవ డ్రక్ గ్యాల్పో 70వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ శాంతి (గ్లోబల్ పీస్) ప్రార్థన ఉత్సవంలో కూడా పాల్గొన్నారు. భారతదేశ పూర్వీకులు "వసుధైవ కుటుంబకం" అనే సూత్రం నుండి ప్రేరణ పొందారు. అంటే ప్రపంచమంతా ఒకే కుటుంబం అని అర్థం. తత్ఫలితంగా, ఆయన "సర్వే భవంతు సుఖినః" అనే మంత్రం ద్వారా అందరి సంతోషం కోసం ప్రార్థించారు. భూటాన్ నాల్గవ రాజుకు నివాళులర్పిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయన జీవితాన్ని వివేకం, సరళత, ధైర్యం, దేశానికి చేసిన నిస్వార్థ సేవ యొక్క సమ్మేళనంగా అభివర్ణించారు. 16 ఏళ్ల చిన్న వయస్సులోనే ఆయన అపారమైన బాధ్యతను స్వీకరించారని, తన దార్శనిక నాయకత్వంతో దేశాన్ని ముందుకు నడిపించారని ఆయన అన్నారు. తన 34 ఏళ్ల పాలనలో, ఆయన భూటాన్ వారసత్వాన్ని, అభివృద్ధిని రెండింటినీ సమర్థవంతంగా నడిపించారని కొనియాడారు. ప్రజాస్వామ్య సంస్థలను స్థాపించడంలో, సరిహద్దు ప్రాంతాలలో శాంతిని పెంపొందించడంలో ఆయన నిర్ణయాత్మక పాత్ర పోషించారని పేర్కొన్నారు. దేశ నిర్మాణం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ద్వారా మాత్రమే కాకుండా, మానవాళి శ్రేయస్సు ద్వారా కూడా నడుపబడుతుందని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. భారత్– భూటాన్ మధ్య








### ప్రకటనలు...

**1,200** మెగావాట్ల

**పునాత్సంగ్చు-1 జలవిద్యుత్ ప్రాజెక్టు: ప్రధాన ఆనకట్ట నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించడానికి ఆమోదం లభించింది.**

- వారణాసిలో భూటాన్ ఆలయం/బౌద్ధారామం, అతిథి గృహం నిర్మాణానికి భూమి కేటాయింపు.
- గెలెఫు మీదుగా హతిసార్‌లో ఇమ్మిగ్రేషన్ చెక్‌పాయింట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం.
- భూటాన్‌కు ₹4,000 కోట్ల లైన్ ఆఫ్ క్రెడిట్ మంజూరు.

### రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందాలు

- ఇరు దేశాల మధ్య పునరుత్పాదక ఇంధనం, మానసిక ఆరోగ్య సేవలు, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో ఒప్పందం..
- పునరుత్పాదక ఇంధనం, ఆరోగ్యం, వైద్య రంగాలలో ఒప్పందం.
- పేమా సచివాలయం, భారత ప్రభుత్వ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ మధ్య సంస్థాగత అనుసంధానాలను ఏర్పాటు చేయడం.

### ఢిల్లీ సంఘటన తర్వాత భూటాన్ సంఘీభావానికి కృతజ్ఞతలు

**భూటాన్ రాజకుటుంబానికి, ప్రపంచ శాంతిని నమ్మే వారందరికీ ఈ రోజు ముఖ్యమైన రోజు అయినప్పటికీ, పర్యటనకు ఒక రోజు ముందు ఢిల్లీలో జరిగిన భయంకరమైన సంఘటన ప్రతి ఒక్కరినీ తీవ్రంగా బాధించినందున, తాను భాదాతప్త హృదయంతో ఇక్కడికి వచ్చానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ దర్యాప్తులో పాల్గొన్న అన్ని సంస్థలతో తాను రాత్రంతా నిరంతరం సంప్రదింపులు జరిపానని ఆయన తెలిపారు. "మా భద్రతా సంస్థలు ఈ కుట్ర మూలాలను తెలుసుకుంటాయి, దీని వెనుక ఉన్న నేరస్థులను వదిలిపెట్టం. బాధ్యులైన వారందరినీ న్యాయస్థానం ముందు నిలబెడతాం" అని ఆయన అన్నారు. ఢిల్లీ సంఘటన తరువాత భూటాన్ చూపిన సంఘీభావ స్ఫూర్తికి ప్రధానమంత్రి కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.**

> "గౌరవ భూటాన్ నాల్గవ రాజు 70వ జయంతిని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో, ఢిల్లీలో జరిగిన పేలుడు నేపథ్యంలో భూటాన్ ప్రజలు ఒక ప్రత్యేక ప్రార్థన ద్వారా భారతదేశ ప్రజలకు సంఘీభావం తెలిపారు. ఈ అద్భుతమైన క్షణాలను నేను ఎప్పటికీ మర్చిపోలేను."
>
> నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

స్నేహాన్ని బలోపేతం చేయడంలో భూటాన్ నాల్గవ రాజు ముఖ్యమైన పాత్ర పోషించారన్నారు. ఆయన (నాల్గవ రాజు) వేసిన పునాదిపై ఇరు దేశాల మధ్య స్నేహం మరింతగా వృద్ధి చెందుతోందని ప్రధాని అన్నారు. భారత్-భూటాన్ జలవిద్యుత్ సహకారానికి పునాది నాల్గవ రాజు నాయకత్వంలోనే జరిగిందని గుర్తు చేసుకున్నారు. ఈ దార్శనిక పునాది వల్లే భూటాన్ ప్రపంచంలోనే మొట్టమొదటి కార్బన్-నెగెటివ్ దేశంగా మారగలిగింది. ఇది అసాధారణమైన ఘనత అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

తలసరి పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో భూటాన్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది. ప్రస్తుతం దేశం విద్యుత్తును నూరు శాతం పునరుత్పాదక వనరుల నుండే ఉత్పత్తి చేస్తోంది. ఈ సామర్థ్యాన్ని మరింత విస్తరిస్తూ, 1,000 మెగావాట్లకు పైగా సామర్థ్యం గల కొత్త జలవిద్యుత్ ప్రాజెక్టును నేడు ప్రారంభించారు. ఇది భూటాన్ యొక్క జలవిద్యుత్ సామర్థ్యాన్ని 40 శాతానికి పెంచుతుంది. ఈ భాగస్వామ్యం కేవలం జలవిద్యుత్‌కే పరిమితం కాదని; భారతదేశం, భూటాన్ ఇప్పుడు సౌరశక్తిలో కూడా కలిసి గణనీయమైన అడుగులు వేస్తున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రధానంగా ప్రస్తావించారు. ఇరు దేశాలు

> *భారత ప్రభుత్వం, భూటాన్ ప్రభుత్వం మధ్య కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందం కింద నిర్మించిన 1,020 మెగావాట్ల పునాత్సంగ్చు II జలవిద్యుత్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం జరిగింది.*

అనుసంధానతను పెంచడంపై కూడా దృష్టి సారిస్తున్నాయి. గెలెఫు, సామ్ట్సే నగరాలను భారతదేశం యొక్క విస్తృత రైలు నెట్‌వర్క్‌తో అనుసంధానించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే, భూటాన్ పరిశ్రమలకు, రైతులకు భారతదేశంలోని విస్తారమైన మార్కెట్‌కు అవకాశాలు లభిస్తాయి. సందర్శకులు, పెట్టుబడిదారుల సౌలభ్యం కోసం భారతదేశం త్వరలో గెలెఫు సమీపంలో ఒక ఇమ్మిగ్రేషన్ చెక్‌పాయింట్‌ను కూడా ఏర్పాటు చేస్తుంది. గత సంవత్సరం, భూటాన్ యొక్క పంచవర్ష ప్రణాళిక కోసం భారతదేశం ₹1,000 కోట్ల సహాయ ప్యాకేజీని ప్రకటించింది. ఈ నిధులను రోడ్ల నుండి వ్యవసాయం వరకు, ఫైనాన్సింగ్ నుండి ఆరోగ్య సంరక్షణ వరకు, ఇతర రంగాలలో ఉపయోగిస్తున్నారు. ఇది భూటాన్ పౌరుల జీవితాన్ని సులభతరం చేస్తుంది.●

*ప్రధానమంత్రి కార్యక్రమం పూర్తిగా వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

కేంద్ర మంత్రివర్గ నిర్ణయాలు

# సుస్థిరత, స్వావలంబనను ప్రోత్సహించే ఎగుమతి ప్రోత్సాహక మిషన్‌కు ఆమోదం

***ప్రపంచ పోటీతత్వాన్ని బలోపేతం చేయడానికి మరియు ఆత్మనిర్భర్ భారత్ దిశగా దేశ పురోగతిని వేగవంతం చేయడానికి, కేంద్ర మంత్రివర్గం ఎగుమతి ప్రోత్సాహక మిషన్, ఎగుమతిదారుల కోసం క్రెడిట్ గ్యారంటీ పథకాన్ని ఆమోదించింది. ఇది ఎగుమతుల్లో పోటీతత్వాన్ని పెంచుతుంది. సరఫరా గొలుసును బలోపేతం చేస్తుంది. నూతన ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. ఈ నిర్ణయం అంతర్జాతీయంగా "భారత్‌లో తయారీ" ప్రభావాన్ని మరింత పెంచుతుంది. అంతేకాకుండా, నాలుగు కీలక ఖనిజాలైన.. గ్రాఫైట్, సీసియం, రుబిడియం, జిర్కోనియం రాయల్టీ రేట్లను హేతుబద్ధం చేసే ప్రతిపాదనను కూడా మంత్రివర్గం ఆమోదించింది.***

**నిర్ణయం: భారతదేశం యొక్క ఎగుమతి వ్యవస్థను బలోపేతం చేయడానికి ₹25,060 కోట్ల వ్యయంతో ఎగుమతి ప్రోత్సాహక మిషన్‌కు ఆమోదం.**

**ప్రభావం:** ఈ మిషన్ 2025-26 నుండి 2030-31 ఆర్థిక సంవత్సరం వరకు దేశ ఎగుమతులను ప్రోత్సహించేందుకు సమగ్రమైన, సరళమైన డిజిటల్ ఆధారిత మార్గాన్ని అందిస్తుంది. ఈ మిషన్ బహుళ పథకాల నుండి ఫలితాల ఆధారిత, అనుకూలమైన వ్యవస్థకు వ్యూహాత్మక మార్పును సూచిస్తుంది. ఇది అంతర్జాతీయంగా నెలకొన్న వాణిజ్య సవాళ్లను, అభివృద్ధి చెందుతున్న ఎగుమతిదారుల అవసరాలను పరిష్కరిస్తుంది. భారతదేశ ఎగుమతులను, ముఖ్యంగా మొదటిసారి ఎగుమతి చేసేవారు ఎంఎస్ఎంఈలలో శ్రమ ఆధారిత రంగాలను బలోపేతం చేయడానికి ఈ ముఖ్యమైన కార్యక్రమాన్ని ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రకటించారు.

**నిర్ణయం: ఎగుమతిదారుల కోసం క్రెడిట్ గ్యారంటీ పథకాన్ని ప్రారంభించేందుకు కేంద్ర మంత్రి మండలి ఆమోదం.**

**ప్రభావం:** ఈ పథకం కింద, నేషనల్ క్రెడిట్ గ్యారంటీ ట్రస్టీ కంపెనీ లిమిటెడ్ సభ్య రుణ సంస్థలకు 100 శాతం క్రెడిట్ గ్యారంటీ కవరేజీని అందిస్తుంది. ఇది చిన్న సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలతో సహా అర్హులైన ఎగుమతిదారులకు ₹20,000 కోట్ల వరకు అదనపు రుణ సౌకర్యాలను అందించడానికి వీలు కల్పిస్తుంది.

- ఈ పథకం భారత ఎగుమతిదారుల ప్రపంచ పోటీతత్వాన్ని పెంచుతుంది. కొత్త, అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలోకి వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తుందని అంచనా.
- ఇది ఉపాధి అవకాశాలను పెంచుతుంది. వికసిత భారత్ వైపు దేశం యొక్క ప్రయాణాన్ని మరింత బలోపేతం చేస్తుంది.

**నిర్ణయం: హరిత శక్తికి ప్రధానమైన గ్రాఫైట్, సీజియం, రుబిడియం జిర్కోనియం ఖనిజాల కోసం రాయల్టీ రేట్లను హేతుబద్ధీకరించడానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలపబడింది.**

**ప్రభావం:** ఈ నిర్ణయం సీజియం, రుబిడియం మరియు జిర్కోనియం ఉన్న ఖనిజ బ్లాకుల వేలాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది ఈ ఖనిజాలను మాత్రమే కాకుండా, వాటితో పాటు లభించే లిథియం, టంగ్‌స్టన్, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ (ఆర్ఈఈలు), నియోబియం వంటి క్లిష్టమైన ఖనిజాలను కూడా వినియోగించుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ ఖనిజాల స్వదేశీ ఉత్పత్తి పెరగడం వల్ల దిగుమతులు, సరఫరా గొలుసు అంతరాయాలు తగ్గుతాయి. అదే సమయంలో దేశంలో ఉపాధి అవకాశాలు కూడా సృష్టించబడతాయి. గ్రాఫైట్, సీజియం, రుబిడియం జిర్కోనియం అనేవి అధునాతన హైటెక్ అప్లికేషన్లు, శక్తి మార్పిడుల కోసం వినియోగించే క్లిష్టమైన ఖనిజాలు.

- గ్రాఫైట్ అనేది ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలలో ఉపయోగించే ఒక ప్రధాన భాగం. ఇది ప్రధానంగా ఆనోడ్ గా ఉపయోగించబడుతుంది.
- జిర్కోనియం అణుశక్తి, ఏరోస్పేస్, ఆరోగ్య సంరక్షణ, తయారీతో సహా వివిధ పరిశ్రమలలో ఉపయోగిస్తారు.
- సీజియం ప్రధానంగా హైటెక్ ఎలక్ట్రానిక్స్‌లో వినియోగిస్తారు.
- రుబిడియం ఫైబర్ ఆప్టిక్స్, టెలికమ్యూనికేషన్స్ వ్యవస్థలు, నైట్ విజన్ పరికరాలు, తదితర వ్యవస్థల్లో ఉపయోగించే ప్రత్యేక కళ్లద్దాల తయారీలో ఉపయోగిస్తారు.



కేంద్ర మంత్రివర్గ నిర్ణయాల పత్రికా సమావేశాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.



Narendra Modi
@narendramodi

This Cabinet decision will boost sustainability and self-reliance. It will strengthen supply chains and create job opportunities as well.

pib.gov.in/PressReleasePa...



रक्षा मंत्री कार्यालय/ RMO India
@DefenceMinIndia

Technology is not only a tool but a culture. It is a way of doing things better, faster and more intelligently. It is about ensuring that data moves faster than doubt, that decision-making is informed by evidence and that the soldier, the scientist and the civil servant all work in synergy through shared platforms: Raksha Mantri Shri @rajnathsingh



Amit Shah
@AmitShah

दो लाख से अधिक आबादी वाले सभी शहरों में एक अर्बन कोऑपरेटिव बैंक बनाया जायेगा।



Nitin Gadkari
@nitin_gadkari

On this #WorldScienceDay, let's celebrate the power of knowledge and innovation that shape a sustainable future. May science continue to guide us toward solutions for our planet's greatest challenges—advancing progress, equity, and hope for generations to come.
Happy World Science Day!



Shivraj Singh Chouhan
@ChouhanShivraj

घटिया बीज एक समस्या है, इसे बेचने वालों को रोकने के लिए हम सीड एक्ट ला रहे हैं...



Manohar Lal
@mlkhattar

Urban Invest Window (UIWin) सतत, समावेशी और भविष्य के लिए तैयार शहरों के रोडमैप की दृष्टिकोण से एक गेमचेंजर साबित होगा..

# Bullet train experiences being logged for future projects: PM

TRIBUNE NEWS SERVICE

NEW DELHI, NOVEMBER 16
Prime Minister Narendra Modi on Sunday visited the under-construction bullet train station at Surat in Gujarat and reviewed the progress of the Mumbai–Ahmedabad high-speed rail corridor.

He also interacted with the team of India's first bullet train project and enquired about the progress of the project, including adherence to speed and timetable targets. Workers assured him that the project was advancing smoothly without any difficulties.

They told the PM about the rigorous design and engineering control processes. Modi said as the experiences gained in the bullet train project were being recorded and compiled like a reference book, the country could move decisively towards large-scale implementation of bullet trains. Maintaining such records could benefit future students and contribute to nation-building, he added.



PM Narendra Modi during a visit to an under-construction bullet train station in Surat. PTI

The Mumbai–Ahmedabad High-Speed Rail Corridor spans approximately 508 km, covering 352 km in Gujarat and Dadra & Nagar Haveli and 156 km in Maharashtra.

It will connect major cities, including Sabarmati, Ahmedabad, Anand, Vadodara, Bharuch, Surat, Bilimora, Vapi, Boisar, Virar, Thane and Mumbai, marking a transformative step in India's transportation infrastructure.

Built with advanced engineering techniques on a par with international standards, the project features 465 km (about 85 per cent of the route) on viaducts, ensuring minimal land disturbance and enhanced safety. So far, 326 km of viaduct work has been completed, and 17 of the 25 river bridges have been constructed.

Upon completion, the bullet train will reduce travel time between Mumbai and Ahmedabad to nearly two hours. The project is expected to boost business, tourism and economic activity along the entire corridor, catalysing regional development.

# Justice begins in school

FROM LITIGATION TO DIALOGUE — LESSONS FROM PM

**ON NOVEMBER 8, 2025,** PM Narendra Modi addressed a conference on 'Strengthening Legal Aid Delivery Mechanisms' at the Supreme Court. The PM stressed that India's legal system must draw inspiration from its ancient roots, favouring dialogue and consensus over confrontation. He shared that nearly 800,000 criminal cases have been resolved in the last three years through the Legal Aid Defence Counsel System, demonstrating a revolution in justice delivery that holds meaning for another sacred institution: our schools.



SHYAM KUMAR PRASAD

### The climate of trust

The sacred trust between teacher, learner, and parent is under stress. Litigation involving schools and teachers has multiplied, with incidents once resolved through conversation now leading to police cases — from a school bus accident to a fee non-payment issue. Principals are being arrested for mishaps they neither intended nor could have prevented. Teachers live in anxiety, and parents feel unheard, clouding the educational climate with fear and suspicion.



ASHOK K PANDEY

### Dialogue as justice

The PM's call to revive dialogue as the foundation of justice invites a parallel transformation in education. If millions of disputes can be resolved among citizens through compassion and conversation, we must bring the same spirit to our schools. We can create mechanisms like a trust circle — a space for teachers, parents, and students to discuss grievances, listen, and seek reconciliation. The goal is not to win, but to heal the wound of dispute.

### A call to action

The legal services authorities promote early, good-faith mediation and are approaching schools to sensitise students and teachers. These interventions should become a lived experience. Voluntary sittings to resolve school-level disputes save time, preserve relationships, and reduce costs. This habit of mediation before litigation can lighten the load on the justice system.

### Accountability

This is not about shielding wrongdoing; when negligence or harm occurs, due process must proceed. Justice must be firm with wrongdoing and generous with understanding. We urge schools and families to try a structured space for listening and restoration before adversarial conflict begins. True justice lies in learning, reconciliation, and growth.

### Culture of learning justice

If the legal system seeks renewal through India's timeless wisdom, our education system must rediscover its own roots in dialogue and compassion. Every school should become a place where justice is lived each day, in the tone of the teacher and the dignity offered to every child. When fear gives way to faith, and suspicion to understanding, we will reclaim what was once sacred in learning.

*The author is fellow, Global Peace Foundation*



Prime Minister Narendra Modi joins Bhutan King Jigme Khesar Namgyel Wangchuck and his wife Jetsun Pema at the Grand Kuenrey Hall in Thimphu on Wednesday. PTI

# Tribal pride crucial part of India's consciousness: PM

HTC and agencies
letters@hindustantimes.com

**NEW DELHI:** Tribal pride has been an integral part of India's consciousness for thousands of years and the country cannot forget the tribal society's contribution in the freedom movement, Prime Minister Narendra Modi said on Saturday on the occasion of Janjatiya Gaurav Diwas, which coincides with the 150th birth anniversary of Birsa Munda.

Addressing an event in Gujarat's Narmada district, where he laid foundation stone of development projects worth over ₹9,700 crore, PM Modi said: "Tribal pride has been an integral part of India's consciousness for thousands of years. Whenever the question of the country's honour, self-respect, and self-rule has arisen... our tribal society has stood at the forefront. We cannot forget the contribution of tribal society in the freedom movement."

He added that the Janjatiya Gaurav Diwas "reminds us of the of our tribal brothers and sisters".

"The Congress which ruled the country for six decades, left the tribal communities to their fate. Our tribal regions faced issues like malnutrition, lack of health care, inadequate education, and poor connectivity. These deficiencies in a way became the identity of the tribal regions but the Congress did nothing about it."

Noting that tribal welfare has always been the highest priority for the ruling Bharatiya Janata Party (BJP), he said: "For the first time when Atal Bihari Vajpayee became the Prime Minister in the BJP-led government, a separate ministry for tribal affairs was established. After his government, when Congress got an opportunity to serve the country for ten years, they neglected this ministry. It was completely forgotten."

During his day-long visit to Gujarat, PM Modi also offered prayers to Pandori Mata, a deity of the tribal community, at a temple in Devmogra village.

Tribal Pride Day, the entire nation is reverently remembering the unparalleled contribution of the great freedom fighter of the country, Lord Birsa Munda Ji, in protecting the pride of the motherland," he said on X.

President Droupadi Murmu, the first tribal to hold the post, paid floral tributes at the Birsa Munda statue on Parliament premises.

Vice President CP Radhakrishnan, Lok Sabha Speaker Om Birla and several lawmakers also attended the event.

Union home minister Amit Shah, too, paid tributes to Birsa Munda, saying: "Bhagwan Birsa Munda is the pride not just of the tribal community, but of the entire nation. Today, the whole country is celebrating his 150th birth anniversary and 'Janjatiya Gaurav Diwas' (Tribal Pride Day) with great joy."

In 2021, the central government declared November 15 as "Janjatiya Gaurav Divas" to mark the birth anniversary of Birsa Munda and remember the contri-

# Indonesia interested in buying BrahMos missiles, says Rajnath

Press Trust of India
letters@hindustantimes.com

**LUCKNOW:** Indonesia has made a bid to purchase the BrahMos missiles, defence minister Rajnath Singh said on Saturday.

"Indonesia has requested to purchase the BrahMos missile being manufactured in Lucknow," Singh said, addressing Bharatiya Janata Party (BJP) workers in Lucknow.

Singh and Uttar Pradesh chief minister Yogi Adityanath flagged off the first batch of BrahMos missiles manufactured at the BrahMos Aerospace unit here on October 18.

The manufacturer of the BrahMos supersonic missile system has produced the first batch of missiles at its new integration and test facility in Lucknow.

The state-of-the-art unit, inaugurated on May 11, is fully operational now.



**Defence minister Rajnath Singh said that Indonesia has made a bid to purchase the BrahMos missile.**

The ₹300-crore unit, located in the state capital's Bhatgaon in Sarojini Nagar, is one of the most ambitious projects of the Uttar Pradesh Defence Corridor.

The assembly, integration, and testing of missiles here is carried out according to high-tech standards, according to an official release.

On the National Democratic Alliance's (NDA) victory in the Bihar elections, Singh said the people of the state did a wonderful job. "... all records have been broken, and no caste or religion has mattered."

Singh said Prime Minister Narendra Modi has raised India's prestige worldwide, and now, when India speaks, the world listens, which was not the case earlier.

"This image of India has been built on the strength of our leadership and the hard work of our workers," he said.

Singh, in his speech, also exhorted the BJP workers to not ever lose their self-respect and work for the party with dedication. "I tell all my workers to follow the rules. Lord Ram also followed the rules, hence he is called Maryada Purushottam," he said, according to the statement.

# India reaffirms its support to Bhutan's 13th five-year-plan

Press Trust of India
*Thimphu, November 12*

INDIA ON Wednesday reaffirmed its "unwavering" support to Bhutan's 13th five-year-plan as Prime Minister Narendra Modi held talks with former king Jigme Singye Wangchuck and joined Bhutanese leadership to attend the Kalachakra initiation ceremony, hosted as part of the

with our Act East Policy," Modi said on social media.

In the morning, Modi inaugurated the "Kalacakra Wheel of Time Empowerment" at the Global Peace Prayer Festival that was attended by top Bhutanese leadership, including Bhutan King Jigme Khesar Namgyel Wangchuck and Singye.

"This is an important ritual with great cultural significance for Buddhists around the

డిసెంబర్ 6, 2025

# 70వ

# మహాపరినిర్వాణ్ దివాస్

*సామాజిక న్యాయానికి మార్గదర్శి, భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి, భారతరత్న పురస్కార గ్రహీత డా. బాబా సాహెబ్ భీమ్‌రావ్ అంబేడ్కర్ మార్గదర్శకత్వంలో రూపొందించబడిన భారత రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు. అది దేశ నిర్మాణానికి సంబంధించిన మంత్రం. ఇది ప్రతి భారతీయుడి కలలను, హక్కులను అవకాశాలుగా మార్చడానికి మార్గం సుగమం చేసింది. 1956 డిసెంబర్ 6 వ తేదీన బాబాసాహెబ్ మహాపరినిర్వాణం పొందారు. ఆయన మనకు గౌరవాన్ని, సమానత్వాన్ని నిర్ధారించే భారత రాజ్యాంగాన్ని అందించారు. ఈ కారణంగా, తరతరాల భారత ప్రజలు డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ పట్ల ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటారు. ఇది మన దేశానికే గర్వకారణమైన బాబాసాహెబ్‌కు మనం అందించే హృదయపూర్వక నమస్సుమాంజలి..*



డిల్లీలోని డాక్టర్ అంబేడ్కర్ అంతర్జాతీయ కేంద్రం



అంబేడ్కర్ జన్మస్థలమైన మోవ్‌లో స్మారకం



నాగ్‌పూర్, దీక్షా భూమి



ముంబయి, చైత్య భూమి



లండన్‌లోని శిక్షా భూమి


న్యూ ఇండియా
సమాచార్
పక్ష పత్రిక

RNI No. : DELTEL/2020/78829 December 1-15, 2025

RNI Registered No DELTEL/2020/78829, Delhi Postal License No DL(S)-1/3546/2023-25, WPP NO U(S)-94/2023-25, posting at BPC, Market Road, New Delhi-110001 on 26-30 advance Fortnightly (Publishing Date November 18, 2025, Pages -52)

**EDITOR IN CHIEF**
**Dhirendra Ojha**
Principal Director General
Press Information Bureau, New Delhi

**PUBLISHED & PRINTED BY:**
**Kanchan Prasad**
Director General, on behalf of
Central Bureau Of Communication

**PUBLISHED FROM:**
Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003

**Printed at**
**Kaveri Print Process Pvt. Ltd.**
**A-104 Sector-65,**
**Noida-201301 U.P.**

Telugu
Vol-6 Issue-11